

## మహిళలకు సురక్షితమైన వాతావరణ కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

16వ పేజీలో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 31, ఆగస్టు 2025 16 పేజీలు




# 'పంచాయతీ'కి సన్నద్ధం!

## తెలంగాణ క్యాబినేట్ గ్రీన్ సిగ్నల్

- సెప్టెంబర్‌లో మోగనున్న ఎన్నికల నగారా
- పంచాయతీ రాజ్‌లో 50 శాతం రిజర్వేషన్ పరిమితి ఎత్తివేత
- జీఓ ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం
- నేడు అసెంబ్లీలో రిజర్వేషన్ల పెంపు అంశంపై చర్చ
- ఆశావాహుల్లో, పల్లెల్లో టెన్షన్ టెన్షన్

వివరాలు : 2లో..

భువనగిరి, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో రిజర్వేషన్‌ను 50 శాతం పరిమితిలో ఉంచిన నిబంధనను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సెప్టెంబర్ నెలలోనే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అధికారిక లేఖను పంపింది.అసెంబ్లీలో బీసీ బిల్లుఇక నేడు జరుగనున్న అసెంబ్లీ సమావేశంలో బీసీ బిల్లుపై విస్తృత చర్చ జరగనుంది. బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పెరిగిన రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చ జరుగుతుం దని తెలిసింది. దీంతో పంచాయతీ ఎన్నికలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### పదవి శాశ్వతం కాదు
## సేవ చేయాలనే గుణం శాశ్వతం

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

పదవి అనేది శాశ్వతం కాదని, సేవ చేయాలనే గుణం శాశ్వతం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపా ల్‌రెడ్డి అన్నారు. పల్లె పల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా ఆర్కె ఆస్పత్రి, కామినేని ఆస్పత్రుల సంయుక్త ఆద్వర్యంలో శనివారం చౌటుప్పల్‌లో ప్రజలకు సేవ చేసే మున్సిపల్ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సామాజిక స్పృహతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.

2వ పేజీలో..

### మత్తడి దూకుతున్న
## బీబీనగర్ పెద్ద చెరువు

బీబీనగర్, ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గత కొద్దిరోజులుగా కురిసిన వారి వర్షాలతో బీబీనగర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు జలకల సంతరించుకొని మత్తడి దూకుతున్నది. మండల పరిధిలోని పలు చెరువులు ఇప్పటికే అలుగులు పోస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఎగువన ఉన్న చెరువులన్నీ అలుగులు పోయడంతో బీబీనగర్ పెద్ద చెరువుకు పెద్ద ఎత్తున నీరు చేరడంతో నిండుకుండలా మారి అలుగులు పోయడంతో

16వ పేజీలో..



### యాదగిరిగుట్ట ఆలయ
## ఈవో వెంకట్రావుకు వీడ్కోలు

కొత్తగా శిల్పారామం అధికారిగా నియామకం

16 లో..






# గ్రంథాలయాల పూర్వ వైభవానికి కృషి

### గ్రంథాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు

### గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు

### 4 కోట్ల 22 లక్షలతో గ్రంథాలయాల అభివృద్ధి

### మంత్రి ఉత్తమ్ సహకారంతో నూతన భవనాల నిర్మాణం

### సిబ్బంది కొరతతో ఇబ్బందులు

**హుజూర్‌నగర్(గరిడేపల్లి), ఆగస్ట్ 30, ప్రభాతవార్త :**

అందరికీ జ్ఞాన సంపదను అందించడమే కాక విద్యార్థుల భవిష్యత్తుకు గ్రంథాలయాలు పునాదులుగా నిలుస్తాయని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని హుజూర్నగర్, నేరేడుచర్ల, గరిడేపల్లి గ్రంథాలయాల పరిస్థితులను ఆయన శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గత చరిత్రలను అందిస్తూ, తాజా వర్తమాన సమాచారాలను, పోటీ పరీక్షలలో తమ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గత పాలకులు గ్రంథాలయాల అభివృద్ధిపై శీతకన్ను పెట్టారని, నేడు కాంగ్రెస్ పాలనలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో గ్రంథాలయాలకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు పట్టుదలతో పని చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4 కోట్ల 22 లక్షలతో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రం సూర్యాపేట పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి గ్రంథాలయ సంస్థకు చెందిన నిధులు కోటి 50 లక్షలు తోపాటు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక నిధులను డిజిటలైజేషన్ కోసం కోటి రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. దీంతోపాటు హుజూర్నగర్ పట్టణంలోని గ్రంథాలయ అభివృద్ధికి 80 లక్షలు నిధులు కేటాయించగా పనులు పూర్తయ్యాయని, త్వరలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గం లోని నేరేడుచర్ల గ్రంథాలయ అభివృద్ధికి 32 లక్షలు, గరిడేపల్లి గ్రంథాలయ అభివృద్ధికి 25 లక్షలు, కోదాడ నియోజకవర్గంలోని మోతే మండల కేంద్రంలోని గ్రంథాలయ అభివృద్ధికి 25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వీటిలో నేరేడుచర్ల పట్టణంలో, మండల కేంద్రమైన గరిడేపల్లి లో ప్రస్తుతం శిధిలావస్థకు చేరి ఉన్న గ్రంథాలయాల పాత భవనాలను పూర్తిగా తొలగించి వాటి స్థానంలో నూతన భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణంలో భాగంగా అదనంగా నిధులు అవసరమైతే జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో మూడంతస్తుల భవనాన్ని ఆధునిక హంగులతో పాఠకులందరికీ అవసరమైన వస్తువులను కల్పిస్తూ నిర్మిస్తున్నట్లు తెలిపారు. కోదాడు నియోజకవర్గంలోని బాలాజీ నగర్ గ్రామంలో గ్రామస్తులు గ్రంథాలయాన్ని స్వచ్ఛందంగా నిర్వహిస్తుండగా దాని అభివృద్ధి కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేకంగా 10 లక్షల నిధులను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలోని విజయ రాఘవపురం, మాధవరం, రేపాల, బాలాజీ నగర్, కేశరాజు పల్లి గ్రామాల్లో ప్రత్యేకంగా పబ్లిక్ రీడింగ్ గదులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు కొమరబండ, కొండాపురం గ్రామాల్లో కూడా పబ్లిక్ రీడింగ్ గదులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పబ్లిక్ రీడింగ్ గదులకు పదివేల రూపాయల విలువగల పుస్తకాలను, ఫర్నిచర్ ను అందించడమే కాక వీటి నిర్వహణ కోసం ఒక్కొక్క గ్రామానికి 2 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. కోదాడ పట్టణంలోని గ్రంథాలయం భవనంలో తన సొంత నిధులు 5 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 గ్రంథాలయాల్లో లక్ష 60వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పాఠకులు సమాచారం కోసం ఏదేని పుస్తకాలు కావాలని కోరుతూ వారం రోజుల్లో సంబంధిత గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. చైర్మన్ గా తాను పదవిని చేపట్టిన అనంతరం జిల్లా వ్యాప్తంగా



గ్రంథాలయ సంస్థ నిధులతో 3 లక్షల 50 వేల విలువగల పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. వీటిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా మొట్టమొదటిసారిగా ఎన్‌సిఆర్టి పుస్తకాలను గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ పుస్తకాలు విద్యార్థులకు పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు ఉపయోగపడ తాయని తెలిపారు. దీంతోపాటు అన్ని గ్రంథాలయాల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలోని 18 గ్రంథాలయాలకు ఇద్దరు మాత్రమే రెగ్యులర్ శాఖ అధికారులు గా ఉన్నారని ఆరుగురు ఔట్సోర్సింగ్ కింద గ్రంథాలయ శాఖ అధికారులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. వీరితోపాటు ఒక హెల్పర్ ఒక రికార్డ్ అసిస్టెంట్ అధికారికంగా ఉన్నారని తెలిపారు. సిబ్బంది కొరతతో నిర్వహణ ఇబ్బందిగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించి సజావుగా గ్రంథాలయాల నిర్వహణ కొనసాగే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను పార్ట్ టైం వర్కర్లతో ప్రస్తుతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఔట్సోర్సింగ్ ద్వారా గ్రంథాలయాల నిర్వహణకు సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అవసరమైన సిబ్బంది వివరాలను రాష్ట్ర గ్రంథాలయ సంస్థకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన వివరించారు. జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలు, మేజర్ గ్రామపంచాయతీల ద్వారా సెస్ రూపంలో సుమారు 2 కోట్ల రూపాయలు అందుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలన్నీ సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి భానోతు బాలమ్మ, నేరేడుచర్ల, గరిడేపల్లి గ్రంథాలయ అధికారి కె విజయభాస్కర్లు ఉన్నారు.

# రిజర్వేషన్లపై క్యాబినెట్ కీలక నిర్ణయం

### అసెంబ్లీలో పంచాయతీ రాజ్ చట్టానికి సవరణ చేయనున్న సర్కార్

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు గ్రీన్ సిగ్నల్

### స్థానిక ఎన్నికలపై ఎన్నికల కమీషన్‌కు లేక పంపిన ప్రభుత్వం

### స్థానిక ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

స్థానిక సంస్థల ఎన్నికల సమరం ఇక ఆరంభం కానుంది. ఎన్నికలు ఎప్పుడు అంటూ ఎదురు చూస్తున్న వివిధ రాజకీయ పక్షాల నేతలకు ప్రభుత్వము తీపికబురు చెప్పింది. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఎన్నికల కమిషన్ కు లేక పంపుతూ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. శనివారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేసి జరుగుతున్న శాసనసభ సమావేశంలో బిల్లు పెట్టనున్నారు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285(ఎ) కు సవరణ చేయనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాల్లో 42 శాతం బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించేలా చర్యలు తీసుకుంటారు. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయింది. శాసనసభ ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకుంటుంది. రాష్ట్ర హైకోర్టు సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో ప్రస్తుతం నెలకొన్న పరిణామాలను పరిశీలిస్తుంటే ప్రభుత్వము ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టినట్లు స్పష్టమవుతుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా విడుదలకు షెడ్యూల్ ప్రకటించింది. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమైంది. ప్రభుత్వం కూడా ఎన్నికల సంఘానికి లేఖ రాయడంతో నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇక గ్రామాల్లో చల్లబడ్డ ఎన్నికల వాతావరణం వేడెక్కనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణ వాయిదా పడుతూ వస్తుండడంతో వివిధ పార్టీల నేతలు నిరుత్సాహపడ్డారు. 2024 జనవరి 31న గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసింది. అదే సంవత్సరం జులై 3న మండల పరిషత్, 4న జిల్లా పరిషత్ ల పదవి కాలం ముగిసింది. నాటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేపట్టిన పరిస్థితులు ఉన్నాయి. ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయని ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో ఇక స్థానిక సంస్థల ఎన్నికలు సాధ్యమైనంత తొందరలో జరగనున్నాయి. సూర్యాపేట జిల్లాలో కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలతో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. కొత్త గ్రామపంచాయతీలకు కూడా ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. నల్లగొండ జిల్లాలో కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలతో కలుపుకొని 868 గ్రామపంచాయతీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 33 జెడ్పీటీసి స్థానాలు 353 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ ఎన్నికల సంఘం ప్రకటించింది. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలో 23 జెడ్పీటిసి స్థానాలు 235 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పీటిసి స్థానాలు 178 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేస్తూ నిర్ణయించారు. ఇక వీటన్నింటికీ వరుసగా ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులు వచ్చి ఉన్నాయి. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సిరా సీసాలు, మెటీరియల్ ను హైదరాబాద్ ప్రింటింగ్ స్టేషనరీ విభాగం నుండి జిల్లా కేంద్రాలకు తెప్పించారు. శనివారము అన్ని మండలాల్లో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో ఓటర్ల జాబితాలకు సంబంధించి మండల స్థాయి సమావేశాలు నిర్వహించారు. అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని అధికారులు కోరారు. ఓటర్ల జాబితాలో పొరపాట్లను సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు నాయకులు అధికారులను కోరారు. ఇక రిజర్వేషన్లు తేలాల్సి ఉంది. ఎంపీటీసీ, జడ్పీటిసి, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీలకు సంబంధించి రిజర్వేషన్లపై చర్చ కొనసాగు తుంది. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయనున్నందున త్వరలో రిజర్వేషన్లు కూడా ప్రకటిస్తే ఇక ఆ పార్టీల నాయకులు ఎన్నికలపై దృష్టి సారించేందుకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘానికి లేఖ రాయడంతో ఇక గ్రామాల్లో స్థానిక హడావుడి ప్రారంభమవుతుంది.

# పంచాయతీకి సన్నద్ధం...!

### స్థానిక సంస్థలకు తెలంగాణ కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### నవంబర్లోనే మోగనున్న ఎన్నికల నగారా

### పంచాయతీ రాజ్‌లో 50 శాతం రిజర్వేషన్ పరిమితి ఎత్తివేత

### జీఓ ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం

### నేడు అసెంబ్లీలో రిజర్వేషన్ల పెంపు అంశంపై చర్చ

### ఆశావహుల్లో పల్లెల్లో టెన్షన్ టెన్షన్

**భువనగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో రిజర్వేషన్‌ను 50 శాతం పరిమితిలో ఉంచిన నిబంధనను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సెప్టెంబర్ నెలలోనే ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు అధికారిక లేఖను పంపింది.అసెంబ్లీలో బీసీ బిల్లుఇక నేడు జరుగనున్న అసెంబ్లీ సమావేశంలో బీసీ బిల్లుపై విస్తృత చర్చ జరగనుంది. బీసీ వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పెరిగిన రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చ జరుగుతుం దని తెలిసింది. దీంతో పంచాయతీ ఎన్నికలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గ్రామాల్లో వేడెక్కిన వాతావరణంప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రామాల్లో ఒక్కసారిగా రాజకీయ వేడిగాలి మొదలైంది. ప్రజా ప్రతినిధులుగా నిలబడేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులు గుప్పుమంటూ రాజకీయ సమీకరణలు మొదలుపెట్టారు. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల స్థాయిలో పోటీ కాస్త ఉత్కంఠగా మారే అవకాశముంది.రిజర్వేషన్ పరిమితి ఎత్తివేతతో బీసీ వర్గాలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి.గ్రామీణ రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం మరింత బలపడుతుంది. సెప్టెంబర్‌లోనే ఎన్నికలు జరగనుండటంతో ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే వ్యూహారచనలోనిమగ్నమయ్యాయి. గత కొంతకాలంగా సందిగ్ధంలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపడంతో పల్లెల్లో ఒక్కసారి ఎన్నికల వాతావరణం వేడెక్కినట్లు కనిపిస్తుంది. నేడు నిర్వహించే అసెంబ్లీ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ చట్ట సవరణను చేపట్టి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు లేకపోలేదు .దీంతో గ్రామాల్లో బీసీల రిజర్వేషన్ సంఖ్య మరింత పెరగడంతో ఆశావహుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు లేకపోలేదు .వాస్తవంగా సర్పంచుల పదవీకాలం గత ఏడాది ఫిబ్రవరి 2 తో ముగిసింది. 18 నెలలు గడుస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించకపోవడంతో పల్లెల్లో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి .ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గతంలో 1730 గ్రామపంచాయతీలు ఉండగా పరిపాలన సౌలభ్య నిమిత్తం ఇటీవల మరో 52 గ్రామపంచాయతీలను గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఉమ్మడి జిల్లాలో గ్రామ పంచాయతీల సంఖ్య 1782 కు చేరింది. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉండగా అదనంగా కొత్తగా ఏడు గ్రామ పంచాయతీలు ఏర్పడడంతో వాటి సంఖ్య 428 కి చేరింది .అదే నల్గొండ జిల్లాలో 868 గ్రామ పంచాయతీలకు, సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. ఇదిలా ఉంటే నేడు నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో ముగ్గురు పిల్లల నిబంధనలను సడలించే అవకాశాలు సైతం లేకపోలేదు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లనే అమలు చేస్తారా ,రొటేషన్ పద్ధతిలో నిర్వహిస్తారా అనే ప్రభుత్వ నిర్ణయం పైనే ఆశావావుల్లో కొంత ఉత్కంఠ నెలకొన్నది.

### పదవి శాశ్వతం కాదు

# సేవ చేయాలనే గుణం శాశ్వతం

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త :**

పదవి అనేది శాశ్వతం కాదని, సేవ చేయాలనే గుణం శాశ్వతం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపా ల్‌రెడ్డి అన్నారు. పల్లె పల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా ఆర్కె ఆస్పత్రి, కామినేని ఆస్పత్రుల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్‌లో ప్రజలకు సేవ చేసే మున్సిపల్ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక స్పృహతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అన్ని చేయాలంటే కాదని, ప్రతి ఒక్కరు సామాజిక స్పృహతో ఇలాంటి సేవలు చేసేందుకు ముందుకు రావాలన్నారు. తాను సైతం తమ తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద అనేక సేవా, సామాజిక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతందని, తాను ఎమ్మెల్యేగా కాకుండా ఒక స్నేహితుడి వ్యక్తిగత సహాయం చేసేందుకు నిత్యం ముందుంటానన్నారు. అనంతరం మండలంలోని పలువురికి కల్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరు అయిన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెల్ల శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసే నారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, బొడిగె బాలక్రిష్ణగౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, మున్సిపల్ అధికారులు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ దాన తయారుచేస్తున్న ఇద్దరు నిందితుల అరెస్టు

**ప్రభాత వార్త కేతేపల్లి ఆగస్టు 30**

కేతేపల్లి ఇన్చార్జి పంచాయతీ సెక్రెటరీ సయ్యద్ బాబా కేతేపల్లి గ్రామ శివారులో గల సత్తిరెడ్డి పాత మిల్లులో కల్తీ దాన తయారు చేస్తున్నారు, అని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకుని డిఎస్పి నల్గొండ వారి ఆధ్వర్యంలో కేతేపల్లి ఎస్సై కేసు దర్యాప్తు చేయగా గత కొంతకాలంగా కేతేపల్లి గ్రామ శివారులో గల సత్తిరెడ్డి పాత మిల్లు కిరాయి తీసుకుని అట్టి మిల్లులో నేరేస్తులైన ఆల్దాస్ సతీష్, తండ్రి ఎల్లయ్య వయసు 32 సంవత్సరాలు కులం గౌడ్ వ్యాపారం నివాసం చీకటి గూడెం గ్రామ కేతపల్లి మండలం, బుద్ధి కృష్ణ తండ్రి నరసయ్య వయసు 35 సంవత్సరాలు కులం పెరిక వృత్తి డ్రైవర్ నివాసం చీకటి గూడెం గ్రామ కేతపల్లి మండలం,లు కొలదానా సరఫరా వ్యాపారం చేస్తూ అక్రమంగా అధిక డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతోనే కోళ్ల దాన తయారు చేయుటకు ఉపయోగించే తౌడు, సన్నని నూకలను,చుట్టూ పక్కల రైస్ మిల్లుల నుండి కొనుగోలు చేసి దానిలో అధిక బరువు కోసం 30!! సన్నని ఇసుకను కలిపి దాన తయారు చేసి, కోళ్ల మానవుల ఆరోగ్యానికి హాని ఉంటుందని తెలిసినా కూడా ఎలాంటి రసీదులు లేకుండా అట్టి కల్తీ దానాను ఝ05ౣ 36 96 నెంబర్ గల డీసీఎం లోడు చేసుకొని హైదరాబాద్కు తరలించి, చుట్టుపక్కల కోళ్ల ఫారం యాజమాన్యులకు మోసపూరితంగా అధిక ధరకు సులభంగా డబ్బులు సంపాదించుకోవాలనుకున్నరు, ఇట్టి ఇసుక కలిపిన కల్తీ కోళ్ల దాన వ్యాపారం



చేయడం వల్ల కోళ్లకే కాకుండా మనిషికి ఆరోగ్యానికి ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నది, పరిశోధనలు భాగంగా కల్తీ లోడు లో ఉన్న బండిని కల్తీ కోసం ఉపయోగించిన ఇసుకను, నూకలను కొన్ని కల్తీ కోళ్ల దాన ఉన్న సంచులను అనగా మొత్తం 122 క్వింటాలు సీజ్ చేయడం జరిగింది, కల్తీ దాని విలువ సుమారు 330000 ఉంటుంది, 30/8/ 2025/రోజున నేరస్తులను అరెస్టు చేసి,వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్ టిఎస్ 05 ఎఫ్ఎమ్ 0434 నెంబర్ గల టాటా నెక్సన్ కార్ స్వాధీన పరచుకోవడం జరిగింది, కే, శివరామిరెడ్డి డిఎస్పీ పర్యవేక్షణలో, శారీగౌరారం సిఐ కే కొండల్ రెడ్డి, కేతేపల్లి ఎస్సై యు సతీష్, ఇతర పోలీస్ సిబ్బంది, నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పహార్ ఐపీఎస్ వీరినీ ప్రత్యేకంగా అభినందించారు.

# అందరికి విద్య అమలు కోసం పోరాటం

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 30:*



అందరికి విద్య అమలు కోసం ఏఐఎస్ఎఫ్ పోరాటం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ అన్నారు. హాలియా మున్సిపాలిటీలో శనివారం ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామోత్సవం బాబు అధ్యక్షత వహించగా ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్య మంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. శాంతి, అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం లక్ష్యంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేసి, రాజీలేని పోరాటాలు చేస్తూ నాటి నుంచి నేటి వరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా,విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువుపోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసిందని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. పెండింగ్ లో ఉన్న దాదాపు వేల కోట్లు స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు కొర్ర రమేష్, రమావత్ శ్రీధర్, వంశీ, నరేష్, రాజు, మోనిక, అలేఖ్య, రంగా, గణపతి, రాజేశ్వరి, మల్లేశ్వరి, మహేష్, చంద్రశేఖర్, బబ్లు, రమేష్, కవిత, అనిత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# పౌరులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 30:** పౌరులు వీధి కుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని హాలియా మున్సిపాలిటీ కమిషనర్ రామ దుర్గారెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో వీధి కుక్కల నియంత్రణ మరియు రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంపులుగా తిరిగే కుక్కలు ప్రమాదకరమై ఉండే అవకాశం ఉండేందున ఒంటరిగా వెళ్లకూడదని, ఇంట్లో పెంచే కుక్కలను నిరక్ష్యంగా బయటకు వదిలిపెట్టకుండా యజమాని పర్య వేక్షణలోనే బయటకు తీసుకువెళ్ళాలని తెలిపారు. రేబిస్ వ్యాధి ప్రాణాంత కమని, వీధి కుక్కల నుండి ఈ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉంటాయని, కాబట్టి కుక్క కాటు జరిగిన పక్షంలో 24 గంటల లోపు తప్పనిసరిగా రేబిస్ ఇంజెక్షన్ వేయించుకోవాలని సూచించారు. పట్టణంలో శునకాల నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేసేందుకు మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని కూడా తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు రేబిస్ వ్యాధి నివారణ చర్యలు, శునకాల నియంత్రణ పద్ధతులు, పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులను స్వచ్ఛమైన పర్యావరణం కోసం ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో , స్కూల్ ప్రిన్సిపాల్ లలితా, స్కూల్ టీచింగ్ స్టాఫ్, మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, బిల్ కలెక్టర్ శ్రీశైలం, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నంది గణేష్ యూత్ మహా అన్న సమారాధన కార్యక్రమం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 30** గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంలో సంబరాలు అంబరాన్ని అంటాయి,ఈ నేపథ్యంలో నాగార్జున సాగర్ పైలాన్ కాలనీ లో నంది యూత్ 20 వ గణేష్ పంచరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు, శనివారం మహా అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య, సాగర్ ప్రాజెక్టు ఎస్ పిఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరావు,జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు, పాల్గొన్నారు,అనంతరం మండపంలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా నంది గణేష్ యూత్ కమిటీ సభ్యులు సాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు,ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ ఊరేగింపు నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచనలు చేశారు,ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నంది గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా గణేష్ పంచరాత్రులు ఏర్పాటు చేస్తున్నామన్నారు, గణేశుని అనుగ్రహం స్వామివారి ప్రసాదం,స్వీకరించిన వారికి ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు,అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.అన్న సమారాధన కార్యక్రమానికి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలోనంది గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు,అనిల్ కోసిక,అనుప్ రెడ్డి, పెనుగొండ శ్రీనివాస్, శ్యాం,శివ,రెహాన్ తదితరులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

# కరెంట్ షాక్‌తో ఆవు మృతి

*నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 30*

పొలానికి మేత కోసం వెళ్ళిన ఆవు కరెంట్ షాక్కు గురై అక్కడే మృతి చెందింది. ఘటన నిడమనూరు మండలం నారమ్మ గూడెం లో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వేముల స్వర్ణ కుమార్ రెడ్డి అనే రైతుకు చెందిన అవును మేతను మేపేందుకు గాను పొలం దగ్గరకు తోలుకు పోయాడు. ఆవు పొలంలో గడ్డిమేసే సమయంలో ట్రాన్స్ఫారం వద్ద ఉన్న విద్యుత్ తీగ తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆవు ధర దాదాపు1,10,000/ లక్ష పది వేలు నష్టపోయినట్లు తెలిపారు. తనకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతు స్వర్ణ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# ఉరివేసుకొని వ్యక్తి మృతి

*నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 30*

మద్యం మత్తులో ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందాడు ఘటన నిడమనూరు మండలం తుమ్మడం గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం తుమ్మడం గ్రామానికి చెందిన దుబ్బాకుల రమణారెడ్డి 46 అనే వ్యక్తి గ్రామంలో కిరాణ కొట్టు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే శుక్రవారం రాత్రి మద్యం సేవించిన ఆయన తన అత్త మంగమ్మ కు ఫోన్ చేసి తాను చనిపోతానని చెప్పాడు. అనంతరం మద్యం మత్తులోనే షాపులో చీరతో ఉరి వేసుకుని చనిపోయాడు. కుటుంబ సభ్యులు షాప్ షట్టర్ తెరిచి చూడగా రమణారెడ్డి అప్పటికే చనిపోయాడు. కాగా ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి తమ్ముడి దుబ్బాకుల కోటిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.



# ఓటర్ జాబితా పై రాజకీయ నాయకుల సమావేశం



**పెద్దవూర, ఆగస్టు 30 ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికల డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల జాబితా పై అన్ని రాజకీయ పార్టీల సమావేశం పెద్దవూర ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమాదేవి సమక్షంలో వివిధ పార్టీ నాయకుల అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే సాయంత్రం లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలంలో ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్లు సమాచారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు

# డాక్టర్ రాములు నాయక్ మృతి బాధాకరం రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, ఆగస్టు 30, ప్రభాత వార్త:**

పేదల వైద్యుడు డాక్టర్ రాములు నాయక్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన పార్ధివ దేహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గంలో అనేకమంది పేద ప్రజలకు వైద్యుడిగా పేరు పొందారన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తులు దూరం అవటం చాలా బాధాకరమైన విషయం అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఓటర్ల జాబితాలో లోపాలు సవరించాలి

*నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వార్డుల వారిగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో విడుదల చేసిన ఓటర్ల జాబితాలపైనడిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన శనివారం వివిధ పార్టీల మండల అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఓటర్ లిస్టులు తప్పులు తడకగా ఉన్నట్లు ఒకే కుటుంబానికి సంబంధించిన కుటుంబ సభ్యుల ఓట్లు వేరు వేరు వార్డులలో ఉన్నాయని అలాంటి ఓట్లను సవరించాలని అధికారులకు సూచించారు. ఓటర్ లిస్టులో సవరణలు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలు తయారు చేయడంలో లోపాలు ఉన్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ విషయంలో అధికారులు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్, తహసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎంపీఓ విజయ్ కుమారి, సూపరిండెంట్ సయ్యద్ ఇమామ్, అఖిలపక్ష నాయకులు దున్న శ్రీనివాస్, పల్లా నర్సి రెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, బండారు వీరబాబు, మిట్టగడుపుల మోష తదితరులు పాల్గొన్నారు.



## గందరగోళంగా ఓటర్ జాబితా

**చనిపోయిన,వివాహమై వెళ్ళిన పేర్లను తొలగించని వైనం**

**ఒక్కొక్కరికి రెండు ఓట్లుఅఖిలపక్ష సమావేశంలో వెల్లువెత్తిన ఫిర్యాదులు**

*అనంతగిరి ఆగష్టు 30 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలు శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కొత్తగా వెలువడిన ఓటర్ జాబితాలో గుర్తించిన తప్పులను వివరించాలని గ్రామాల్లోని వివిధ పార్టీల ముఖ్యులకు అధికారులు చెప్పడంతో ఒకసారిగా గ్రామాల వారీగా ఓటర్ జాబితా పై ఫిర్యాదులు వెల్లువ వచ్చి పడింది. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు రూపొందించిన ఓటరు జాబితా తప్పుల తడకలా ఉంది. తప్పుల్లేని జాబితాను సిద్ధం చేయాలని ఎన్నికల యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలిచ్చినా జాబితా అలా కనిపించడం లేదు. ఓటరు జాబితాలో తప్పులు సవరించడానికి సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారని అధికారులు వెల్లడించినా యథావిధిగా తప్పులతో జాబితా విడుదల కావడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఓటరు జాబితా ప్రకారం సుమారు మొత్తం ఓట్లు 25765 కాగా వీరిలో పురుషులు 12488 స్త్రీలు 13276 మంది ఉన్నారు. ఓటరు జాబితాలో పలు తప్పులు చోటు చేసుకున్నాయి. పలు గ్రామాల్లోని ఓటరు జాబితాలో చనిపోయినవారి పేర్లు దర్శనమిస్తున్నాయి. ఒకే వ్యక్తి పేరుమీద రెండేసి ఓట్లు ముద్రించడం, స్థానికంగా చిరునామా లేనివారికీ ఓట్లు కల్పించడం గమనార్హం. ఒకే ఇంటి నెంబర్‌పై అనేక ఓట్లు కల్పించడంతో పాటు వివాహమై అత్తారింటికి వెళ్లిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించలేదు. కొన్ని గ్రామాల్లో వార్డుల విభజన సరిగ్గా జరగలేదన్న ఫిర్యాదులు వచ్చాయి. అయితే, ఓటరు జాబితాలో పేర్లు తొలగించడం ఇప్పుడు వీలుకాదని అధికారులు చెబుతున్నారు. బోగస్ ఓట్లను తొలగించాలిభూక్యా రామ నాయక్ఓటరు జాబితాను పారదర్శకంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. మండల వ్యాప్తంగా చనిపోయిన వారి ఓట్లు తొలగించడంలో అధికారులు విఫలమయ్యారు. ఇప్పటికైనా తప్పులు సవరించి బోగస్ ఓట్లను తొలగించాలి.

## అట్టహాసంగా ప్రారంభమైన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు

**పోటీలను ప్రారంభించిన మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు**

**క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు.**

*అనంతగిరి ఆగష్టు 30 ప్రభాత వార్త :*

మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు హాజరై మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. మండల వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 610 తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్14 మరియు అండర్17 విభాగాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల టోర్నమెంట్ కమ్ సెలక్షన్ విధానంలో ఎంపిక పోటీలు జరుగుతాయని తెలియజేశారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు. ఎంపికైన వారు నియోజకవర్గ కేంద్రమైన కోదాడ జరుగు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీ ఎంపికల్లో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థిని, విద్యార్థులకి ఎంఈఓ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు అప్పుడప్పుడు వారిలోని ప్రతిభను గుర్తించి క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రీడల గొప్పతనం గురించి చెప్పాలి అన్నారు. విద్యార్థులు ధ్యాన్ చాంద్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలి అన్నారు. ధ్యాన్ చాంద్ మన దేశానికి ఒలంపిక్స్ క్రీడల్లో ఎన్నో గోల్డ్ మెడల్ బహుమతులను అందించరని కొనియాడారు. క్రీడల వలన మీఆరోగ్యం మంచిగా ఉంటుందని, ఆటలతో విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరుగుతుందాని అన్నారు. తల్లితండ్రులు విద్యార్థులకు విద్యతో పాటు క్రీడాలను కూడా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతీనగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పురుషోత్తమారవు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పీడీలు గోవిందరెడ్డి శ్రీధర్ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సైదులు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.








## ఓటరు ముసాయిదా పై అఖిలపక్ష సమావేశం

*మునగాల ఆగస్టు 30 ప్రభాతవార్త*

మండల స్థాయిలో తుది ఓటరు జాబితా నివేదిక, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు మండలం లోని రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లు సహకరించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో మండల ప్రత్యేక అధికారి శిరీష అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయం లో ఓటరు ముసాయిదా , పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు



గత రెండు రోజుల క్రితం మండల స్థాయిలో ఓటరు ముసాయిదా విడుదల చేసినట్లు తెలిపారు. మండలంలో ని 22 గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులపై అట్టి నివేదికలను అతికించడం జరిగిందని తెలిపారు. ఇట్టి ఓటరు ముసాయిదా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై నేడు మండలంలోని వివిధరాజకీయ పార్టీల నాయకుల సలహాలు సూచనలు స్వీకరించి సవరణలు మార్పులు చేర్పుల అనంతరం సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితా రూపొందించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లు ,ప్రజలు మండల అధికార యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించి నూతన ఓటరు జాబితా ప్రక్రియలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీఓ నరేష్, కార్యదర్శి చంద్రశేఖర్, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల . కోటేశ్వరరావు రాజకీయ పార్టీల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా లో ప్రభుత్వం విఫలం

*నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు అన్నారు. రైతుకు ఒక బస్తా యూరియా అందజేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్నారు. అవసరమున్న సమయంలో యూరియా ఇవ్వకపోవడంతో పైర్ల ఎదుగుదల నిలిచిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి యూరియా సక్రమ సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెంచిన పెన్షన్లు అమలు చేయడంలో ప్రభుత్వము విఫలమైందన్నారు. 6 గ్యారంటీలు కూడా పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహాయిస్తే మిగిలిన గ్యారెంటీలన్నీ ముందుకు సాగడం లేదన్నారు. దీంతో ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అమలు జరగలేదన్నారు. పథకాల అమలు ప్రాథమిక స్థాయిలోనే నిలిచిపోయాయని విమర్శించారు. ఓటర్ల జాబితాలో తప్పులను సవరించాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

## యూరియా కొరత పై రైతుల ఆందోళన

**మద్దతు తెలిపిన ధర్నాకు దిగిన స్థానిక బిఆర్ఎస్ నేతలు**

*మునగాల ఆగష్టు 30 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాడువాయి సొసైటీ లోని 14 గ్రామపంచాయతీపరిధిలోని రైతాంగానికి గత 15 రోజులుగా సరిపడా యూరియా సరఫరా చేయకపోగా ప్రతిరోజు యూరియా కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చి వెళ్లడమే తమ పనిగా మారుతుందని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాడువాయి పిఎసిఎస్ కేంద్రం నందు నిరసనకు దిగారు. స్థానిక పిఎసిఎస్ కేంద్రం నందు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు క్యూ లైన్ కట్టి తమ యొక్క ఆధార్ కార్డులు సీరియల్ లో పెట్టి గంటల తరబడి వేచి చూసిన తమకు రెండు బస్తాలకు మించి యూరియా ఇవ్వకపోవడంతో స్థానిక రైతులు సొసైటీ అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ యొక్క నిరసనను కొనసాగించారు, రైతుల నిరసన తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సుంకర అజయ్ కుమార్, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ పార్టీ నాయకులు యూరియా పంపిణీ కేంద్రం వద్దకు చేరుకొని స్థానిక రైతులతో కలిసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ సుంకర అజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే రైతులు నెల రోజులుగా యూరియా కోసం సొసైటీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రభుత్వ నిరక్ష ్యంతో యూరియా సరఫరా లేక రైతులకు సకాలంలో యూరియా అందక పొలంలో ఉండి వ్యవసాయ పనులు చేసుకోవాల్సి న రైతులు యూరియా కేంద్రాల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి న పరిస్థితి దాపురించిందని అన్నారు. ప్రతి రైతుకు తన భూమికి సరిపడా యూరియా అందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి బి .రాజు మాట్లాడుతూ రైతులందరికీ సరిపడా యూరియా దిగుమతి కాక అందుబాటులో లేక పంపిణీలో కొంత ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు. ఈ రోజు 224 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, స్టాకు ఉన్న వరకు రైతులకు అందించి, మరొక రెండు రోజుల్లో అదనంగా యూరియా దిగుమతి చేయించిపూర్తి స్థాయి లో రైతులందరికీ యూరియా అందజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆందోళన విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, ఆంజనేయులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవెంకటేశ్వరునికి అభిషేకములు, అర్చనలు

మేళ్లచెరువు ఆగస్ట్ 30 ప్రభాతవార్త



స్థానిక శ్రీవాసవి భవన్‌లో శనివారం గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా 4వరోజు శ్రీవెంకటేశ్వరస్వామివారికి, గణపతిస్వామి వారికి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి అష్టోత్తర శతనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, వివిధ పుణ్య కార్యక్రమాలు వరగాని నాగరాజు కళ్యాణి, రాచమడుగు సాంబశివరావు ఇందిర పీటలపై ఆశీనులు కాగా వేద పండితులు సుదర్శనం ప్రసాదాచార్యులు నవరాత్రుల4వ రోజు పూజా కార్యక్రమాలను జరిపించారు. తదుపరి దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని దేవాలయాలలో, అన్ని గ్రామాలలో, కాలనీలలో గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవాల 4వరోజు కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బహుమతుల ప్రదానోత్సవం

మేళ్లచెరువు ఆగస్ట్ 30 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి కబడ్డీ, ఖోఖో ఆటల పోటీల ముగింపు సందర్భంగా బహుమతుల ప్రదానోత్సవ కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల దాత కోదాడకు చెందిన ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజీ మరియు ఐఐటి మెడికల్ అకాడమీ వారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, పొనగండ్ల నారపురెడ్డి, కొండా ఉపేందర్‌రావు, గంధం రంగారావు, దొంగరి నాగేశ్వరరావు, సత్యనారాయణ ప్రసాద్, శ్రీమన్నారాయణ, సునిత, శాంతి ,శైలజ, రమాదేవి, శ్రీవాణి, పద్మ, నర్సింహారావు, మోహన్‌లాల్, రషీద్, రాజశేఖర్, శ్రీనివాసరావు, రమేష్‌తోపాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు పలుచోట్ల ఘనంగా నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద భక్తి గీతాలతోపాటు నృత్య కార్యక్రమాలు చేస్తున్నారు. శనివారం పట్టణంలోని 10వ వార్డు పాతరెడ్డిబజార్‌లో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు ఐఎన్‌టియు సి జాతీయ కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డిలు పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ గుండా ఫణి రాంరెడ్డి, జక్కుల మల్లయ్య, జక్కుల వీరయ్య, బెల్లంకొండ గురవయ్య, చప్పిడి సావిత్రి, వెంకటరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, మేళ్లచెరువు ముక్కంటి, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు. 12వ వార్డులో జరిగిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ వినాయకుని కటాక్షంతో అందరికీ మంచి జరిగి సు భిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి నాయకులు రేపాల వెంకటేశ్వర్లు, కందిబండ నర్సింహారావు, పేరూరి శ్రీకాంత్, ఉప్పలంచు సతీష్, ఉప్పల వెంకటేశ్వర్లు, బాబు, రామారావులు పాల్గొన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మున్సిప ల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, అకౌంటెంట్ శ్రీధర్‌రెడ్డి, లారీ అసోసియేషన్ నాయకులు సంజీవరెడ్డి, శంకర్ రావు, ఇంద్రారెడ్డి, రాంశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, ఈశ్వరాచారి, వెంకటరెడ్డి, గడ్డం రాజు, అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులో ఓట్లు తారుమారయ్యాయని స్పెషల్ ఆఫీసర్ కు ఫిర్యాదు.

మఠంపల్లి. ఆగస్టు 30 ప్రభాతవార్త:



మండలంలోని హనుమంతుల గూడెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సవరించిన ఓటర్ లిస్ట్ లో పేర్లను తారుమారు చేశాడని ఆరోపిస్తూ శని వారం లీశిదీవీకా ర్యాలయంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మాజీ సర్పంచ్ రజిత సీతారామ రెడ్డి మాట్లాడుతూ సవరించిన ఓటరు జాబితాలో గ్రామంలో, ఓటర్ తను నివాసముంటున్న వార్డులో ఓటర్ గా నమోదు చేయ కుండా, ఓటరు నివాసము ఉండని వార్డులో, ఓటరుగా నమోదుచేశాడన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ ఎన్నికల నియమావళి నిబంధనలను పాటించకుండా, ఒక వార్డు లో ఉన్న ఇండ్లను, మరొక వార్డు లోకిత మార్చారని పంచాయతీ కార్యదర్శి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో కూడాతారుమారైన ఓటర్ల అందరి సంతకాలతో కూడిన ఫిర్యాదును ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య మాజీ సర్పంచ్‌మన్నెం శ్రీనివాస్ రెడ్డి కోలా హాలం కృష్ణంరాజు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామారావు సుధాకర్ రెడ్డి కోట వీరారెడ్డి మట్టా రెడ్డి వెంకట్ రెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద కొనసాగుతున్న పూజలు.

మఠంపల్లి. ఆగస్టు 30 ప్రభాతవార్త:



గణేష్ ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజైన శనివారం మండల వ్యాప్తంగా గణేష్ మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి మండల కేంద్రంలోని దుర్గా నగర్ ఉత్సవ కమిటీ గ్రేగోల్డ్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామాలయం కాలనీ పాత బస్టాండ్ సెంటర్ రెడ్డి బ్రదర్స్ ఆర్యవైశ్య సంఘం ముదిరాజ్ సంఘం, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విగ్రహాలు పెద్ద సంఖ్యలో మట్టపల్లి కృష్ణా నది వద్దకు నిమజ్జనాలకు తరలి వెళ్లాయి హుజూర్నగర్ సిఐ జి చరమందరాజు పర్యవేక్షణలో మఠంపల్లి ఎస్సై బాబు పోలీస్ సిబ్బంది కృష్ణానది వద్ద నిమజ్జన కార్యక్రమాలను పర్య వేక్షి స్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి బం దోబస్తు ఏర్పాటు చేశారు భక్తులు నిమజ్జన సమయంలో విగ్రహాల వెంట నలుగురికి మించి ఉండరాదని పోలీసుల సూచనల మేరకు నిమజ్జనాలు జరపాలని కోరారు

## వైభవంగా గణేష్ శోభాయాత్ర....



నేరేడుచర్ల ఆగస్టు 30 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీలో పలుచోట్ల నాలుగు రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుడిని భక్తులు శనివారం సాయంత్రం వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు, పలువురు గణేష్ మండప నిర్వాహకులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. స్థానిక శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల తో పాటు ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నెలకొల్పిన గణపతులను ప్రత్యేక వాహనంపై ఎక్కించి పట్టణంలోని పలు వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. కుంకుమ చల్లుకుంటూ కోలాట ప్రదర్శనలతో మేళ తాళాలతో విద్యార్థిని విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఊరేగింపులు పాల్గొన్నారు. స్థానిక ఆటోనగర్, హుజూర్ నగర్ రోడ్ లోని బస్తాల వ్యాపారుల సంఘం, రాఘవేంద్ర కాలనీలలో అన్న ప్రసాద వితరణకార్యక్రమం ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

## సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యులు భాగస్వాములు కావాలి



గరిడేపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త :

సమాజ అభివృద్ధిలో ఆర్యవైశ్యులందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు కోరారు. శనివారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో చైర్మన్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి, వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ప్రజలకు సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఆర్యవైశ్య సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమాజంలో సేవా తత్పరత పెంచేందుకు కృషి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా ఆర్యవైశ్యులందరూ సంఘటితంగా సేవలు అందించాలని అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్, శ్రీరంగం రత్నాకర్, శ్రీరంగం ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల గోపాలకృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడలు



నేరేడుచర్ల ఆగస్టు 30 ప్రభాతవా

నేరేడుచర్ల లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. మండలంలోని వివిధ పాఠశాలల నుండి ఎంపిక చేసిన జట్టులకు వాలీబాల్, కో కో, కబడ్డీ క్రీడలను బాలురకు బాలికలకు వేరువేరుగా పోటీలునిర్వహించారు. ఈ క్రీడలలో గెలుపొందిన విజేతలకు నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి బహుమతులు విరాళంగా అందించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల, పెంచికల్ దిన్నె, సోమవారం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్ శ్రీనివాసరావు, టి రవీందర్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం యాదగిరి పీడీలు డి ఏసు పాదం బి శ్రీనివాస్ కె భాస్కర్ అశోక్ ప్రియదర్శిని అరుణ ఉపాధ్యాయులు ఎస్ అనిల్ కుమార్ ఎల్ గోపయ్య కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## హెరాబిన్ మోదీ పైవ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం,

నేరేడుచర్ల ఆగస్టు 30 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి హెరా రాబిన్ మోదీ పైఅసభ్య వాక్యాలకు నిరసనగా నేరేడుచర్ల లో శనివారం సాయంత్రం రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు, ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి మాట్లాడుతుబీహార్ లో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్నికల ర్యాలీ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి అయిన హెరాబెన్ మోదీ అసభ్య పదజాలంతో పత్రికలు కూడా రాయలేని పదజాలంతో దూసించిన కనీసం రాహుల్ గాంధీ కండించలేదు అని ఆ పదజాలలనుని రాహుల్ గాంధీ సమర్దించినట్టు భావిస్తూ వెంటనే రాహుల్ గాంధీ దేశ మహిళలకు క్షమాపణ చెప్పాలని లేకుంటే రాహుల్ గాంధీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి పాలకవీడు అధ్యక్షులు రమవత్ నర్రి నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్దనబోయిన విజయ్, బిజెపి నాయకులు తాళ్లూరి రమేష్, బాల వెంకటేశ్వర్లు, మావిడి. సత్యం, బైరెడ్డి బక్కి రెడ్డి, జూలూరి అశోక్, కాంపెల్లి. నారాయణ రెడ్డి, గంధం. శావయ్య, అంబటి. నాగేశ్వరావు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం. నాగయ్య, పల్లెపంగ వీరబాబు, తాళ్ల. నరేందర్ రెడ్డి, ఆకుల జగతయ్య, , కడారి ఎల్లయ్య, శేషగిరి, మట్టా రెడ్డి, రాము, బుస్సా విమల, చేపూరి. కృష్ణవేణి, మెట్టుమధు, రమణాచారి, బైరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి, దేవిరెడ్డి. నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం..

*గట్టుప్పల్,30ఆగష్టు,ప్రభాతవార్త:*

గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ ఇంటింటి సర్వే చేపట్టిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు.శనివారం మండలంలోని శేరుగూడెం,కమ్మగూడెం గ్రామాలలో సర్వే నిర్వహించి పలు వార్డుల ప్రజలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిగూడెంనుంచి నెర్మట,నామాపురం,తెరటిపల్లి,మద్దివారిగూడెం గ్రామాలకు లింకురోడ్లు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యంకల్పించాలని,శేరుగూడెం బజార్లలో సిసిరోడ్లు,మెయిన్ రోడ్డుకు ఇరువవులా అన్ని స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కమ్మగూడెం గ్రామంలో సిసిరోడ్లు,మరికికాల్వలు,నాలుగుబజార్లలో సిసిరోడ్లు,మురికి కాల్వలు తక్షణమే నిర్మించాలని కోరారు.కమ్మగూడెం నుండి వెల్మకన్నెకు రోడ్డు నిర్మాణం,పంచాయతీ ఆవరణలో వీధులవెంట పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి దోమల నివారణకు మందు పిచికారీ చేయాలని,అన్ని స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వల్లూరి శ్రీశైలం,పబ్బు మారయ్య,మాలిగా శివ,మల్లమ్మ,ఎల్లయ్య,కృష్ణయ్య, మద్ది నరసింహ,గుడ్డేటి యాదమ్మ,పోలింగ్ ప్రశాంత్,గుడ్డేటి ముత్తమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన రథం అందజేత




*గట్టుప్పల్,30ఆగష్టు,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండల కేంద్రంలో వినాయక నిమజ్జన రథాన్ని 90వేల రూపాయల వ్యయంతో యూత్ సభ్యులకు తెరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలంగౌడ్ అందించారు.వినాయక నిమజ్జనం సందర్భంగా మండల కేంద్రానికి వచ్చే భక్తుల సౌకర్యరు.నిమజ్జనం కరోజున అవసరం ఉన్నవారు ఈ రథాన్ని తీసుకొని ఉపయోగించుకోవచ్చని,అనంతరం తిరిగి గట్టుప్పల్ యూత్ సభ్యులకు అందించాలన్నారు.ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్‌ను అభినందించారు.

## ఎల్బీనగర్ గ్రామంలో చోరీ

*గరిడేపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త*



:మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామంలో శనివారం రాత్రి దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన వల్లభనేని శ్రీనివాసరావు శనివారం ఉదయం ఆరోగ్య సమస్యలపై విజయవాడలోని ఆసుపత్రికి కుటుంబంతో కలిసి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో గమనించిన దొంగలు దొంగతనానికి పాల్పడ్డట్టు తెలుస్తుంది. ఆదివారం ఉదయం పనిమనిషి శ్రీనివాసరావు ఇంటి వద్దకు వెళ్లగా తలుపులు తీసి ఉండటం బీరువా తలుపులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి గ్రామస్తులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు అందించడంతో ఎస్సై చలికంటి నరేష్ తన సిబ్బందితో శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి తలుపులు తీసి పరిశీలించారు. రెండు ఇనుప బీరువాలు తెరిచి ఉండటం, ఇంట్లో వస్తువులను చిందరవందరగా వేశారు. విషయాన్ని ఫోన్ ద్వారా స్థానికులు శ్రీనివాసరావుకి తెలపగా ఇంట్లో కొంత నగదు, బంగారం ఉన్నట్లుగా చెప్పినట్లు తెలిసింది. శ్రీనివాసరావు ఇంట్లో కుక్క ఉన్నప్పటికీ దానికి మత్తుమందు ఇచ్చి దొంగతనానికి పాల్పడటం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. ఇంట్లో కుక్క ఉన్న విషయం గమనించటం దానికి మత్తుమందు ఇచ్చేందుకు ప్రయత్నించటం లాంటి విషయాలని గమనిస్తే తెలిసినవారే దొంగతనానికి పాల్పడవచ్చని స్థానికులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు వివరాలు సేకరించారు.

## ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ

*ఖమ్మం ఆగస్టు 30:*

ప్యాక్స్ కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.!! పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షి ంచారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు. మంగళవారం నుంచి యూరియా పంపిణీ ప్రారంభించాలని అన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు దాతల సహకారం

*చండూరు,30ఆగష్టు,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్‌లో గల ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి పలువురు దాతలు ముందుకు వచ్చి సహకారం అందించారు.శనివారం తరగతి గదులకు ప్లాస్టింగ్,కలర్ వేయించడంతోపాటు,డెస్క్ బెంచీలు, టై బెల్టులు,తరగతి గదుల్లో కావల్సిన ఫ్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా దాతలుగా ముందుకు వచ్చిన మంచుకొండ చిన్న భిక్షమయ్య ప్లాస్టింగ్,కలర్ వనం భోగేశ్వర్,డెస్క్ డ్యూయెల్ బెంచీలను సముద్రాల వెంకటేశ్వర్లు,టై బెల్టులు గార్లపాటి వెంకన్న,ఫాన్లు పాఠశాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి.సుధాకర్‌రెడ్డి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్‌రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.యాదగిరి,పాఠశాల చైర్మన్ మంగమ్మ,ఉపాధ్యాయులు,మాజీ ఎంపిటిసి కోమటి వీరేశం,పాఠశాల మాజీ చైర్మన్ గండు శ్రీకాంత్,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇడికుడాలో ఉచిత కళ్లజోళ్ల పంపిణి

*చండూరురూరల్,30ఆగష్టు,ప్రభాతవార్త:*

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయించారు. ఇందులో భాగంగా మండలంలోని ఇడికుడ గ్రామంలో కంటి అద్దాలు అవసరమైనవారికి ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మహ్మద్ రవి,కడారి లక్ష్మయ్యయాదవ్,పంతంగి వీరయ్య,పంతంగి గిరిగౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గొప్ప కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధిహామీలో జాబ్ కార్డు ఇచ్చి పనులు కల్పించాలి



*కొండమల్లేపల్లి,30ఆగష్టు,ప్రభాతవార్త:*

కూలీలకు ఉపాధిహామీలో జాబ్ కార్డు ఇచ్చి పనులు కల్పించాలని,వలసలు నివారించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం కొండమల్లేపల్లిలోని కోల్‌ముంతలపాడు గ్రామపంచాయతీ బాపూజీ నగర్ గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో వడ్డెర కులానికి చెందినవారు రాళ్లు కొట్టి జీవనం సాగించేవారని,పది సంవత్సరాలనుంచి క్రషర్ స్టోన్ బిల్లులు వచ్చిన తరువాత వృత్తిలేకుండా పోయిందని,దీంతో వలస కూలీలుగా మారి ,ఇతర ప్రాంతాల్లో పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ అధికారులు ధరఖాస్తు చేసుకున్నా జాబ్ కార్డు ఇవ్వడంలేదని ఆరోపించారు.తక్షణమే జాబ్‌కార్డులు అందించి,పనులు కల్పించి,వలసలను నివారించాలని అన్నారు.అర్హులైనవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యకాస జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య,గ్రామ కూలీలు యాదమ్మ,సుగుణమ్మ,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకంకు దరఖాస్తు చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 30 ప్రభాతవార్త*



సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద అందిస్తున్న వ్యవసాయ పనిముట్ల కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకొని సద్వి నియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్‌కె.ముస్తఫా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025..26 సంవత్సరానికి గాను వ్యవసా య పనిముట్లను 40 నుంచి 50 శాతం సబ్సిడిపై అందిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, మహిళ చిన్న, సన్నకారు రైతులు (5 ఎకరాలలోపు) దరఖాస్తులు చే సుకోవాలని అన్నారు. ఇందులో మందుకొట్టే పంపులు, పవర్‌వీడర్, సీడ్ ఫర్టిలైజర్స్ డ్రిల్, బ్రష్ కట్టర్, పవర్ పిల్లర్, మొక్కజొన్న పొట్టుతీసే యంత్రం, ట్రాక్టర్‌తో దున్నటానికి ఉపయోగించే కల్టివేటర్, డిస్క్‌హ్యారో, నాగలి, దమ్ముచక్రాలు, అలాగే పొలం గట్లు చెక్కే యంత్రాలు అందిస్తామని దరఖాస్తుదారు లు పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు సమర్పించాలని, అలాగే ట్రాక్టర్‌లకు సంబంధించిన పనిముట్ల కోసం ఆర్‌సి జిరాక్స్‌తో దర ఖాస్తు చేసుకోవాలని కోరారు.




## ఓటరు జాబితా అభ్యంతరాలపై సమావేశం



*మునుగోడు ఆగస్టు 30 ప్రభాత వా*

స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా అభ్యంతరాలపై శనివారం ఎంపీడీవో కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీఆర్ఎస్ బిజెపి సిపిఎం మండల పార్టీ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామాలలోని పలు వార్డుల విభజన ఇష్టా రీతిన చేశారని ఆరోపించారు ఎదురెదురు ఇల్లు సైతం వేర్వేరు వార్డులో రావడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేరువేరు వార్డులోకి రావడం వార్డుల విభజన చేసిన తీరు కనబడుతుందన్నారు. ఓటర్ జాబితాలో చనిపోయిన వారి పేర్ల తొలగింపు చేపట్టలేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. వివాహమైన వారి పేర్లు తొలగించకపోవడంతో పాటు రెండుసార్లు నమోదైన ఓటర్లను కూడా తొలగించలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఎంపీడీవో గంగుల యుగేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీష్, ఈద శరత్ బాబు, గజ్జల బాలరాజు, ఐతరాజు పర్వతం, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దు చేయాలి.

*మునుగోడు ఆగస్టు 30 ప్రభాత వార్త*

సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతో కీలకమని జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు. సెప్టెంబర్ 1న నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా చేపట్టబోయే ధర్నాకు సంబంధించి పోస్టర్‌ను శనివారం పలివెలలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడిన గేర నరసింహ మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు."సిపిఎస్ విధానం ఉద్యోగులకు నష్టాన్ని కలిగిస్తోంది. దీనివల్ల భవిష్యత్తులో భద్రత లేకుండా పోతోంది. కావున పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించబడుతుంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీన్ని విజయవంతం చేయాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు ,ఉపాధ్యాయులు లక్ష్మీ మ నరసయ్య, వెంకటేశ్వర్లు, విలియం రాజు, బాలరాజు, లింగమ్మ, వెంకన్న, రాఘవేందర్, మహేష్, కవిత, సావిత్రి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సరిచేయాలని ఎంపీడీవోకు వినతి

*గట్టుప్పల్ ప్రభాతవార్త 30*



నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఈరోజు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గట్టుప్పల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డుల ఓటర్ల జాబితా సరిచేయాల్సిన అవసరాన్ని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి మారయ్య మహారాజు ప్రస్తావించారు.ఆయన మాట్లాడుతూ,"ఏ వార్డులో ఉన్న ఓటర్లు ఆ వార్డుకే ఓటు వేసేలా జాబితాలను సరిచేయాలి. ప్రస్తుత పరిస్థితిలో కొన్ని లోపాలు ఉన్నందువల్ల వెంటనే సవరణలు చేపట్టాలి" అని ఎంపీడీవోకి తెలియజేశారు.

## వేలంలో లడ్డు దక్కించుకున్న ముస్లిం విద్యార్థి

**చిట్యాల, ఆగస్టు 30, ప్రభాతవార్త**



మతసామరస్యానికి నిదర్శనంగా చిట్యాల లో గణేష్ లడ్డూను ఒక ముస్లిం విద్యార్థి దక్కించుకున్నాడు. పట్టణంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద లడ్డు వేలం పాట శనివారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి సోను సోయల్ వేలంలో గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అజీముద్దీన్ మాట్లాడుతూ గణపతి లడ్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మతాలకు అతీతంగా స్నేహభావంతో ఒకరికొకరు పండుగల్లో పాలు పంచుకోవాలని అన్నారు. ప్రజలందరూ స్నేహభావంతో మెలగాలనేది తన అభిప్రాయమని, అలాంటి సబ్బుద్ధిని వినాయకుడు అందరికీ ప్రసాదించాలని పేర్కొన్నారు. మత సామరస్యానికి ప్రత్యేకగా నిలిచి వేలం లో పాల్గొని లడ్డూను కైవసం చేసుకున్న షేక్ అజీముద్దీన్ ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 30**



అసెంబ్లీ శాసనసభ సమావేశాల్లో బాగంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు,ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధికి కార్యక్రమాలపై చర్చించారు,నకిరేకల్ నియోజక వర్గం, రామన్నపేట, చిట్యాల, మండలాలకు, బస్వాపూర్ ప్రాజెక్టు నుండి సాగు, త్రాగు, నీరు ఇవ్వాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

## సీసీ కెమెరాలు ఏర్పాటుపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన



**డిండి, ఆగస్టు 30, ప్రభాతవార్త,** నేరాల నియంత్రణ భద్రత పెంపులో భాగంగా శనివారం రోజున మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై డిండి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.బాలకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిండి గ్రామ యువకులు, నాయకులు, వర్తక, అన్నిరకాల వాణిజ్య వ్యాపారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్సై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్.ఐ. సి.హెచ్.బాలకృష్ణ మాట్లాడుతూ జాతీయ రహదారి వెంబడి అనేక రకాల రోడ్డు ప్రమాదాలు, చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా మన గ్రామానికి సీసీ కెమెరాలు నిఘా ఎంతో అవసరం అని వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అందరు కలిసి సమిష్టిగా ఒక కమిటీ ఏర్పాటు చేసి ప్రతి వ్యాపారస్తుల దగ్గర స్థాయికి తగ్గట్టు ఎంతో కొంత డబ్బులు సేకరించి కమిటీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఇందుకు తమ వంతు సహకారం అందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ నాగరాజు, హుస్సేన్, వ్యాపారస్తులు రమేష్, వెంకటేశ్వర్లు, సురేష్, వెంకటేష్, ఉమర్, రాజు, ఖయ్యూం, జహంగీర్ బాబా, ఈశ్వరయ్య, దినకర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ తల్లిని దూషించిన రాహుల్ గాంధీ తక్షణం క్షమాపణ చెప్పాలి

**చిట్యాల, ఆగస్టు 30, ప్రభాతవార్త**

బీహార్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేతలు ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిని దూషించడం సిగ్గుచేటని వెంటనే క్షమాపణ చెప్పాలని భాజపా నల్గొండ జిల్లా నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తూ తీవ్రంగా ఖండించారు.

## బాధిత కుటుంబాలను ఓదార్చిన దైద రవీందర్

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 30**



కేతేపల్లి మండలం ఇనుపాముల రాయపురం గ్రామానికి చెందిన బొజ్జ బాలరాజు దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఓగోడు గ్రామానికి చెందిన ప్రజా జ్యోతి రిపోర్టర్ శీలం చందు గౌడ్ తండ్రి అయిన శీలం యాదగిరి గౌడ్ మృతి చెందడంతో వారి మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొజ్జ జూలెన్, బొజ్జరత్నం, పాల్వాయి విద్యాసాగర్, బొజ్జ చిన్న వెంకులు, బొజ్జ సంతోష్, ఉట్కూరి మోక్ష మేరీ, ఆకారం బిక్షం, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

**జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ**



**కట్టంగూర్,ఆగస్టు 30, ప్రభాతవార్త,** మండలకేంద్రమైన కట్టంగూర్ లోని కలిమెర రోడ్డులో ఏర్పాటుచేసిన గణేష్ మంటపంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ సైదులు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి జానకమ్మ సైదులు దంపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని, దైవచింతన, ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కట్టంగూరు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్ శర్మ, బొడ్డుపల్లి నాగేశ్వర్ దంపతులు, సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా నిలిచిన మండల పార్టీ అధ్యక్షుడు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 30**

ఇటీవల మరణించిన మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన భీంపాక లింగమ్మ దశదిన కర్మ సందర్భంగా వారి కుటుంబానికి అండగా నిలుస్తూ ఒక క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య. ఆయన పంపిన ఈ సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున స్థానిక నాయ కులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. లింగమ్మ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున బత్తుల ఉషయ్యకు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజెశారు. ఈ కార్యక్రమంలోఆదిమల్ల సైదులు, ఆదిమల్ల లింగయ్య, ఆదిమల్ల ముత్యాలు. భీంపాక ఆంజనేయులు,భీంపాక రమేష్, అదిమల్ల సందీప్ అదిమల్ల శివ శంకర్, భీంపాక స్వామి పాల్గొన్నారు.






## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 30**



తేదీ 30 8 2025 శనివారం రోజున వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల సందర్భంగా వి ఎస్ కే ఎన్క్లేవ్స్ వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించ నైనది,ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు తేలుకుంట్ల రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీకాకోళ్ల వెంకన్న హైమావతి, కోశాధికారి బ్రహ్మదేవర వేణు, జోన్ చైర్మన్ గుండా నరేందర్ ఐపీసీ దేవరశెట్టి సత్యనారాయణ, సభ్యులు వీరవెల్లి రఘునాథ్‌కవిత, బ్రహ్మదేవుర శ్రీను, రాచకొండ శ్రీను, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతను పరామర్శించిన దైద రవీందర్

**కట్టంగూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త,**



మండలంలోని ఎరసానిగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెరుకు సైదులు అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండటంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా చెరుకు సైదులు ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకుని విశ్రాంతి తీసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం వైద్య సహాయాన్నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎరసానిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు యాపల రాఘవరెడ్డి, కొమ్మనబోయిన శంకర్, గంగాదేవి ఆంజనేయులు, ఆకిటి నరసింహ, మల్లయ్య, శంకర్, లింగయ్య, పాల్గొన్నారు.

## వినాయక నిమర్జన కోసం కావాల్సిన ఏర్పాట్లు చేయాలనీ ఎంపీడీఓకు వినతి పత్రం



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 30** వినాయక నిమర్జనం సమయం సమీపిస్తున్న సందర్భంగా నిమర్జనం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని భారతీయ జనతా పార్టీ నార్కెట్పల్లి మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపీడీవో ఉమేష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్కట్ పల్లి లోని పెద్ద చెరువులో చిన్న పెద్ద అని తేడా లేకుండా అన్ని విగ్రహాలు నిమర్జనలు చేయడం ప్రతీ సారి చూస్తాం, అదే విదంగా ఈసారి కూడ చేస్తారు కాబట్టి ప్రతీ సారికి మించి భారీ వర్షాల కారణంగా చెరువులో నీరు ఎక్కువగా ఉండడంవల్ల నిమర్జనం సమయం లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త తీసుకొని బారికేడ్లు పెట్టి క్రేన్ లను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, మండల కార్యదర్శి బెక్కంటి గణేష్,బీజేవైయం మండల నాయకులు బొల్లెదు రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచిగా ఎదగాలి




**కేసు నమోదు అయితే ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోతారు..**
**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. నాగరాజు**

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 30 :** యువత అంతా చెడు వ్యసనాలకు బానిస కాకుండా సమాజంలో మంచి మనుషులుగా ఎదగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. నాగరాజు అన్నారు. శనివారం నాగార్జున ప్రభుత్వ కళా శాలలోని సాంస్కృతిక విభాగం,ఎన్ సి సి, ఎన్ ఎస్ఎస్ విభాగాలు మరియు జిల్లా న్యాయసేవల అధారిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ర్యాగింగ్, డ్రగ్స్, గిరిజనుల హక్కుల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతీయ న్యాయసేవల ఆధారిటీ వక్షాన ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులు ఎలాంటి నేరాలకు, వ్యసనాలను లోను కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఒకసారి కేసైతే భవిష్యత్ లో ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగం రాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. మన భారతీయ సంప్రదాయాల ప్రకారం మనిషికి నాలుగు ఆశ్రమాలున్నాయని అందులో బ్రహ్మచర్యాశ్రమమే ప్రధాన మైందని అన్నారు. . ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చెప్పిన కథలు ఆకట్టుకున్నాయి. పిల్లలకు చాక్లెట్లు, పెద్దలకు మందుసీసాలు, ఆడవాళ్లకు సీరియల్స్ వ్యసనంగా మారాయని వాటికి వీలైనంత దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు ఒక ఆశతో పిల్లల్ని చదిస్తుంటారని వాళ్ల ఆశను నిలబెట్టే బాధ్యత విద్యార్థుల మీద ఉందని తెలిపారు. విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ కల్గియుండి ప్రతి విషయం మీద అవగాహన కల్గియుండాలని అన్నారు. చట్టాల మీద అవగాహన కల్గి ఉండాలని నాకు తెలియదని తప్పించుకోవడానికి వీలు లేదని అన్నారు. ఒకసారి నేరస్థునిగా మారితే వ్యక్తిత్వం మీద మరక వదుతుందని గ్రహించాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లా డుతూ కళాశాలలో ఇలాంటి న్యాయ అవగాహన సదస్సులు నెలకు ఒకసారైనా పెట్టాలని జిల్లా న్యాయసేవల విభాగాన్ని కోరారు. అనంతరం జిల్లా అదనపు న్యాయమూర్తి, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి కె. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ చట్టానికి సంబంధించిన విషయాలు సాధారణంగా బోర్ గానే ఉంటాయని కాని దానితో పని పడినప్పుడు అవి ఇష్టంగా మారుతాయని అన్నారు. ప్రతి విద్యార్థి కనీస చట్టాల అవగాహన కల్గియుండాలని అన్నారు. ర్యాగింగ్ కు పాల్పడుతున్నప్పుడు హీరోలాగా ఫీల్ అవుతామని కాని తరువాత దాని ప్రభావం కనిపిస్తుందని అన్నారు. జీవితంలో దవాఖానాకు, పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా ఉండాలని అన్నారు. అందరూ చట్టానికి లోబడి ఉండాలని సూచించారు. ర్యాగింగ్ కేసులు వస్తే ఏ న్యాయవాది ఆ కేసును వాదించవద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులు లక్ష్మీ ్మ బృందం, నర్మద, ర్యాగింగ్, డ్రగ్స్ కు వ్యతిరేకంగా, గిరిజన హక్కుల కోసం పాడిన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సివల్ సివిల్ జడ్జి, కార్యదర్శి వి. వురుషోత్తం రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి చత్రు నాయక్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. మద్దిలేటి, బార్ అసోషియేషన్ అద్యక్షులు కె. అనంత రెడ్డి, జన విజ్ఞాన వేదిక కందుకూరి సుదర్శన్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. వి. రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, సాంస్కృతికశాఖ కార్యదర్శి డా. వెల్దండి శ్రీధర్, ఎన్సిసి ఆఫీసర్ సుదాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. బి. అనిల్ కుమార్, వెంకటరెడ్డి, డా. ఏ. మల్లేశం, కోటయ్య, శివరాణి, సావిత్రి, అధ్యాపకులు డా. మునిస్వామి, డా. ఎం. అనిల్ కుమార్, కోర్టు సూపరింటెండెంట్లు రాంబాబు, స్వర్ణలత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ సీ సీ కేడెట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు ఓపిఎస్ పునరుద్ధరణ ధర్నాను విజయవంతం చేయాలి

**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు నాగిళ్ళ మురళి, శేఖర్ రెడ్డి**

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 30 :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటవ తేదీన కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగిళ్ళ మురళి, శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత పోస్టర్లను ఆవిష్కరించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొచ్చి ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి తీసుకొన్న కార్యాచరణ లో భాగంగా సెప్టెంబర్ 1వ తారీఖున జిల్లా కలెక్టరేట్ ఎదుట సీ పీ ఎస్ ను రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరద్దరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికులు ఐక్యంగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. పెద్ద సంఖ్య లో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తదనంతరం హైదరాబాద్, బాగ్ లింగంపల్లి లో జరిగే రాష్ట్ర స్థాయి ధర్నాకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు. సీ పీ ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం ద్వారా, ఉద్యోగానంతర జీవితానికి భద్రత కల్పించాలని, మానిఫెస్టో లో



పెట్టిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీ పీ ఎస్ రద్దుకు చొరవ చూపాలని కేంద్రప్రభుత్వం మీద వత్తిడి తేవాలని కోరారు.సీపీఎస్ రద్దుతో పాటు, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయటం పీఆర్సీ అమలు చేయటం, డీఏ లు మంజూరు, హెల్త్ కార్డ్ అమలు, 317 బాధితులకు న్యాయం వంటి (63) పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వము మీద వత్తిడి తీసు కొస్తామని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించి ధర్నాకు ఆహ్వానించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే కుక్కల బారిన పడకుండా ఉంటాం

## జిల్లా కలెక్టర్

**దేవరకొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే కుక్కల బారిన పడకుండా ఉంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ఆమె దేవరకొండ మున్సిపాలిటిలో వీధి కుక్కలు,పెంపుడు కుక్కలకు ఏర్పాటు చేసిన స్టేరిలైజేషన్, కుక్కల దత్తత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త, చెదారం వేయడం,ప్రత్యేకించి ఆహార పదార్థాలను రోడ్ల పై వేయడం వల్ల వీధి కుక్కలు,కోతులు,పిల్లుల వంటివి పెరిగిపోయేందుకు అవకాశం ఉందని, రోడ్ల పై ఎక్కడ పడితే అక్కడ చెత్త వెయ్యవద్దని తెలిపారు. ఇటీవల కాలంలో వీధి కుక్కల కాటుకు అనేక మంది గురవుతున్నారని,దీనిని దృష్టిలో ఉంచుకొని కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.పెంపుడు కుక్కలు,వీధికుక్కల కు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని దేవరకొండ నుండి ప్రారంభించడం సంతోషమని చెప్పారు. కుక్కలకు వ్యాక్సిన్ వేయించినప్పటికి పెంపుడు కుక్కల యజమానులు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు.కుక్క కరిస్తే తప్పనిసరిగా దగ్గరలోని పి హెచ్ సి లో యాంటీ రేబిస్ ఇంజక్షన్ తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెంపుడుకుక్కల యజమానులను సన్మానించారు. ఆర్డీవో రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్,తదితరులు పాల్గొన్నారు.






# పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు ..

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 30 :** ప్రజలకు వాహనదారులకు నల్గొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకొనేలా అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రజలకు, వాహనదారులకు ట్రాపిక్ సమస్యలు కలగకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లా ప్రజలు, వాహన దారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య, సిపిఎం, ఎంఐఎం నాయకులు ఉన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ

**విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసిన గురజాల నరేందర్**



**నల్గొండ రూరల్ ఆగస్టు 30, ప్రభాత వార్త:** నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు గురజాల నరేందర్ ఉద్యోగ విరమణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు యుగంధరా చారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. విద్యార్థుల ఎన్రోల్మెంటుకు, క్రమశిక్షణకు, పాఠశాల అభివృద్ధికి చురుగ్గా పాల్గొని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా య బృందం రాధిక, భారతి, బిక్షం, షహీన్ తబుస్సుం, పారి జాతంతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తిప్పర్తిలో వినాయకుని సేవలో జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి

**ఆగస్టు 30 ప్రభాతవార్త** తిప్పర్తి తిప్పర్తి మండల కేంద్రంలోని వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ ని శనివారం నల్గొండ జిల్లా కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి గొదా కృష్ణారెడ్డి గణేషన్ కి ప్రత్యేక పూజలు చేశారు అలాగే భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించు కోవాలని వాడి పంటలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని గణేష్ ని కోరుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా తిప్పర్తి మండల కేంద్రంలోని పలు గణేష్ మండపాల దగ్గర దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి వినాయక సేవా సమితి చైర్మన్ కుక్కల రమేష్ రెడ్డి. ఆదిమూలం ప్రశాంత్. గుండు శ్రీనివాస్. కత్తుల భాను ప్రకాష్. గుర్రం శ్రీనివాస్ రెడ్డి. చెదురు పల్లి రాము. నేదునూరి సైదులు. నేదునూరి గోపీనాథ్. గుండెబోయిన సైదులు. దొరపల్లి శ్రీనివాస్. ఆదిమూలం శ్రవణ్. నవీన్. తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లకు వెంటవెంటనే డబ్బులు బ్యాంక్ ఖాతాలో వేయాలి



*బీబీనగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మండల వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, అదేవిధంగా నిర్మాణం చేస్తున్న ఇండ్లకు సంబంధించిన డబ్బులను వెంట వెంటనే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కొండమడుగులో నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించాలని, గ్రామసభ చేసిన తీర్మానం ప్రకారం సర్వేనెం. 120 లోని ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రుద్రవెల్లి మూసీ బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేసి ప్రయాణికులకు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. రాయరావుపేట ఇండస్ట్రియల్ పార్కులో స్థానికులకు ఉపాధి కల్పించాలని అన్నారు. సర్వేనెం.178 లో గల ప్రభుత్వ భూమిని పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. . ఇటీవల కురిసిన వర్షాలతో పాడైపోయిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మూసీ నది నుండి పంట పొలాలకు వచ్చే కాలువల వద్ద సీవరేజేస్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీబీనగర్ లో ఇంటి ఆస్తి పన్నులను చెల్లించిన వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీబీనగర్ రైల్వే స్టేషన్ లో అన్ని రైళ్లను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, మండల నాయకులు ఎరుకలి బిక్షపతి, బాల బోయిన జంగయ్య, రేసు రామచంద్రారెడ్డి, మేకల బాబు, బండారు శ్రీరాములు, పంజాల జంగయ్య, లోకదాస్ పవన్, శివగల్ల పాండు ఎర్రనోళ్ల లక్ష్మ్మయ్య, బండారు భగత్, సుధ, అరుణ, జ్యోతి, రాధిక, శివకుమారి, లావణ్య, జంగమ్మ, మంగమ్మ, ప్రేమలత, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో ప్రోస్థటిక్ ఆర్థోటిక్ వర్క్‌షాప్

*బీబీనగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ఎయిమ్స్ ఆస్పత్రిలో ఫిజికల్ మెడిసిన్, రిహాబిలిటేషన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అమృత్ నివాస్‌లోని నైట్ షెల్టర్‌లో దాని ప్రోస్థటిక్, ఆర్థోటిక్ వర్క్‌షాప్‌ను ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అహంథెమ్ శాంతా సింగ్ ప్రారంభించారు. పి ఎమ్ ఆర్ విభాగాధిపతి డాక్టర్ సందీప్ థోలే సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ రోగులకు ఆధునిక ప్రోస్థటిక్, ఆర్థోటిక్ సేవలను అందిస్తుందని పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు శిక్షణ పరిశోధన కేంద్రంగా కూడా పనిచేస్తుందని పేర్కొన్నారు. కొత్త సదుపాయంలో రోగి అంచనా, శిక్షణ తయారీ కోసం ప్రత్యేక గదులు ఉన్నాయని, దీనికి ఇద్దరు ప్రోస్థటిక్ టెక్నీషియన్లు సహాయపడుతున్నారని తెలిపారు. ఇది అవయవాలు కోల్పోవడం, వైకల్యాలు, నాడీ కండరాల పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు అనుకూలీకరించిన పరికరాలు, పునరావాస సేవలను అందించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు.

## పని చేసే ప్రదేశాలలో మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలి



*భువనగిరి రూరల్ ఆగస్టు 30 ప్రభాతవార్త:*

మహిళలందరికి పని చేస్తున్న ప్రదేశాలలో సురక్షి తమైన వాతావరణాన్ని కల్పించాలని, మహిళలు, పిల్లలు, కార్మికులు ప్రజలందరి ప్రయోజనార్థమే ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయని అంతటి గొప్ప చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, సద్వినియోగం చేసుకోవాలే తప్ప దుర్వినియోగం చేయరాదని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు. శనివారం ఆక్షన్‌ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలందరికి రక్షణ కోసం, అభివృద్ధి, సాధికారత కోసం అనేక చట్టాలు పాలసీలు ఉన్నాయని వీటన్నింటి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోష్ చట్టం 2013 క్యాంపెన్ లో భాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా భువనగిరి జిల్లాలో జరుగుతుండటం ఇందుకోసం ఆక్షన్‌ఎయిడ్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పోష్ చట్టం నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని సంస్థల్లో అంతర్గత కమిటీలను ఏర్పాటు చేస్తున్నమని ఇందులో ఇప్పటికే సుమారు నూటయాభైకి పైగా కమిటీలు పూర్తి అయ్యాయని అన్నారు. ఆశా వర్కర్లందరు గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలు పొందేలా అవగాహన కల్పించాలని, ఆపరేషన్లు లేకుండా నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలని ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నుండి మొదలు జిల్లా కేంద్ర ఆసుపత్రి వరకు అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు మాట్లాడుతూ పని ప్రదేశంలో లైంగిక వేధింపులు లేకుండా చూడాలని ఇందుకోసం అంతర్గత మరియు స్థానిక కమిటీలు బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆక్షన్‌ఎయిడ్ అంతర్గత కమిటీ సభ్యులు వందన, ఆక్షన్‌ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత వహించగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం మనోహర్, డిప్యూటీ డీఎం !! హెచ్ ఓ డాక్టర్ యశోద, ఆశా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వీణ, సిడిపిఓ లు శైలజ, జ్యోస్నా, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ప్రమీల, డీ ఎల్ ఎస్ ఏ అద్వకేట్స్ రాజశేఖర్ ప్రసంగించగా ఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు రమేష్, భూమిక, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి యశోద, హర్ష, సఖి సెంటర్ ప్రతినిధులు, వివిధ శాఖల అంతర్గత కమిటీ సభ్యులు పిలుపు జనార్ధన్ సామాజిక సంఘాల నాయకులు ఇటుకల దేవేందర్, రమేష్ కోటి, అందే సాయి పాల్గొన్నారు.

## బోధనభ్యాస సామాగ్రిని విద్యార్థినే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

*వలిగొండ ఆగస్టు 30 ప్రభాతవార్త.*

విద్యార్థినీ విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభ పాటవాలను వెలుగు తీయడానికి బోధనభ్యాసన సామాగ్రి ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి జానీ అఫ్గన్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన టిఎల్ఎం మేలాకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు చక్కని విద్యా బోధన చేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి టీఎల్ఎం తయారు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో గాదె జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ చక్కని ప్రదర్శనలు తీసుకొని ఇలాంటి సృజనాత్మక టిఎల్ఎం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని మండలంలోని దాదాపు 75 మంది ఉపాధ్యాయులు మొత్తం 110 ప్రదర్శనలు తీసుకొచ్చారన్నారు. ఉపాధ్యాయులు రకరకాల ప్రదర్శనలు తీసుకువచ్చి విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడుతుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిరక్ష్య వైఖరి విడనాడాలి

*వలిగొండ ఆగస్టు 30 ప్రభాతవార్త*

:మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం లో ప్రభుత్వ నిరక్ష య వైఖరి వీడాలని, వెంటనే సమస్యల పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీలతో స్థానిక ఎమ్మెల్యే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య లు డిమాండ్ చేశారు. శనివారం మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మహాధర్నా కార్యక్రమం చేపట్టింది. ఈ ధర్నా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ 37 గ్రామపంచాయతీలలో ఉన్న అనేక ప్రజాసమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయని, ప్రజలు ఆ సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే మండలంలో అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశాన్ని స్థానిక ఎమ్మెల్యే ఏర్పాటుచేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లో నిధులు లేక పారిశుద్ధం పడకేసిందని సీజనల్ వ్యాధులు ప్రజలకు రాకముందే అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి గ్రామాల్లో వార్డుల్లో బ్లీచింగ్ పౌడర్ ను చెల్లించి పిచ్చి మొక్కలను నివారించేందుకు మందులను పిచికారి చేయాలని, వలిగొండ చెరువు కట్ట నుండి రైల్వే స్టేషన్ వరకు వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని, వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చి 24 గంటల వైద్య సేవలను అందించాలని, రెడ్లరేపా, పులిగిల్ల గ్రామాల్లో ఉన్న పల్లె దావకానాలకు నూతన భవనాలను నిర్మించాలని, మొత్తం 25 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ దశరథ్ నాయక్ అందించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కల్యూరి రామచందర్, కొండే కిష్టయ్య, కర్ణ కంటి యాదయ్య, కవిడే సురేష్, కల్యూరి ముత్యాలు, బూడిద మణెమ్మ, మండల నాయకులు చీరక శ్రీశైలం రెడ్డి, రాధారపు మల్లేశం, పలుసం స్వామి, గూడూరు బుచ్చిరెడ్డి, కర్నాటి మత్స్యరాణి, శీలం ఇందిర, చేగురి నగేష్, దొడ్డి బిక్షపతి, కొండూరు సత్తయ్య, తుమ్మల నర్సిరెడ్డి, సలిగంజి రాజయ్య, రేపాక ముత్యాలు, మెట్టు రవీందర్ రెడ్డి, సంగపాక బిక్షం, గూడూరు వెంకటరెడ్డి, ఉండాటి పాపయ్య, కందకట్ల సాయి రెడ్డి, ఆకుల మారయ్య, చేగురి నరసింహ, ద్యాన బోయిన యాదగిరి, ఎర్వ వెంకటేశం, గుమ్మడి యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 30 ప్రభాతవార్త:*

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సెప్టెంబర్ 2న వేలాది మంది విద్యార్థులతో చలో కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని, అసెంబ్లీ సమావేశాల్లో స్కాలర్షిప్ విడుదలపై చర్చ జరగాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న విద్యాశాఖ పట్ల నిరక్ష ్యం వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాల్లో స్కాలర్షిప్లపై చర్చ జరిపి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సెప్టెంబర్ 2న రాష్ట్రవ్యాప్తంగా జరుగు కలెక్టరేట్ ముట్టడిలో వేలాది మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని, భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని జిల్లాలో అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని గురుకులాలు విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, దరావత్ జగన్ నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి పుట్టల ఉదయ్, హిందు రాణి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటర్ జాబితాకు సహకరించాలి



త్రిపురారం. ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు చేపట్టిన షెడ్యూల్లో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల సవరణ తదితరము లపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి మాట్లాడుతూ గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 28న మండలంలోని 32 గ్రామపంచాయతీలలో ని 270 వార్డులకు ముద్రించిన ఫోటో ఓటర్ జాబితా ప్రదర్శించారని, వాటితోపాటు పోలింగ్ కేంద్రాల సవరణపై అభ్యంతరాలుం టె వ్రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఒకే కుటుంబం ఒకే వార్డులో ఉండే విధంగా సాధారణ ఎన్నికల ఓటర్ జాబితా ప్రాతిపదికన వార్డుల వారిగా రూపొందించిన ఓటర్ల జాబితాను బూత్ స్థాయి అధికారుల సహకారంతో స్థానిక పంచాయతీ కార్యదర్శులు జాబితాలు ప్రదర్శించారన్నారు. అదేవిధంగా స్థానిక( ఎంపీటీసీ ) ఎన్నికల నిర్వహణ కొరకు గుర్తించిన 66 పోలింగ్ కేంద్రాలతో పాటు మండలంలోని ఇతర ప్రాంతాల్లో నిర్దిష్టమైన సమాచారంతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రాతపూర్వకమైన ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. మండల కేంద్రంలోని 14 వార్డుల్లో జాబితా లో తప్పులు ఉన్నాయని వాటిని సవరించాలంటూ, అదేవిధంగా అప్పలమ్మ గూడెం గ్రామపంచాయతీలో ఆవాసాల వారీగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, పామోజు వెంకటాచారి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మడుపు శ్రీనివాస్, దైద శ్రీను, రెమడాల రమేష్, చిలుముల శీను తదితరులున్నారు.

## యూరియా కొరకు రైతుల వెతలు.

త్రిపురారం. ప్రభాతవార్త:

యూరియా కష్టాలు రైతులకు ఇప్పట్లో తీరేలా లేవు. సాగర్ ఆయకట్టు ఆయక థియేటర్ ప్రాంతాల్లో సాగు చేస్తున్న వరి, వాణిజ్య పంటలకు అవసరమైన యూరియా డిమాండ్ కి సరిపడా సరఫరా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుస సెలవులతో పాటు యూరియా ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు రాకపోవడంతో రైతులు వివిధ గ్రామాల నుండి అన్ని పనులు మానుకొని ఎన్నో వేయ ప్రయాసాల కో ర్చి వేకువజామునే వచ్చి లైన్లో నిలబడటం వారి బాధలకు అడ్డం పడుతుంది. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో శనివారం 20 టన్నుల వచ్చిందన్న సమాచారంతో రైతులు ఉదయం 6 గంటలకే సహకార సంఘ కార్యాలయం ముందు బారులు తీరడంతో పోలీసులు వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో యూరియాను పంపిణీ చేశారు. ఇప్పటివరకు 300 టన్నుల యూరియాను చేశామని, మరో 300 టన్నుల యూరియా అవసరం ఉందని ఫాక్స్ అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ. ఆగస్టు 30 ప్రభాత వార్త

పట్టణం లోని హనుమాన్ పేట రామాలయంలో శనివారం చండి హోమం నిర్వహించారు. హోమం పూజలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రజలు భక్తి భావం పెంపొందించు కోవాలని కోరారు. కార్యక్రమం లో స్కైలాబ్ నాయక్ మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, గోవర్ధన చారి, 25 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## దాతల సేవలు అభినందనీయం

త్రిపురారం. ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి కావలసిన కనీస సౌకర్యాల కలపనకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. మండలంలోని కంప సాగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తి అంజి కుమార్ తన సొంత ఖర్చులతో పాఠశాలలోనే విద్యార్థిని విద్యార్థులకు 15 వేల రూపాయల విలువగల బూట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్య ద్వారా అన్ని రంగాల్లో ముందుండి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పాఠశాల కొరకు ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ప్రైవేటు పాఠశాలల కన్నా మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల వెంకన్న, ఆఫీస్, వెంకటేశ్వర్లు సరిత తదితరులున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి:

త్రిపురారం. ప్రభాతవార్త:



స్థానిక సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బారాస బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం స్థానికంగా నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశంలో ఆయన స్థానిక ఎన్నికల పై పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజా వంచన చేస్తూ ప్రజా సమస్యల ను పట్టించుకోకుండా అసంబద్ధమైన మోసపూరిత హామీలతో పాలన చేస్తున్న నాయకులను ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలన్నారు. పార్టీ క్యాడర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అన్ని వర్గాల పక్షాన పోరాడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితానుబూతు లవారీగా ఆధ్యాంతం పరిశీలించి తమ పార్టీ వాళ్ళ ఓట్లు ఉన్నాయా లేవా అని సరిచూసుకోవాలన్నారు. ప్రస్తుతం రైతులు యూరియా కొరతతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానిపై రైతులు పక్షాన పోరాడాలన్నారు. అనంతరం ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో ఓటర్ల జాబితా నుండి క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నాయకులు పోరాడాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అడహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, పార్టీ మండల మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాసరెడ్డి, నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, మడుపు వెంకటేశ్వర్లు, భైరం కృష్ణ , కలకొండ వెంకటేశ్వర్లు, జానయ్య , జంగిలి శ్రీనివాస్, సుశీల్ నాయక్,యాదయ్య, దస్తగిరి, వనజ, దైద రవి హనుమంత్ నాయక్ తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

. త్రిపురారం. ప్రభాతవార్త: మండలంలోని కామారెడ్డి గూడెం విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో నూతన బ్రేకర్ పనులు జరుగుతున్నందున ఈనెల 31న ఆ ఉప కేంద్రం పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కామారెడ్డిగూడెం33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని జి.అన్నారం, కామారెడ్డి గూడెం, దుగ్గెపల్లి, బృందావనపురం గ్రామాల పరిధిలోని అన్ని రకాల వినియోగదారులందరికీ నాణ్యమైన మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు ఈ పనులు చేపడుతున్నందున వినియోగదారులందరూ విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

మిర్యాలగూడ



వార్త

## అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక పూజలు

మాడుగులపల్లి, ఆగష్టు 30ప్రభాతవార్త

మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన వ్యాపారస్థుల కమిటీ ఆధ్వర్యంలో, వినాయక చవితి వాత్సవాలలో భాగంగా శనివారం నాడు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అలుగుబెల్లి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో, అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకుడికి పూజ కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు అల్పాహారం, నైవేద్యం అందచేశారు. కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి, స్వామి నాథ్, శ్రీనివాస్, హరి ప్రసాద్, నాగయ్య, నరేందర్, సత్యం, మల్లారెడ్డి, రాం రెడ్డి మదలగువారు పాల్గొన్నారు.

## తుల సేవలో యాదగిరి సేవలు అద్వితీయం

మిర్యాలగూడ. ఆగష్టు 30 ప్రభాతవార్త.



సహకార శాఖలో చిరుద్యోగిగా తమ ఉద్యోగ ప్రస్తానన్ని ప్రారంభించిన రైతు కుటుంబంలో పుట్టి రైతుల సాధకబాధకాలు కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా తమ విధి నిర్వహణలో తమ రైతులకు ఏ విధంగా సహాయ పడవచ్చో తెలుసుకొని నిస్వార్థ సేవలు అందించిన ఆలగడప ప్రాథమిక వ్యవసాయ సహకార పరప తి సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి మిడిదొడ్డి యాదగిరి సేవలు అద్వితీయమని ఫాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ అన్నారు. యాదగిరి పదవీ విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ 1986లో సహకార శాఖలో చిరుద్యోగిగా ఉద్యోగ ప్రస్తావాన్ని ప్రారంభించిన ఆయన కృషి పట్టుదలతో అంచలంచెలుగా ఎదిగి, రైతుల సంక్షేమంతో పాటు సంఘ పటిష్టతకు కృషి చేశారన్నారు. ఎక్కడ పని చేసిన ఆయన రైతుల సంక్షేమము అభివృద్ధిని ధ్యేయంగా ఎంచుకొని అర్హులైన వారందరికీ సహకార సంఘం ద్వారా రుణాలు అందించడంతోపాటు, వాటిని రికవరీ చేయడంతో పాటు రుణమాఫీ, మార్క్ఫెడ్ సహకారంతో విత్తనాలు, ఎరువుల విక్రయాలు, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల తదితరుముల ద్వారా సంఘం ఆదాయాన్ని పెంచడంతో పాటు రైతులకు నిత్యం అందుబాటులో నిజాయితీతో నిబద్ధత కలిగిన అధికారిగా వారికి ఆయన అందించిన సేవలు అభినందనీయమన్నారు. సంఘంలో సభ్యుల వాటాదనంతో పాటు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అందిస్తున్న స్వల్ప, దీర్ఘకాలిక రుణ లక్ష్యాలను అధిగమించి సంఘాన్ని లాభాల బాటలో నడిపించారన్నారు. సహకార రంగంలో వస్తున్న నూతన వరవడులను, మార్పులను ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ సహకార రంగ వ్యాపారని అంతర్జాలంలో అనుసంధానం చేసి రైతులకు పాలకవర్గానికి సిబ్బంది గౌరవాన్ని ఇనుముడింప చేసేలా పారదర్శకంగా పనిచేయడం ఆయన దక్షతకు గీటురాయి అన్నారు. ఆయన చేసిన వివిధ రకాల సేవలకు గుర్తింపుగా పలు రకాల అవార్డులు, పురస్కారాలు అందుకున్నారన్నారు. ఆయన ఈనెల 31న ( ఆదివారం) ఉద్యోగ

## అవంతిపురం సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం.

ఏ ఈ అమర్ సింగ్ నాయక్

మిర్యాలగూడ. ఆగష్టు 30 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండల పరిధిలో ని అవంతిపురం సబ్ స్టేషన్ ఫీడర్ మరమ్మతు పనుల సందర్భంగా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ విద్యుత్ ఏఈ అమర్ సింగ్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ ఫీడర్లో లైన్ లూప్ సరి చేయడం, కొత్తగా స్తంబాల ఏర్పాటు పనులు చేపడుతున్నందున ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అవంతిపురం ఫీడర్ కు విద్యుత్ సరపరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. లైన్ ఏరెక్షన్ పనుల వల్ల అవంతిపురం , బాధలాపురం , ఆలగడప, సుబ్బారెడ్డి గూడెం, రాయినిపాలెం, జాలుబాయితండ, ములకల కాలువ, గ్రామాల పరిధిలో ఉన్న వ్యవసాయ రైతులకు కలిగే అసౌకర్యాన్ని గుర్తించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని అమర్ సింగ్ కోరారు.



# 30 లక్షలతో నేరేడుచర్ల గ్రంధాలయానికి నూతన భవన నిర్మాణం

### ..1.5 కోట్లతో డిజిటల్ గ్రంథాలయంగా జిల్లా గ్రంధాలయం ...

*నేరేడుచర్ల ఆగస్టు 30 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో శిథిలావస్థకు చేరిన శాఖా గ్రంధాలయం స్థానంలో అన్ని హంగులతో 30 లక్షల రూపాయలతో త్వరలో నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు జిల్లా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు తెలిపారు. శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బానోతు బాలమ్మ తో కలసి నేరేడుచర్ల శాఖా గ్రంథాలయాన్ని సందర్శించి న సందర్భంగా విలేకరులతో మాట్లాడుతు.తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ నిధుల నుండి నేరేడుచర్ల మున్సిపాలిటీకి మంజూరైన 15 కోట్లలో గ్రంథాలయ భవన నిర్మాణానికి 30 లక్షల కేటాయించినట్లు తెలిపారు. భవన నిర్మాణానికి టెండర్ దశ పూర్తయిందని త్వరలో



పనులు ప్రారంభిస్తామన్నారు. జిల్లా కేంద్రమైన సూర్యాపేట లో రూ 1.50 కోట్లతో గ్రంథాలయాన్ని డిజిటల్ గ్రంథాలయంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇటీవల జిల్లా మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేసినట్లు వివరించారు. జిల్లాలో 18 శాఖా గ్రంథాలయాలు ఉండగా ఇద్దరు లైబ్రేరియన్ లు, ఒక వాచ్ మెన్ ఒక అటెండర్ రెగ్యులర్ ఉద్యోగులు మాత్రమే పనిచేస్తున్నారని ఆరుగురు ఔట్సోర్సింగ్ లైబ్రేరియన్లు మరో ముగ్గురు ఉద్యోగులు ఇతర విధులు నిర్వహిస్తున్నారని సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. నేరేడుచర్ల శాఖ గ్రంథాలయంలో 7,300 విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలు, దినపత్రికలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభం కాగానే నిర్మాణం పూర్తయ్యేంతవరకు తాత్కాలికంగా వేరే ప్రభుత్వ భవనంలోకి తరలించి పాఠకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డికి, గ్రంథాలయ అధికారి కే.విజయ భాస్కర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, డైరెక్టర్ మచ్చ శీను, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీకాంత్ గ్రంథాలయ సిబ్బంది హుస్సేన్ పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది

*చింతలపాలెం (ప్రభాత వార్త) ఆగస్టు 30:*
ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సిఆర్ఆర్ఎస్పి పి నిధులు నుండి మంజూరైన రూ. 68 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనుల ప్రారంభానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందంజలో ఉంటూ కృషి చేస్తుందన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కాలనీ మొత్తం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఇంటికి రోడ్డు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రంగాచారి, సీతారెడ్డి, మతిన్, అంకయ్య, శ్రీనివాసరెడ్డి, బాలచంద్రుడు, అంజయ్య, శంకరాచారి, వి.హుస్సేన్, రామకృష్ణారెడ్డి, డి.వెంకటరెడ్డి, వీరబాబు, సురేందర్, చంద్రయ్య, జి.వెంకటరెడ్డి, కొండల్ సార్, లింగరాజు, కృష్ణారెడ్డి, సామ్యా, రాజశేఖరరెడ్డి, రాజు, మంగయ్య, ఏసు, పిచ్చయ్య, రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు ఉన్న ఆహారంతో ఆరోగ్యం

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :*



పోషక విలువ ఉన్న ఆహారం తీసుకోవడం ద్వా రా మంచి ఆరోగ్యం పొందగలు గుతామని పెరల్ ఇన్ఫినిటీ పాఠశాల ప్రిన్సిపల్ మురుగన్ పిళ్ళై అన్నారు. శనివారం పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో ఫుడ్ ఫేస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని త యారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సిపల్ మురుగన్ పిళ్ళై మాట్లాడుతూ పోషక విలువలు లేని కలుషిత ఆహారాన్ని తీసు కోవడం వల్ల అనారోగ్యాల బారిన పడతారని తెలిపారు. పోషక విలువలు కలిగిన కూరగాయలు, చిరుధా న్యాలు, పండ్లు, పాలు ఆహారంలో భాగంగా చేసుకోవా లని అలాగే ఆహార నియమాల తో పాటు వ్యాయామం తో ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. ఈ కార్య క్రమం లో విద్యార్థలు ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

*చింతలపాలెం (ప్రభాత వార్త) ఆగస్టు 30:*



గత కొన్ని రోజులు క్రితం కురిసిన వర్షాలకు నాలుగు సార్లు వరదలు ఎక్కువగా రావడంతో మండలంలోని దొండపాడు గ్రామంలో నాలుగు సార్లు ఎర్రవాగు, బైపాస్ రోడ్డు కొట్టుకు పోవడం జరిగిందని దీనితో గ్రామంలో రాక పోకలకు తీవ్ర అంతరాయం జరుగుతుందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ప్రత్తిపాటి విజయ్, మండల అధికారులు ఎంపిడిఓ రామ చందర్ రావు కు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి కి శనివారం వినతి అందించారు. ఎర్రవాగు ఆక్రమణకు గురి కావడం వలన , పూడిక సరిగ్గా తీయక పోవడం వలన చుట్టూ ఉండే ఇండ్లలోకి నీరు చేరుతుందన్నారు. దీనితో అక్కడ ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని వినతి ద్వారా కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యం



*౧ గరిడేపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త :*
గ్రంథాలయాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన గరిడేపల్లిలోని శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గరిడేపల్లిలో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించేందుకు 25 లక్షలు రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధులు కు అదనంగా అవసరమైతే జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని పూర్తిగా తొలగించి దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయ భవనాన్ని నిర్మించిన అనంతరం వాటి నిర్వహణ కోసం అదనంగా పుస్తకాల సేకరణ కోసం దాతలు ముందుకు వస్తే గ్రంథాలయాలకు పూర్వవైభవం లభిస్తుందని తెలిపారు. ఉన్నత స్థితికి చేరుకున్న విద్యార్థులు, ఆయా గ్రామాలకు చెందిన విద్యార్థులు నేడు మంచి ఉద్యోగంలో ఉన్నవారు, విదేశాలలో ఉన్నవారు గ్రంథాలయాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. గ్రంథాలయాలు పేద విద్యార్థులకే కాకుండా, గ్రామాల్లో ఉండే వృద్ధులకు, పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. గత చరిత్రలు ఇతిహాసాలు తాజా సమాచారాల కోసం ఎంతోమంది గ్రంథాలయాల పై ఆధారపడుతున్నారని ఆయన తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రంథాలయాల అభివృద్ధి కోసం సాయి శక్తుల కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, గ్రంథాలయ అధికారి విజయభాస్కర్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, సర్వారం సింగిల్ విండో చైర్మన్ పెండెం ముత్యాల గౌడ్, నాయకులు షేక్ చాందుమియా, సురభి సైదులు, మాజీ సర్పంచి మంగళగిరి నాగరాజు, సోమిరెడ్డి రామిరెడ్డి, బండ వెంకట నర్సిరెడ్డి, గ్రంథాలయ నిర్వాహకులు పిట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.




## 100 రోజుల ప్రణాళికలో పిచ్చి మొక్కల తొలగింపు

*నేరేడుచర్ల ఆగస్టు 30 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 90 వ రోజు శనివారం14,15 వార్డులలో రహదారుల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు,తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించాలనివార్డు ప్రజలకు అవగాహన కల్పించారు , పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు విధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పిలు సర్వే నిర్వహించారు , నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, 14,15వ వార్డులలో రహదారులకు ఇరువైపుల మొక్కలు నాటారు ,ఈకార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ , వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## త్వరలో అందుబాటులో నూతన గ్రంథాలయ భవనం

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త*



:హుజుర్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న నూతన శాఖ గ్రంథాలయ భవనము త్వరలో పాఠకులకు అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలో నూత నంగా నిర్మించిన గ్రంథాలయం పనులను జిల్లా గ్రంథాలయం చైర్మన్ వంగవీటి రామారావు, జి ల్లా గ్రంథాలయ సెక్రెటరీ బాలమ్మ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ లు పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం నిర్మాణం, నాణ్యత లోపాల గురించి అడిగి అధికా రులను కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయం నిర్మాణం విషయంలో ఎక్కడ నాణ్యత లోపం లేకుండా చూడా లని,చిన్న చిన్న మరమ్మత్తుల పనులను తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నూతన గ్రంథాలయ భవనాన్ని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారం భిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రంథ పాలకుడు కంచర్ల శ్రీధర్ రెడ్డి, కస్తాల మధు పాల్గొ న్నారు

## ఉన్నత లక్ష్యాలతో చదివి రాణించాలి

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త :*
కళాశాలలో చదువుతున్న సీని యర్ విద్యార్థులు నూతనంగా చేరిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి రాణించాలని ప్రియదర్శిని విద్యాసంస్థల కర స్పాండెం ట్ డాక్టర్ పశ్య. శ్రీనివా స రెడ్డి అన్నారు. శనివారం పట్ట ణం లోని ప్రియదర్శిని జూనియ ర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సిహెచ్. బాల సైదులు ఆధ్వర్యం లో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్య క్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుందని దానిని అధ్యాపకు లు గుర్తించి ప్రోత్సహించాలన్నా రు. విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే శక్తులుగా మారా లన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పిల్లలమర్రి శ్రీనివా స్, కనకాంబ రకుమార్, జక్కుల రమేష్, లక్ష్మారెడ్డి లక్ష్ మణ్ రాజు, శిరీష, వీరబాబు, అమూల్య, పుష్పలత విద్యా ర్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన విద్య అందించాలి : కలెక్టర్

ఆలేరు ఆగస్టు 30 ప్రభాతవార్త

జిజిల్లాలో ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం ఆలేరు పట్టణంలో బాలికల ఎస్సీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి ప్రేయర్‌లో పాల్గొని, ఉపాధ్యాయుల హాజరు, విధులపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. అనంతరం కిచెన్‌ను పరిశీలించి పప్పులు, ధాన్యాలు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. పప్పుల నాణ్యత తక్కువగా ఉందని వెంటనే మార్చాలని ఆదేశించారు. తాజా కూరగాయలనే వాడాలని, పాడైనవి తీసివేయాలని సూచించారు.కిచెన్ షెడ్, డ్రైనేజీ సరిగా లేవని, ప్రహరీ గోడ కూలిపోయిందని గుర్తించిన కలెక్టర్ వెంటనే పంచాయతీరాజ్ ఈఈకి ఫోన్ చేసి మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలని, బుల్డోజర్ పెట్టి గడ్డి మొక్కలు తొలగించాలని సూచించారు.విద్యార్థులతో మాట్లాడుతూ... మీ లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలి. మీ సమస్యలను పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అన్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, జిల్లాకు పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటమ్మ, సివిల్ సప్లై అధికారి రోజారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ హనుమంతరావు...

యాదగిరిగుట్ట ఆగస్టు 30 ప్రభాతవా

య్యాదగిరిగుట్ట మండలం,మాసాయిపేట గ్రామంలో శనివారం జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మనిషికి సమాన హక్కులు,స్వేచ్ఛను అనుభవించేందుకు అవకాశం కల్పించే రోజే సివిల్స్ రైట్స్ డే అని అన్నారు గ్రామంలో జాతి, వర్ణ,మతం,లింగ భేదాలకతీతంగా అందరూ సమానులే అన్నారు.మానవ విలువలను గుర్తు చేసుకొని వివక్షరహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు.గ్రామంలో అందరూ పిల్లలు విద్య అభ్యసించే విధంగా చూడాలని గ్రామంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించినారు,అలాగే గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసే వారిని సన్మానించారు.గ్రామ ప్రజలు వారి సమస్యల గురించి కలెక్టర్ కు తెలపడం జరిగింది. గ్రామానికి వచ్చే కరెంటు లైన్ ఫీడర్ మార్చాలని,ఎస్సీ లకు ఇచ్చిన సీలింగ్ భూమి ని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసుకొని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వినతి పత్రాన్ని కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది.ఎస్సీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న మంచి నీళ్ల ట్యాంక్ తొలగించాలని కలెక్టర్ కు తెలిపారు.గ్రామంలో మురుగునీరు వ్యవస్థ సరిగా లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.తదుపరి మండల స్థాయి అధికారులు గ్రామ ప్రజలతో కలిసి సహ పంక్తి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బర్రెసుదర్శన్ జిల్లా ఎస్సి.ఎస్టి.డి వీ ఎం సి సభ్యులు మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు,తహశీల్దార్ పాల్గొన్నారు.



# పల్లెల్లో నివసించే ప్రజలకు ప్రత్యేక చికిత్స నిర్వహించాలి

## కలెక్టర్ హనుమంతరావు...

యాదగిరిగుట్ట ఆగస్టు 30 ప్రభాతవా

ప్తల్లెలో నివసించే ప్రజలకు వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన చికిత్సలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం రోజు యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో గల పల్లె దవాఖాన ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పల్లెలో నివసించే ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలని గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ,టీకాలు వేయడం జరుగుతుందా లేదా అని ఆరాతీశారు.గ్రామంలో పారిశుద్ధం పనులు సంబంధిత అధికారులు చేస్తున్నారా గ్రామాలలో మెడికల్ క్యాంపులు చేశారా ఏమైనా జ్వరాలు వచ్చాయా అని తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఈ ప్రథమ చికిత్స దవాఖానా పరిధిలో గత నెలలో ఎన్ని ఈ డి డి లు వచ్చాయని, ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ లు జరిగాయని తెలుసుకున్నారు. పిల్లలకి టీకాలు తేదీల ప్రకారం వేయాలన్నారు.అనంతరం గౌరాయపల్లి లో అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రము లో ఎంత మంది గర్భిణీలు స్త్రీలు,బాలింతలు,పిల్లలు ఉన్నారని అందరికీ మంచి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారా పిల్లలకు జాగ్రత్త గా చూసుకోవాలని,వాతావరణ మార్పుల వలన ఎవరికి అయిన జ్వరం,జలుబు లాంటివి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు....



# దేవస్థానంలో పదవీ విరమణ పొందిన వారిని కొనసాగించవద్దని వినతి

## దేవస్థానం డీఈఓ కు వినతి పత్రం అందించిన గుట్ట బిఆర్ఎస్ నేతలు...

యాదగిరిగుట్ట ఆగస్టు 30 ప్రభాతవా

ద్తేవస్థానంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులను తిరిగి కొనసాగించవద్దని కోరుతూ బిఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు పాపట్ల నరహరి ఆధ్వర్యంలో శనివారం యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన కార్యాలయంలో దేవస్థానం డిఇఓ దొర్భల భాస్కర్ శర్మకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానంలో ఇటీవల పదవీ విరమణ పొందిన కొందరు ఉద్యోగులను తిరిగి సర్వీసును కొనసాగిస్తున్నారని ఇది సరియైంది కాదని అన్నారు. దేవస్థానానికి నష్టం జరుగుతుందని ఉన్నత చదువులు చదువుకొని అన్ని అర్హతలు ఉన్న అనేక మంది నిరుద్యోగులు ఉన్నారని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో అలాంటి నిరుద్యోగులకు నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించాలని అన్నారు.అదేవిధంగా దేవస్థానంలో కింది స్థాయిలో పనిచేస్తున్న సీనియర్ ఉద్యోగులను వారి వారి అర్హతల మేరకు ప్రమోషన్లపై పై స్థాయికి తీసుకోవాలని అన్నారు.పదవీ విరమణ పొందిన వారిని తిరిగి కొనసాగించడం వల్ల కిందిస్థాయిలో పనిచేస్తూ అన్ని అర్హతలు ఉన్న వారికి సరైన అవకాశాలు రావని అన్నారు.వారికి నష్టం జరుగుతుందని ఇది సరైనది కాదని అన్నారు.పదవి విరమణ చేసిన వారిని వారి సర్వీస్ ను పొడిగిస్తూ తిరిగి కొనసాగిస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాడుతామని అన్నారు.ఈ సందర్భంగా డిఈఓ భాస్కర్ శర్మ తో మాట్లాడుతూ విషయం పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయాన్ని దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని భాస్కర్ శర్మ ను కోరారు.ఈ విషయాన్ని తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని బి ఆర్ ఎస్ నేతలకు దేవస్థానం డిఇఓ భాస్కర్ శర్మ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నేతలు దేవపూజ అశోక్, ముక్కెర్ల సతీష్ యాదవ్,పాండవుల భాస్కర్ గౌడ్,బండి వాసు, వాసం రమేష్,దండే బోయిన వీరేష్ యాదవ్, నర్సింగం పురుషోత్తం,కొన్యాల నర్సింహారెడ్డి,కంసాని స్వామి,పాండురాజు ఉప్పలయ్య,బండ రామస్వామి, భక్త కన్నప్ప, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు






# ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య...

ఆలేరు ఆగస్టు 30 ప్రభాతవా

ద్తేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై బీహార్ లో రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ లు అన్నారు. ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను నిరసన తెలుపుతూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ను బిజెపి మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు రైల్వే గేట్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే బీహార్ ఎన్నికల్లో బిజెపి గెలుస్తదని ఆక్రోషంతో అనుచిత వాక్యాలు చేశాడని మున్ముందు ఇలాంటి చర్యలకు పాల్పడితే బీజేపీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. దేశంలో ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేద మధ్యతరగతి కుటుంబాలు అభివృద్ధి చెందాయని అన్నారు. ప్రపంచ దేశాలకే పెద్దన్నంగా వ్యవహరిస్తున్న మోదీ నీ ప్రపంచ దేశాలే అత్యున్నత గౌరవ పురస్కారాలు అందిస్తుంటే ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం విమర్శిస్తురని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రక్షణ ,ఆర్థిక అభివృద్ధి మోదీ తోని సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికార్ కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్, పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు ఎలగల వెంకటేష్, సుంకరి సృజన్ కుమార్ గౌడ్, శేషత్వ అమరేందర్, సీనియర్ నాయకులు పసుపునురి వీరేశం ఎలగందుల సురేష్ సముద్రాల శ్రీనివాస్ బందెల సుభాష్ పూల హనుమంతు సుక్కరాజు బైరి మహేంద్ర గౌడ్ వడ్డేపల్లి కిషన్ గాజుల సారయ్య గుర్రం నరసింహులు దూడల అజయ్ మధు రవి తదితరులు పాల్గొన్నారు



# ప్రమోషన్ పై అర్చకులుగా వినయ్ కుమార చార్యులు నియామకం

యాదగిరిగుట్ట, ఆగస్టు 30 ప్రభాతవా

శ్రీ లక్ష్మీ ృనరసింహ స్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్టలో ప్రమోషన్ పై అర్చకులుగా వినయ్ కుమార చార్యులు నియమితులయ్యారు. పరిచారకుడిగా పనిచేస్తున్న ఆగమ ఆర్చక ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులు కావలసిన అర్హతలు సీనియారిటీ కలిగి ఉండడం తో, ఖాళీగా ఉన్న ఒక ఆర్చకుడి పోస్టుకు ఆయనను ప్రమోషన్ ద్వారా నియమించడానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాలు జారీ చేశారు.దేవాలయంలో మొత్తం 12 ఆర్చకుల పదవులు ఉన్నప్పటికీ,ఒకరు ఇప్పటికే ముఖ్య ఆర్చక పదవికి పదోన్నతి పొందారు.అందువల్ల మిగిలిన ఖాళీ పోస్టుకు డి. వినయ్ కుమార చార్యులను ఎంపిక చేశారు.ఈ నియామకం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, నిర్ణయించబడిన వేతన శ్రేణి రూ.24,280 - 72,850 లో అమల్లోకి వచ్చింది.



# యూరియా కోసం తహసీల్ కార్యాలయం ముందు రైతుల ధర్నా

*తుంగతుర్తి. ఆగష్టు 30. ప్రభాతవార్త:*

తుంగతుర్తి మండల కేంద్రంలో యూరియా దొరకక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహించిన రైతాంగం స్థానిక తహసిల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం సొసైటీ ఎరువుల దుకాణంలో యూరియా లేకపోవడంతో రైతులు మిగతా ఎరువుల దుకాణాలను తిరిగిన యూరియా బస్తాలు దొరకకపోవడం పట్ల ఆగ్రహించి స్థానిక స్థానిక తహసీల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .తాము వ్యవసాయ పనులు వదులుకొని యూరియా కోసం దుకాణాల చుట్టూ తిరగాల్సి వస్తుందని రైతులు అంటున్నారు .వరి పంటకు యూరియా వేసే అదను వచ్చిందని యూరియా వేస్తే పంట దిగుబడి వస్తుందని రైతులన్నారు. యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇకనైనా అధికారులు ప్రభుత్వం పట్టించుకోని



సకాలంలో యూరియా అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ దయానంద్ వచ్చేనెల మూడో తేదీ వరకు యూరియా అందుతుందని రైతులకు తెలపడంతో రైతులు ధర్నా విరమించారు .ఈ సందర్భంగా రైతుల ధర్నాకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య. బిజెపి నాయకులు గాజుల మహేందర్. సిపిఐ నాయకులు కోట రామస్వామి మద్దతు తెలిపారు.




# మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు

*సూర్యాపేట, ఆగష్టు 30, ప్రభాతవార్త:*

తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ తన కింది మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. అని ఒక మహిళా వ్యవసాయ విస్తరణాధికారితో అసభ్యంగా ప్రవర్తించినట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి రావడంతో, గురువారం రాత్రి 10 గంటల సమయంలో తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ తన కింద పని చేసే తుంగతుర్తి మండలానికి చెందిన ఒక వ్యవసాయ విస్తరణ అధికారిణి తో ఫోన్ లో అసభ్యంగా ప్రవర్తించినట్లు ఖచ్చితమైన ఆధారాలతో జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న జిల్లా కలెక్టర్ తక్షణమే తుంగతుర్తి మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై విచారణ నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని ఆయన జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు . జిల్లాలో మహిళా ఉద్యోగుల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ల జాబితా సవరణ కు గడువు పెంచాలి

*తుంగతుర్తి. ఆగష్టు 30. ప్రభాతవార్త:*

తుంగతుర్తి మండలంలోని ఏ గ్రామంలో చూసిన వార్డుల వారి ఓట్లను తప్పుల తడకగా విభజించారని ,అవన్నీ సరి చేయడానికి కనీసం 10రోజులైనా ఎన్నికల కమిషన్ గడువు పెంచాలని, తుంగతుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ లు అన్నారు . శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఒక వార్డులో నివాసమున్న ఓటరును నివాసం లేని వార్డులో చేర్చారని, భార్య పేరు ఒక వార్డులో, భర్త పేరు ఒక వార్డులో నమోదు చేశారని అన్నారు. ఉదాహరణ కు తుంగతుర్తి 14వ వార్డులో నివాసం ఉన్న కుటుంబాలను విడదీసి భర్త పేరు 14లో ఉంచి భార్య పేరు 9వ వార్డులో చేర్చారని, ఈ విధంగా మండలం లోని పలు గ్రామాలఓటర్ల జాబితాలో తప్పులు దొర్లినాయని అన్నారు. ఇంకా చనిపోయిన వారి పేర్లు ఉన్నాయని అక్కడక్కడా డబల్ పేర్లు నమోదు



అయినాయని,ఇవన్ని సమగ్రంగా సరిచేయాలంటే గడువు కనీసం 10రోజులైనా పెంచాలని అన్నారు. ప్రభుత్వం ఇన్నాళ్లు లేని తొందరలో ఇప్పుడు ఒక ప్రక్క 10జిల్లాల్లో అతి వృష్టి వల్ల ప్రాణ నష్టం ఆస్తి నష్టం.. పంటల నష్టం జరిగిప్రజలు ఇబ్బందుల్లో ఉంటేమరో పక్క వరి నాట్లు వేసుకొని యూరియా దొరక్క దుకానాలముందు పడి గాపులు పడుతుంటే పట్టించుకోకుండా.. ఆదర బాదరగా ఎన్నికలు జరపాలని చూడడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరియైంది కాదని తాత్కాలికంగా ఎన్నికలు వాయిదా వేసి ఓటర్ల జాబితా సవరణ కు గడువు పెంచాలని డిమాండ్ చేశారు.

# గుండెపూరిలో సివిల్ రెడ్ డే

*తిరుమలగిరి ఆగష్టు 30 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామములో శనివారం నాడు సివిల్ రెడ్ డే నిర్వహించడం ఈ కార్యక్రమానికి మండల డిప్యూటీ తాసిల్దార్ ఎస్.కె ఝూన్ మహమ్మద్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లు ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి ఫలాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సుజిత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బింజా మరియు గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

# తప్పుల తడకగా ఓటర్ల జాబితా

*పెన్ పహాడ్, ఆగష్టు 30 ( ప్రభాత వార్త )*

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితాలపై అభ్యంతరాలు స్వీకరణ కార్యక్రమంలో పార్టీ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు . పెన్ పహాడ్ లో ఇటీవల అధికారులు విడుదల చేసిన ఓటరు జాబితా తప్పుల తడాఖాగా మారింది. జాబితాలో మృతుల పేర్లు, డబుల్, బోగస్ ఓట్లు ఉన్నాయి. హైదరాబాద్ వివిధ సిటీలలో నివసించే వారి పేర్లు ఓటరు జాబితాలో ప్రత్యక్షమయ్యే అని, ఒక ఓటర్ ఫోటోనే నాలుగు ఓటర్ల వారికి అదే ఫోటో ఉండటంతో దీంతో ఓటర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరణించిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో అలాగే ఉంది. ఇదంతా అధికారుల నిరక్ష ్యమ్మేనని వివిధ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు . మరణించి ఏళ్లు గడుస్తున్నా ఓటర్ జాబితా నుంచి వారి పేర్లు అలాగే వస్తున్నాయి. ఓటర్ జాబితాలో ఎటువంటి తప్పులకు ఆస్కారం ఇవ్వద్దని ఎన్నికల సంఘం పదేపదే చెబుతున్నా అధికారులు ఏమాత్రం పట్టిం చుకోలేదని విమర్శలు వస్తున్నాయి.బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారు. జాబితాలో డబుల్ ఎంట్రీలు, నకిలీ, !!మతుల ఓట్లను గుర్తించి తొలగించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. తప్పులు అలాగే ఉండిపోయాయి. ప్రత్యేకంగా నియమించిన అధికారుల పర్యవేక్షణ బిఎల్ఓల పనితీరుపై పూర్తిగా విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక ఈ !!మతుల్లో ఉన్నవారు గతించి ఏళ్లు గడుస్తున్న వారి పేర్లను జాబితాలో నుంచి తొలగించేందుకు అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో.. అందుకు గల ఆంతర్యం ఏమిటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ రాములు, తహసిల్దార్ దారావత్ లాలు నాయక్, ఎంపీడీవో జానయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, పిఎసి చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి ,వివిధ పార్టీల నాయకులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ లిస్ట్ పై సమీక్ష సమావేశం

*.నాగారం ఆగష్టు 30 ప్రభాతవార్త*

ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయగలరని కోరుతూ శనివారం నాగారం మండల కేంద్రంలో నీ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి ఇ ఓ మండల స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు తమ ఓటు ను కాపాడుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఏమైనా తప్పిదాలు ఉన్నా చనిపోయిన వారి పేర్లు తొలగించకుండా ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామాల్లో నాయకులు పార్టీలకు అతీతంగా ముసాయిదా ఓటర్ లిస్ట్ సవరణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికిషోర్ శర్మ ఎంపీడీవో మారయ్య వివిధ పార్టీల నాయకులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

*సూర్యాపేట టౌన్, ఆగష్టు 30, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనె విజయ, ఖమ్మంపాటి లక్ష ్మమ్మలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో సుమారు 1200 మంది అమరులైనారని వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు కూడా కేసులకు భయపడకుండా ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమ సాధనలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారుల కు ఎన్నికల ముందు ఇచ్చిన 25 వేల రూపాయల పెన్షన్,250 గజాల ఇంటి స్థలం, నాలుగు గదుల ఇంటి నిర్మాణం, సాధారణ ప్రమాద భీమా, కార్పొరేట్ తరహాలో ఉచిత వైద్యం వంటి హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా



అస్సాం, ఒరిస్సా, రాష్ట్రాల తరహాలో 100 ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తక్షణమే హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జెఏసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పుట్టా సోవమ్మ, కార్యదర్శి నోముల ఉమా,పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, కార్యదర్శి కొమ్మాండ్లపల్లి సుజాత,పట్టణ కమిటీ సభ్యులు మాచర్ల రామలక్షి ్మ,సాయని సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

*సూర్యాపేట టౌన్, ఆగష్టు 30, ప్రభాతవార్త:*

పట్టణంలో మౌలిక సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాస్ సాయికుమార్ విమర్శించారు. శనివారం సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏడవ వార్డులో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు రోజురోజుకు పేరుకు పోతున్నాయి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. పట్టణంలోని ఉన్న భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఇవ్వాలన్నారు. రాజకీయాలకతీతంగా పట్టణ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సూర్యాపేట పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు పంచి పెట్టాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను విచ్చలవిడిగా తవ్వారని వాటిపై వెంటనే సిసి రోడ్లు నిర్మించాలన్నారు. శాస్త్రీయ పద్ధతులలో వార్డుల విభజన జరిపి మున్సిపాలిటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సిపిఎం శాఖ కార్యదర్శి రాచూరి జానకి రాములు, సహాయ కార్యదర్శి దున్న ప్రమోద్, నాయకులు రాచూరి భవాని, గోపాల్ రావు, చౌగాని లక్ష ్మయ్య, సోమ గాని బాలాజీ, కావలి శ్రీను, రాచూరి నర్సయ్య, లక్షీ ్మ తదితరులు



## గణపతి మండపాల వద్ద అన్నదానం

*చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శనివారం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్‌కుమార్-వాణి దంపతులు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా విప్లవ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని, గణపతి నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నదానం చేసే అవకాశం తనకు లభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాదగిరి, నాయకులు బత్తుల లక్ష్మయ్య-వరలక్ష్మీ, చింతకింది అంజయ్యగౌడ్, బత్తుల శ్రీశైలం, సుర్వి నర్సింహా, మెగుదాల రమేష్, బొంగు జంగయ్య, ఉస్కాగుల రమేష్, ఊడుగు శ్రీనివాస్,



మునుకుంట్ల సత్యనారాయణ, వర్కాల రవి, సందగళ్ల సతీష్, తోర్పునూరి లింగస్వామి, మామిడి శివకుమార్, చెవ్వగోని మహేష్, కల్లెం నాగరాజు తదితరులున్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకారణాల నిర్ధారణ శిబిరం



*చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త*

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అవకావాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించే ప్రతిభ వారిలో దాగి ఉందని ఎంఈఓ గురువారావు అన్నారు. సమగ్ర శిక్షా సంయుక్త నిర్వాహణలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని భవిత కేంద్రంలో చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని చౌటుప్పల్, నారాయణపురం, వలిగొండ, పోచంపల్లి, రామన్నపేట మండలాల పరిధిలోని దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలను ప్రేమతో చూసుకోవాలన్నారు. విద్యార్థుల సౌలభ్యం కోసం జిల్లా కేంద్రంలో నిర్వహించాల్సి ఆలింకో శిబిరాన్ని చౌటుప్పల్‌లో ఏర్పాటు చేసి 37 మంది దివ్యాంగులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సహిత విద్య కో-ఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం ఎంఇఓ శ్రీనివాస్, ప్రాధమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారయ్య, ఆలింకో వైద్య నిపుణులు స్వరాజ్ మహాపాత్ర, యోగేష్ ప్రతాప్ సింగ్, వైద్యాధికారి లింగా, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు భాస్కర్, నరేష్, సిహిత విద్యా బోధనకులు రామచంద్రు, రజని, సుధారాణి, జంగమ్మ, కమల, సుజాత తదితరులున్నారు.

## ఓటర్ల జాబితాపై అఖిలపక్ష సమావేశం

*చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సందీప్‌కుమార్ అధ్యక్షతన శనివారం సర్పంచు, వార్డు సభ్యులు, పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల జాబితాపై అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు అశోక్, బిఎస్‌పి మండల అధ్యక్షులు తరగం సుభాష్, ఎంపిఓ అంజిరెడ్డి, మండల పరిషత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

*బీబీనగర్ ఆగస్టు 30*

కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తాలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్ పర్యటనలో భాగంగా చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావని వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడిన తీరును పూర్తిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఒక ఉన్నత స్థానంలో ఉన్న నాయకుడు ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదని అన్నారు.బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు బానోతు భాల్య నాయక్, జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు బిట్ల రవి, ఆకుల అఖిల్, మోటె కుమార్, నకీర్తి శ్రీకాంత్, కృష్ణ, బిక్షపతి, మంగళపల్లి గోపాల్, దుర్గాప్రసాద్, బర్మావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం మరొకరికి దృష్టి దానం



*బీబీనగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

నేత్ర దానం చేయడం వల్ల మరొకరికి దృష్టి దానం చేసినట్లు అవుతుందని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో నేత్రదానపక్షోత్సవలను శనివారం ఎయిమ్స్ డైరెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు నేత్రదానం గురించి అవగాహన కల్పించారు. కార్నియల్ దానాల అత్యవసర అవసరాన్ని వివరించారు. దేశంలో ఏటా లక్ష కార్నియల్ మార్పిడి అవసరమవుతుందని, సంవత్సరానికి దాదాపు 25 వేలు మాత్రమే కార్నియల్ అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధారాం ఎస్ జాతి మాట్లాడుతూ ఒకే వ్యక్తి ఇద్దరు వ్యక్తులకు దృష్టిని ఇవ్వగలరని తెలిపారు. అధ్యాపకులు డాక్టర్ సివ మృదుల, డాక్టర్ కళ్యాణి నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ హరి కుమార్, డాక్టర్ రాఘవేంద్రరావు విద్యార్థులకు సిబ్బందికి సమాజంలో అవగాహన పెంచేలా ప్రేరేపించారు. ఈ కార్యక్రమం ద్వారా కళ్ళు దానం చేయడం అంటే దృష్టి దానం చేయడం అనే సందేశాన్ని అందజేసింది. అవగాహన కార్యక్రమం తో పాటు రంగోలి పోటీలు, పోస్టర్ పోటీలను, కరపత్రాల పంపిణీ ద్వారా నేత్రదాన అవగాహన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, డాక్టర్ నితిన్ అశోక్ జాన్ డీన్, డాక్టర్ బిపిన్ పి. వర్గీస్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మిన్), ఆర్థోపెడిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, ఆప్తాల్మాలజీ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధరామ్ ఎస్. జాతి, అధ్యాపకులు, వైద్య నర్సింగ్ విద్యార్థులు, నర్సింగ్ అధికారులు, ఎయిమ్స్ సిబ్బంది,రోగి సహాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

*రామన్నపేట ఆగస్టు 30 ప్రభాతవార్తామన్నపేట*

మండల వ్యాప్తంగా అపరిష్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించి ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల పోరు యాత్ర పేరుతో గ్రామాల్లో సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ఆందోళన చేపట్టగా శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా ప్రజలతో సమీకరణ చేసి మహా ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ పాలకుల చిన్న చూపుకు, ప్రభుత్వ అధికార యంత్రాంగం నిరక్ష్యాన్లికి రామన్నపేట నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత కొంత కాలం నుండి దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పేరుకుపోయినా ఏ ఒక్కటి పరిష్కారం చేయడం లేదని, గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పెడ చెవిన పెట్టడం సరికాదని అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రధాన రోడ్లు ధ్వంసమై అస్తవ్యస్తంగా మారి ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అన్నారు. ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని హామీ తప్ప అమలయింది లేదన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ప్రచార ఆర్భాటంగా మిగిలిపోయింది తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు.




## పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*పెన్ పహాడ్, ఆగస్టు 30 ( ప్రభాత వార్త)*

పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగాల, ధూపహాడ్, న్యూ బంజారా హిల్స్, జల్మాల్ కుంట తండా, గూడెపుకుంటా గ్రామపంచాయతీలో శనివారం ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి, పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పలువురి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదవారి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతుందని, మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ప్రభుత్వ సాయాన్ని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశయ్య, ధూపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, లింగాల గ్రామ శాఖ అధ్యక్షులు జూకూరి గాంధీ, దాచేపల్లి భరత్, గార్లపాటి స్వర్ణ, నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భూక్య శివ నాయక్ వివిధ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉద్యోగిని వేధింపుల కేసులో మండల వ్యవసాయ అధికారి సస్పెండ్

*నూతనకల్... ఆగస్టు 30 ప్రభాత వార్త....*

మహిళా ఉద్యోగిని పట్ల సభ్యంగా ప్రవర్తిస్తూ శారీరకంగా వేధిస్తున్న నూతనకల్ మండల వ్యవసాయ అధికారి మురళి బాబును శనివారం సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ సస్పెండ్ చేసినట్లు తుంగతుర్తి ఏ డి ఏ రమేష్ తెలిపారు దర్శన పల్లి వ్యవసాయ విస్తరణ అధికారిని మోనికను గురువారం రాత్రి ఫోన్ లో అసభ్యంగా మాట్లాడమే కాకుండా శారీరకంగా వేధిస్తున్న ఏవో ను కూడా సస్పెండ్ చేసినట్లు మహిళా ఉద్యోగిని శారీరకంగా వేధిస్తున్న నువ్వు తనకల్ ఎస్సై ప్రవీణ్ కుమార్ సస్పెండ్ కు గురైన ఉదంతాం మరొక ముందే మరో మండల అధికారి ఉద్యోగుల పట్ల వేధింపులకు గురి చేయడం సస్పెండ్ కావడం శోచనీయం మహిళ ఉద్యోగులకు రక్షణ లేకుండా కీచక పర్వం కొనసాగిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

## ఓటర్ల లిస్టులో వార్డుల విభజన శాస్త్రీయంగా లేదని ఎంపిడిఓకు వినతి

*చౌటుప్పల్, ఆగస్టు 30 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఓటర్ల జాబితా వార్డుల వారీగా విభజన శాస్త్రీయంగా జరుగలేదంటూ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఎంపిడిఓ సందీప్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పద్దతి ప్రకారం వార్డుల విభజన చేశారో తెలపాలన్నారు. ఈ విషయంపై మరోసారి పున విశ్లేషించి జాబితాను రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అల్మాసిపేట కృష్ణ, ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, టిఆర్ఎస్‌వై పట్టణ అధ్యక్షులు టి.నర్సింహాగౌడ్, ఆరుట్ల లింగస్వామి తదితరులున్నారు.

## బైండోవర్ నిబంధనలకు కట్టుబడి ఉండాలి

సూర్యాపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:

నిందితులకు చట్టపరిధిలో నడుచుకోవాలని అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ నరసింహ, పాత నేరస్తులకుపాత నేరస్తులకు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులకు, గంజాయి కేసులో ఉన్న నిందితులకు చట్టపరిధిలో నడుచుకోవాలని అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ గారు.సూర్యాపేట సబ్ డివిజనల్ పరిధిలో పోలీస్ స్టేషన్ ల నందు నమోదు కాబడిన పాత నేరస్తులకు, హిస్టరీ షీట్స్ కలిగిన వ్యక్తులకు, గంజాయి కేసుల్లో ఉన్న నిందితులకు ఈరోజు సూర్యాపేట పట్టణంలో రవి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు సూర్యాపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు చట్టాల గురించి, వ్యక్తిగత ప్రవర్తనల గురించి, ప్రవర్తనలో మార్పుల గురించి, చట్ట పరిధిలో నడుచుకోవడం మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించారు. అలవాటుగా సమస్యలు సృష్టించే వారిని, నేరాలకు పాల్పడే వారిని, గంజాయి రవాణా వినియోగం చేసే వారిని హెచ్చరించారు. అలవాటుగా అదే రకమైన నేరానికి పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఇలాంటి వ్యక్తులను ముందస్తుగా కౌన్సెలింగ్ నిర్వహిస్తాము, బైండోవర్ చేయడం జరుగుతున్నది, బైండోవర్ అనేది మళ్లీ నేరానికి పాల్పడను అని ఇచ్చే హామీ, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటివారిని పూచి నగదును జమ చేయిస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో పట్టణాల్లో శాంతియుత వాతావరణం కోసం పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని ఎవరైనా వ్యక్తులు ఇతరులను ఇబ్బందులకు గురి చేయడం సమస్యలు సృష్టించడం సమస్యలు సృష్టించే వారిని ప్రోత్సహించడం సహకరించడం లాంటివి చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లో నందు ఒకసారి నేర ప్రవర్తన కలిగిన వ్యక్తిగా నమోదు చేయబడితే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతాయని గుర్తు చేశారు. గంజాయి మత్తులో భవిష్యత్తును కోల్పోతున్న యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని గుర్తు చేశారు. గంజాయి మాదకద్రవ్యాల వల్ల యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని యువత ఇలాంటి వాటి నుండి దూరంగా ఉండాలని ఎస్పి గారు కోరారు. చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తిగా పోలీస్ స్టేషన్ నందు రికార్డులో నమోదైన వ్యక్తి 10 సంవత్సరాల కాలంలో ఎలాంటి నేరానికి పాల్పడకుండా ఉన్నట్లయితే అలాంటి వ్యక్తుల యొక్క పేర్లను తొలగించడానికి పోలీస్ శాఖ ప్రయత్నం చేస్తుందని హామీ ఇచ్చారు. ఒక వ్యక్తిని మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేయడం అనేది నేరమని తెలిపారు, సంప్రదాయమైన ఉత్సవాలను ప్రజలందరూ మతాలకతీతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని ఎక్కడ కూడా ఇతరులను ఇబ్బందులకు గురి చేయకుండా సంతోషకరంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. చట్టాలపై ప్రతి పౌరుడు కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు మాదకద్రవ్యాలు చాలా తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని వీటి అనర్థాల గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ రికార్డ్స్ నందు నమోదైన పాత నేరస్తులపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. నందు సూర్యాపేట డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్లో నందు పాత నేరస్తులుగా ఉన్న గంజాయి రవాణా వినియోగం కేసులో ఉన్న సుమారు 200 మంది హాజరయ్యారు.

## ఓటర్ లిస్ట్ పై అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి ఆగస్టు 30 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామపంచాయతీ ప్రముఖులు అఖిలపక్ష మరియు వివిధ పార్టీల నాయకులతో శనివారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు మండలంలోని వివిధ రాజకీయ నాయకులతో ఏర్పాటుచేసిన ఓటర్ లిస్ట్ పై ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే ఈనెల రెండవ వరకు తారీకు నీ దగ్గరలో ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శి గాని మరియు ఎంపీడీవో కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ తుంగతుర్తి ఏడిఏ రమేష్. మండల తాసిల్దార్ హరిప్రసాద్. ఎంపీడీవో లాజర్ ఎంపీ ఓ భీమ్ సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ రఘునందన్ రెడ్డి వివిధ గ్రామపంచాయతీ మాజీ సర్పంచులు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదానం

తిరుమలగిరి ఆగస్టు 30 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శనివారం నాడు గణేష్ నవరాత్రుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దాదాపు 1500 భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ రఘునందన్ రెడ్డి దుంపల కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు రాపాక సోమేశ్ గబట సంతోష్ బుక్క శ్రీనివాస్ గజ్జి ఉపేందర్ పస్పర్తి సత్యనారాయణ సామాఆంజనేయులు తాడిశెట్టి రమేష్ దార వెంకన్న శరీరాల సుధాకర్ నిర్వాహకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు గండూరి షాపింగ్ మాల్ ను ఆదరించాలి

### పట్టు చీరల విభాగాన్ని ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్

సూర్యపేట టౌన్, ఆగస్ట్ 30, ప్రభాతవార్త



:పట్టణంలోని గత రెండు దశాబ్దాల నుంచి ప్రజాసేవలో ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు ఉత్సవాలు నిర్వహిస్తున్న గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఎంజి రోడ్డు రిలయన్స్ ట్రెండ్స్ పక్కన ఏర్పాటు చేసిన గండూరి షాపింగ్ మాల్ ని పట్టణ ప్రజలు ఆదరించాలని మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం నాడు సూర్యాపేట ఎంజీ రోడ్డు లోని రిలయన్స్ ట్రెండ్స్ పక్కనగల గండూరి షాపింగ్ మాల్ లో పట్టు చీరల విభాగాన్ని బడుగుల లింగయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనను షాపింగ్ మాల్ యజమాని పట్టణం క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి క్రప్రాకర్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో గత 20 సంవత్సరాల నుండి వస్త్ర వ్యాపారంగంలో అనుభవం కలిగిన గండూరి కృపాకర్ నూతనంగా గండూరి షాపింగ్ మాల్ ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గండూరి పావని కృపాకర్ దంపతులు సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ నందు 45వ వార్డులో కౌన్సిలర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ వారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించడానికి సహాయం చేస్తున్నారని అన్నారు. గండూరి కృపాకర్ అత్యాధునిక షాపింగ్ మాల్ ని నేటి యువతకు మహిళలకు పిల్లలకు అందరికీ నచ్చే విధంగా లేటెస్ట్ మోడల్స్ తో షాపింగ్ మాల్ ఓపెన్ చేశారని, మన స్థానిక వ్యాపారులను ఆదరించి వారికి మనం అండగా నిలబడాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారు రాజా, షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు

## కట్టెల కామేశ్వరమ్మ చిత్రపటానికి నివాళులు

పెన్ పహాడ్, ఆగస్టు 30( ప్రభాత వార్త)

కట్టెల కామేశ్వరమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధనియాకుల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన నవ తెలంగాణ విలేకరి కట్టెల విజయ్ కుమార్ మాతృమూర్తి కట్టెల కామేశ్వరమ్మ(75) అనారోగ్యంతో గురువారం మృతి చెందగా శనివారం మండల పత్రిక విలేకరులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బొల్లిగొండ వీరస్వామి, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శి షేక్ సయ్యద్, పాలకూర రవి, మచ్చ మహేష్, కత్తి ఉపేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటీపి ప్లాంట్ కి అనుమతి ఇవ్వవద్దు

.నాగారం ఆగస్టు 30

మండల పరిధిలోని ఈటూరు ఆవాస గ్రామం ప్రగతి నగర్ లో రఘురామ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం ఏర్పాటు చేసే ఈ టీ పీ ప్లాంట్ కి అనుమతి ఇవ్వవద్దని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టి పి ప్లాంట్ నిర్మాణం సర్వే నంబర్ 127 128 138 భూమి లో ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని అక్కడ ప్లాంట్ నిర్మాణం వలన వ్యర్థ నీరు నిల్వ ఉండి గ్రామంలోకి దుర్గంధం వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీస్ నుండి వచ్చే వ్యర్థ నీటి దుర్గంధం వలన శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నామని వాపోయారు. ప్లాంట్ నిర్మాణం కొరకు ఇండస్ట్రీస్ వెనకాలే తగినంత స్థలం ఉన్నప్పటికీ నివాస ప్రాంతాల ప్రక్కన ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటనీ ప్రశ్నించారు. వ్యర్థ నీరు పంట పొలాలకు వదలడం వలన భూసారం దెబ్బతిని పంటలు పండక భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా రఘురాం ఇండస్ట్రీస్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈటీపీ ప్లాంట్ అనుమతిని నిలిపివేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధుని సన్నిధి లో వినాయక మండపం దగ్గర అన్నద్నాన

జాజిరెడ్డిగ్బూడెం ఆగష్టు 30: ప్రభాత వార్త

అర్వపల్లిలో సాయిబాబా సన్నిధిలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు భైరబోయిన మహారాజ్ ముదిరాజ్ దంపతులు ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజి జడ్. పి. టి. సి. కోరపిడత అవిలయ్య, మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దాసరి సోమయ్య, కోమారి నాగరాజు, నిరంజన్ మరియు భక్తులు పాల్గొని అన్నదానం స్వీకరించి దాతలను ఆశీర్వాదించారు.

## ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష నాయకులతో సమీక్ష

సమావేశం . నూతనకల్.. ఆగస్టు 30 ప్రభాత వార్త

ముసాయిదా ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష నాయకులతో అభ్యంతరాలు ఉంటే తెలియజేయగలరని ఎంపీడీవో సునీత అన్నారు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ బాలు విచ్చేసి మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు తమ ఓటు ను కాపాడుకోవాలని సూచించారు. ఓటర్ లిస్టులో ఏమైనా తప్పిదాలు ఉన్నా చనిపోయిన వారి పేర్లు తొలగించకుండా ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామాల్లో నాయకులు పార్టీలకు అతీతంగా ముసాయిదా ఓటర్ లిస్ట్ సవరణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రావు వివిధ పార్టీల నాయకులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నేతలతో అఖిలపక్ష సమావేశం

మోతె, ఆగస్టు 30 ప్రభాతవార్త..

ముసాయిరా ఓటర్ లిస్ట్ అభ్యంతరాలపై శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను అధికారులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సీతారాం నాయక్, తహసిల్దారు వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు నాయకుల సూచనలు స్వీకరించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్‌తో పాటు పలువురు నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా

సూర్యాపేట టౌన్, ఆగస్టు 30, ప్రభాతవార్త:



గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా అన్నారు. జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన గణేశుడు విగ్రహ వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల మతాలకతీతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలతోపాటు నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక అలంకరణను ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మార్గదర్శి యూత్ గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల మధు గౌడ్, అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్, గోపగాని గిరి,కె,సూరయ్య, నేరెళ్ల నరేష్ మిథున్, ఎతిన్, రామినేని శ్రీనివాస్, కారింగుల వేణు, రాజేష్,పోలగాని ఉపేందర్, గుణగంటి మధు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

..మోతె ఆగస్టు 30 ప్రభాత వార్త..



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సమగ్ర శిక్ష నిధులు నుండి 8 లక్షల వ్యయంతో ప్రత్యేక అవసరాల గల పిల్లల కోసం నిర్మిస్తున్న నూతన భవనానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, ఈ డబ్ల్యు ఐ డి సి ఏ ఈ ఓబులేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పులి ఈదయ్య గౌడ్, మామిడి వెంకటేశ్వర్లు గౌడ్, గుండ్ల లక్ష్మారెడ్డి, చెరుకుపల్లి యల్లయ్య, దోసపాటి చిరంజీవి, గడ్డం రామిరెడ్డి, సామరామిరెడ్డి, బోడ్డు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# వంతెన నిర్మించరాయే.. అవస్థలు తొలగవాయే

వంతెన నిర్మించరాయే.. అవస్థలు తొలగవాయే
ఎన్నో ఏళ్లుగా సమస్య పట్టించుకోని అధికారులు

*మోతె ఆగస్టు 30 ప్రభాత వార్త..*





ఏటా భారీ వర్షాలు కురిస్తే గండ్ల చెరువు అలుగు పడి మండలంలోని విభలాపురంమామిళ్లగూడెం గ్రామాలకు వరద తగ్గేవరకు పూర్తిస్థాయిలో రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఏళ్లుగా ఈ సమస్య తలెత్తుతున్నా అధికారుల్లో చలనం రావట్లేదు. తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజల దుస్థితి వారికి ఏమాత్రం పట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకులు దృష్టి సారించి ఇప్పటికైనా హై లెవెల్ వంతెనను నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.సమస్య పట్టదు.. కష్టాలు తీరవువిభలాపురంమామిల్లగూడెం గ్రామాలను కలుపుతూ ఉన్న లో లెవెల్ వంతెన తక్కువ ఎత్తులో ఉండటంతో భారీ వర్షం పడిందంటే ప్రజలకు కష్టాలు మొదలైనట్లే. వంతెన పైనుంచి నీరు ఉప్పొంగిపోతే రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతాయి. ఫలితంగా విద్యార్థులు, రైతులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు, వృద్ధుల పరిస్థితి అయితే వర్ణనాతీతం. ప్రసవ వేదనలో ఉన్న మహిళలను ఆసుపత్రికి తరలించాలంటే చుట్టూ 14 కిలోమీటర్ల దూరం తిరిగి వెళ్లాల్సి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏటా మా పరిస్థితి ఇలాగే ఉంటుందని, ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారి గుండా రాంపురంతండా, నాగయ్యగూడెం, కరక్కాయలగూడెం, ఉర్లుగొండ, సర్వారం, నరసింహాపురం, తుమ్మగూడెం, నేరడవాయి, గోపతండ తదితర గ్రామాల వాహనదారులు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. మళ్లీ వరద తగ్గే వరకు చుట్టూ తిరిగి వెళ్ళాల్సి రావడం వల్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటి నుంచో హై లెవెల్ వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నా, వినతిపత్రాలు బుట్టదాఖలవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల అవసరాలు, సమస్యలను దృష్టిలో పెట్టుకుని వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మా బాధలు చెప్పలేనివి .. ..రాంరెడ్డి..రైతు, విభాలపురంఏటా మా బాధలు చెప్పలేనివి. వర్షం పడిందంటే వంతెన పైనుంచి నీరు ప్రవహిస్తూ రాకపోకలు స్తంభిస్తాయి. పశువులను తోలుకెల్లాలన్నా, పొలాల వద్దకు ఎరువులు తీసుకెళ్లాలన్నా, కూలీలను తరలించాలన్న పాట్లు పడుతున్నాం. ఏళ్లుగా గోస అనుభవిస్తున్నాం. అయినా ఇటు అధికారులు.. అటు పాలకులకు చీమకుట్టినట్టు కూడా లేదు. అధికారులు ఇదిగో అదిగో అంటున్నారు తప్ప నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. ఇప్పటికైనా , అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి. ఈ వంతెన విషయమై పంచాయతీరాజ్ ఏఈ రంగారావు ను వివరణ కోరగా.. గతంలో మూడు కోట్లతో నిధులు మంజూరయ్యాయని, కానీ వంతెనకు ఎక్కువ నిధులు అవసరమని తెలిపారు. అందుకోసం ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రతిపాదనలతో సరిపెట్టకుండా, వంతెన నిర్మాణం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలకు సురక్షితమైన వాతావరణ కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు



*భువనగిరి ,ఆగస్టు 30 ప్రభాతవార్త:*

పని ప్రదేశంలో మహిళలకు సురక్షి తమైన వాతావరణ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావుఅన్నారు .శనివారం ఆయనయాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ మెంబర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ. సిబ్బంది,ఆశా కార్యకర్తలకుఆక్షన్ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం అధ్యక్షత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరికి పని చేసే ప్రదేశాలలో రక్షణ కోసం,అభివృద్ధి సాధికారత కోసం అనేక చట్టాలు ఉన్నాయని, చట్టాల గురించి పూర్తి అవగాహన ప్రతి మహిళకు అవసరమన్నారు.పని ప్రదేశంలో మహిళలకుసురక్షి తమైన వాతావరణంక ల్పించాలని,చట్టాలు ప్రజా ప్రయోజనార్థం ఉంటాయని వాటిని దుర్వినియోగం చేయరాదన్నారు..మహిళలందరికి పని ప్రదేశంలో సురక్షి తమైన వాతావరణాన్ని కల్పించాలని, మహిళలు, పిల్లలు, కార్మికులు ప్రజలందరి ప్రయోజనార్ధమే ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయని, అంతటి గొప్ప చట్టాలు మనకు ఉన్నాయని వాటిని , సద్వినియోగం చేసుకోవాలే తప్ప దుర్వినియోగం చేయరాదని అన్నారు.ఆశా వర్కర్లు గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని , ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్య సేవలు పొందేలా చూడాలన్నారు.జిల్లాలలో ఆపరేషన్లు లేకుండా నార్మల్ డెలివరీలు అయ్యేలా చూడాలని ,ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నుండి మొదలు జిల్లా కేంద్ర ఆసుపత్రి వరకు అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జిల్లా సంక్షేమాధికారి నర్సింహారావు మాట్లాడుతూ పని ప్రదేశంలో లైంగిక వేధింపులు లేకుండా చూడాలని ,ఇందుకోసం అంతర్గత స్థానిక కమిటీలు160 కి పైగా పూర్తి చేశామని.కమిటీల బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమంలో జిల్లా డీ ఎం ఎండ్ ఎచ్ ఓ డాక్టర్ మనోహర్, డిప్యూటీ డీఎం ఎండ్ ఎచ్ ఓ యశోద,ఆశా కో ఆర్డినేటర్ వీణ. ఆక్షన్ఎయిడ్ కమ్యూనిటీ ట్రైనర్, సిడిపిఓ లు శైలజ, జ్యోస్నా, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ ప్రమీల, డీ ఎల్ ఎస్ ఏ అద్వకేట్ రాజశేఖర్ ప్రసంగించగా ఆక్షన్ ఎయిడ్ ప్రతినిధులు రమేష్, భూమిక, మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటి సభ్యులు యశోద, హర్ష, సఖి సెంటర్ ప్రతినిధులు , వివిధ శాఖల అంతర్గత కమిటీ సభ్యులు పిలుపు జనార్ధన్ సామాజిక సంఘాల నాయకులు ఇటుకల దేవేందర్, రమేష్ కోటి, అందే సాయి పాల్గొన్నారు.

# మత్తడి దూకుతున్న బీబీనగర్ పెద్ద చెరువు

*బీబీనగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గత కొద్దిరోజులుగా కురిసిన వారి వర్షాలతో బీబీనగర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు జలకల సంతరించుకొని మత్తడి దూకుతున్నది. మండల పరిధిలోని పలు చెరువులు ఇప్పటికే అలుగులు పోస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఎగువన ఉన్న చెరువులన్నీ అలుగులు పోయడంతో బీబీనగర్ పెద్ద చెరువుకు పెద్ద ఎత్తున నీరు చేరడంతో నిండుకుండలా మారి అలుగులు పోయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుండి పెద్ద ఎత్తున పిల్లలు వారి కుటుంబ సభ్యులతో కలిసి చెరువు వద్దకు చేరుకొని సెల్ఫీలు దిగుతూ ఉత్సాహభరితంగా గడుపుతున్నారు. బీబీనగర్ పెద్ద చెరువు అలుగుపయడంతో మత్స్య పారిశ్రామిక సంఘం ప్రత్యేక పూజ నిర్వహించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పెద్ద చెరువులో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లను అధికారులు ముమ్మరం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు పలు సూచనలు సూచించారు. చిన్నపిల్లలను కుటుంబ సభ్యులు లేకుండా చెరువు వద్దకు పంపించకూడదని కోరుతున్నారు.



# యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావుకు వీడ్కోలు

కొత్తగా శిల్పారామం అధికారిగా నియామకం

*భువనగిరి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్గా సేవలందిస్తున్న యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) వెంకట్రావు ఈరోజుతో పదవీ విరమణ పొందారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి, ఆధునీకరణకు వెంకట్రావు విశేష కృషి చేశారు. ముఖ్యంగా యాదాద్రి రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ను వేగవంతం చేయడంలో ఆయన పాత్ర కీలకమైంది. ఆలయ విస్తరణ పనులు, రహదారి సదుపాయాలు, వసతి గృహాలు, అన్నదాన భవనం, క్యూలైన్ సముదాయాల నిర్మాణం వంటి పలు పనులు ఆయన కాలంలో పూర్తి స్థాయిలో ముందుకు సాగాయి.సేవలో విశేషాలు..భక్తుల కోసం సౌకర్యవంతమైన దర్శన వ్యవస్థను అమలు చేశారు.ప్రత్యేక దివ్యదర్శన, ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను మెరుగుపరచి పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చారు.పండుగల సమయంలో లక్షలాది భక్తుల రాకపోకలను సమన్వయం చేశారు.ఆలయ ఆదాయ వనరుల పెంపు, ఆస్తుల సంరక్షణలో ప్రత్యేక దృష్టి పెట్టారు.సిబ్బంది సమస్యలను పరిష్కరించి, వారినిసమన్వయంచేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించారు.కొత్త బాధ్యతలు..రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం వెంకట్రావును యాదగిరిగుట్ట ఆలయ ఈవోగా కొనసాగిస్తూ, అదనంగా శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ అధికారిగా నియమించింది. ఈ నియామకంతో ఆయనకు హస్తకళల ప్రోత్సాహం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో కూడా కీలక బాధ్యతలు నిర్వహించనున్నారు. ఆలయాన్ని మహాక్షేత్రంగా తీర్చిదిద్దడంలో వెంకట్రావు చేసిన కృషి చిరస్మరణీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# వాహనాలు తనిఖీ

*అడ్డగూడూరు, ఆగస్టు 30 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో వాహనాలను సీఐ వెంకటేశ్వరావు, ఎస్సై వెంకట్ రెడ్డి లు శనివారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. వాహనాలు నడిపేవారు ఆర్సీలు, లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 30 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అంబేద్కర్ అభయహస్తం (దళిత బంధు) స్కీమును 12 లక్షలగా నిర్ణయించి ఇస్తామన్న వాగ్దానాన్ని, దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండమడుగు నర్సింహ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు ఇస్తున్న దళిత బంధు పథకాన్ని అదనంగా పెంచి కొనసాగిస్తామన్న వాగ్దానం నీటి మూటగా మిగిలిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో దళిత బంధు పేరు మార్చి అంబేద్కర్ అభయస్తం పేరుతో 12 లక్షలు ఇస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం నుండి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలయ్యే స్కీములను పూర్తిగా రద్దు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ విడుదల చేసి దళితుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో దళితుల పైన జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు అరికట్టాలని కోరారు. రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం రక్షణ చట్టం తేవాలనిడిమాండ్ చేశారు. వాగ్దానాల అమలుకు రానున్న కాలంలో పోరాటానులను కొనసాగిస్తామని అందుకు దళితులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్ ,గ్యార అశోక్, వడ్డేపల్లి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, కంజర్ల అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎటెల్లి నర్సింహా, కోట కిష్టయ్య, జంగంపల్లి, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు,

## ఓటర్ జాబితాలోని అవకతవకలను సరిచేయాలని వినతి



*రామన్నపేట, ఆగస్టు 30ప్రభాతవార్త:*

పలు గ్రామాలలో ఓటరు జాబితాలో అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయాలని కోరుతూ శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ పలు గ్రామాల్లో నుండి బయట నివాసం ఉంటున్న వారికి గ్రామాలలో ఓటు హక్కు కల్పించినట్లు, అలాగే వార్డులో ఉన్నటువంటి ఓటర్లను మరో వార్డుకు బదిలీ చేయడం ఒకే కుటుంబంలోని ఓటర్లను పలు వార్డులలో తరలించడం జరిగిందని తెలిపారు. ఆరేడు సంవత్సరాల నుండి వివాహమైన వారికి గ్రామాలలో ఓటు హక్కు ఉండడం, వారి అత్తగారింటి వద్ద ఓటు హక్కు ఉండడం ఒక్కొక్క ఓటర్కు రెండు మూడు ఓట్లు ఉండడం అర్హులైన వారికి ఓటు హక్కు లేకపోవడం ఇలా చాలా గ్రామాలలో ఓటర్ జాబితా సక్రమంగా లేదన్నారు. కావున ఓటర్ జాబితాను సవరించి అనర్హులను జాబితాలో నుంచి తొలగించి అర్హులైన అందరికీ ఓటు హక్కు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, సిరిపురం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు కోనూరు ముత్తయ్య, ఆవుల శ్రీధర్ ,నాయకులు పులి పలుపుల వీరస్వామి, ఎడ్ల రామచంద్రారెడ్డి, గడ్డం యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

*రామన్నపేట ఆగస్టు 30 ప్రభాతవార్తామన్నపేట*




మండల వ్యాప్తంగా అపరిస్కృతంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించి ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో ఇటీవల పోరు యాత్ర పేరుతో గ్రామాల్లో సర్వే నిర్వహించి గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు ఆందోళన చేపట్టగా శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా ప్రజలతో సమీకరణ చేసి మహా ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రం అందించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ పాలకుల చిన్న చూపుకు, ప్రభుత్వ అధికార యంత్రాంగం నిరక్ష్యాన్లికి రామన్నపేట నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత కొంత కాలం నుండి దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పేరుకుపోయినా ఏ ఒక్కటి పరిష్కారం చేయడం లేదని, గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా పాలకులు పెడ చెవిన పెట్టడం సరికాదని అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రధాన రోడ్లు ధ్వంసమై అస్తవ్యస్తంగా మారి ప్రయాణాలు నరక కూపంగా మారుతున్నాయని అన్నారు. ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని హామీ తప్ప అమలయింది లేదన్నారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ ప్రచార ఆర్భాటంగా మిగిలిపోయింది తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. మండలంలో ఏ ఒక్క గ్రామానికి బస్సు సౌకర్యం లేదని బస్సులో రాక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి నూతన పెన్షన్ అందలేదని, అనేకమంది పెన్షన్ అందక ఎదురుచూస్తున్నారని, అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని, వెంటనే వారిని గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంట సంరక్షణ పై అవగాహన కల్పించాలని అన్నారు. రామన్నపేట ను నియోజకవర్గంగా పునర్నిర్మించాలని, డివిజనల్ స్థాయి ప్రభుత్వ ఆఫీసులు తరలిపోకుండా చూడాలని అన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా దరఖాస్తులు తీసుకోవడం పక్కకు పెట్టడమే అవుతుంది తప్ప పరిష్కారానికి అధికార యంత్రాంగం చొరవ చూపడం లేదని, ప్రజా సమస్యల పట్ల నిరక్ష ్యంగా వివరిస్తున్న అధికారుల తీరు సరైన కాదని వెంటనే ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజల్ని సమీకరించి మండల కేంద్రంలో మరో మహా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, ఎండి రషీద్, వేముల సైదులు, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నగేష్, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాక శివకుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్,గోగు లింగస్వామి, కూనూరు మల్లేశం, గంగాదేవి మల్లేశం, పావిరాల మత్స్యగిరి, కొమ్ము అంజమ్మ, జోగుల ధనలక్షి ్మ, గంటపాక శ్రీకృష్ణ, పాశం రాంరెడ్డి, ఆముద ఆంజనేయులు, గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం తక్షణమే బహిరంగ క్షమాపణ కోరాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 30 ప్రభాతవార్త:*



మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడం సరికాదని, తక్షణమే తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బే షర్తుగా బహిరంగ క్షమాపణ కోరాలని జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో స్థానిక జాగ్జీవన్ రామ్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మను దహనం చేసారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందా మహేందర్,కాదూరి అచ్చయ్య, కొప్పుల యాదిరెడ్డి, జిల్లా కార్యదర్శులు వైజయంతి, మేడి కోటేష్, జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు, జిల్లా నాయకులు సూర్వి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గాపతి లక్షీ ్మనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్, కొల్లోజు సతీష్, దయ్యాల కుమార్, కోటి రమేష్,రత్నపురం శ్రీశైలం, ఎదుగని సంతోష్, నాగు వినోద్,మాటూరి అనిల్, శ్రీనివాస రావు,సిద్దు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

బీబీనగర్, ఆగస్టు 30 ప్రభాతవార్త: విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డిప్యూటీ డిఎంహెచవో డాక్టర్ శిల్పిని, డిఐఓ డాక్టర్ రామకృష్ణ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ కళాశాలలో శనివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత ఆరోగ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మోనిక రెడ్డి, డాక్టర్ మన్మోహన్, డాక్టర్ సుష్మా జోష్న, సూపర్వైజర్ పద్మజ, శాంతకుమారి, ఆరోగ్యమ్మ, వసంత, ఆనంద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

*రామన్నపేట ఆగస్టు 30ప్రభాతవార్త:*

పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని స్థానిక ఎంపీడీవో రాములు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాల ఆవరణలో మండల స్థాయి టి.ఎల్.ఎమ్ మేళాను సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి స్థానిక మండల విద్యాధికారి గవ్వజ్యోతి లు ప్రారంభించారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశంలో ఏ ఎం ఓ జానీ ఆఫ్షన్ లతో కలిసి మాట్లాడుతూ కృత్యా ధార బోధనలతో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చక్కని బోధనను అందిస్తున్నారని, ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు కూడా తమ తమ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రయత్నించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ హిందూ కళాశాల ప్రిన్సిపల్ పనకంటి భాస్కరరావు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దొడ్డి స్వామి, శేఖర్ ,శేషాచారి ,రిసోర్స్ పర్సన్లు ఉయ్యాల బిక్షమయ్య, బి. రాములు ,పాల్వంచ హరి కిషన్, రహీం, కోటేశ్వరు, అనిల్ కుమార్, కృష్ణ ,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కేంద్రం సమీపంలోనే కార్యాలయాలు నిర్మించాలి

*అడ్డగూడూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

నూతనంగా ఏర్పడ్డ అడ్డగూడూరు మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు పట్టణ కేంద్రం సమీపంలోనే నిర్మించాలని బీఆర్ఎస్ మండల పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం తహశీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ మాట్లాడుతూ.. ఎంపీడీవో, ఎమ్మార్వో, పోలీస్ స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు ధర్మారం వెళ్లే దారిలో నిర్మిస్తే పట్టణ కేంద్రానికి సుమారుగా రెండు కిలోమీటర్ల మేరకు దూరం అవుతుందన్నారు. ధర్మారం రోడ్డు వైపునకు ప్రభుత్వ భవనాలు నిర్మించాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. . ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, పూలపెల్లి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్లు కుమార స్వామి, కడారి సైదులు, కమ్మంపాటి పరమేష్, బాలెంల అయోధ్య, ఎల్లంల వీరస్వామి, నాగులాపెల్లి దేవగిరి, గజ్జెల్లి రవి, జక్కుల యాదగిరి, బాలెంల బాబు మహాజన్, ఎలందర్, నాగయ్య, గూడెపు నరేష్, పోలేపాక అబ్బులు, వరిగడ్డి లోకేష్, మందుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో స్వాగత వేడుకలు

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 30 ప్రభాతవార్త

:శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు స్వాగత వేడుకలు పట్టణ కేంద్రంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, వైస్ చైర్మన్ బచ్చు, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రెడ్ క్రాస్ సెక్రటరీ ఉపేందర్ రావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే మా లక్ష్యం అని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మా కళాశాల ఎంతో కృషి చేస్తుందని అన్నారు. దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కలలను సాకారం చేయడమే మా లక్ష్యం అని ప్రతి విద్యార్థి స్నేహపూర్వక లక్షణాలు కలిగి ఉండాలని అన్నారు. దిడ్డి బాలాజీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని, రక్తదానం ప్రాణదానంతో సమానమని, వారి యొక్క జీవితాలను కాపాడిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, వైస్ చైర్మన్ బచ్చు రాజేశ్వర్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ జనరల్ సెక్రటరీ శ్రీ పరంబుదూర్ ఉపేందర్ రావు రావు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంబోజు మల్లేష్, కళాశాల అధ్యాపక బృందం డైరెక్టర్ కొండల్ రెడ్డి, సంతోష్, రఫీ, పసల బాలరాజు, శ్రీకాంత్, శైలేష్, మురళి, భవిత, దీపిక, అనుష, హారిక, మమత, శ్రీలత మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో స్వాగత వేడుకలు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి చైర్మన్ గడ్డం శ్రీనివాస్ భువనగిరి రూరల్ ఆగస్టు 30 ప్రభాతవార్త :శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు స్వాగత వేడుకలు పట్టణ కేంద్రంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో




శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, వైస్ చైర్మన్ బచ్చు, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, రెడ్ క్రాస్ సెక్రటరీ ఉపేందర్ రావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే మా లక్ష్యం అని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి మా కళాశాల ఎంతో కృషి చేస్తుందని అన్నారు. దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల కలలను సాకారం చేయడమే మా లక్ష్యం అని ప్రతి విద్యార్థి స్నేహపూర్వక లక్షణాలు కలిగి ఉండాలని అన్నారు. దిడ్డి బాలాజీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని, రక్తదానం ప్రాణదానంతో సమానమని, వారి యొక్క జీవితాలను కాపాడిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, వైస్ చైర్మన్ బచ్చు రాజేశ్వర్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ జనరల్ సెక్రటరీ శ్రీ పరంబుదూర్ ఉపేందర్ రావు రావు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంబోజు మల్లేష్, కళాశాల అధ్యాపక బృందం డైరెక్టర్ కొండల్ రెడ్డి, సంతోష్, రఫీ, పసల బాలరాజు, శ్రీకాంత్, శైలేష్, మురళి, భవిత, దీపిక, అనుష, హారిక, మమత, శ్రీలత మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బిజెపి ఆగ్రహం గుండాలలో దిష్టిబొమ్మ దహనం

గుండాల, ఆగస్టు 30ప్రభాతవార్త



రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఈ నేపథ్యంలో గుండాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, వెంపటి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జక్కిరెడ్డి మదన్మోహన్ రెడ్డి, నాయకులు బండి యాదగిరి, ఆవుల సాయి తేజ, గుండాల బూత్ అధ్యక్షుడు నల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధాని కుటుంబంపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నేతల సంస్కృతి ఎంత దిగజారిందో చూపిస్తుందని, ఇటువంటి వ్యాఖ్యలు అసహ్యకరమైనవని, రాహుల్ గాంధీ వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలిని డిమాండ్ చేశారు.

## సంప్రదాయబద్ధంగా నవరాత్రి ఉత్సవాలు

మోత్కూర్ ఆగస్టు 30 ప్రభాతవార్త



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్ర పరిధిలోని కొండాపురం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. సాంప్రదాయం ఉట్టిపడేలా ప్రతిష్టించిన ఆవరణలో మహిళలు కోలాటాలతో పురుషులు చిరుతభజన్లు, సాంప్రదాయబద్ధంగా భక్తి పాటలతో దేవుని నిత్యం కొలుస్తారు. గ్రామస్తులందరూ ఒకచోట కూడి దేవుని ఆదరించడంలో గ్రామస్తులు పోటీపడతారు. రోజు సాయంత్రం సతీసమేతంగా కుటుంబాలు నిత్య పూజలో పాల్గొని భగవంతునికి పులిహోర పాయసాలు మరియు తీర్థప్రసాదాలు ప్రసాదించి శాస్త్రోక్తంగా అయ్యగారి ఆశీస్సులతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులు కోలాటాలతో చిరుత భజనలతో రాత్రి 12 గంటల వరకు దేవుని ఆరాధిస్తారు. భక్తులకు ఆరాధ్య భక్తి పాటలు గ్రామానికి చెందిన మొలకల పెద్దవెంకటయ్య, నీల రాములు, సారగండ్ల జగన్నాథం, స్థానికులకు చిరుత భజనలు నేర్పిస్తుంటారు. గ్రామస్తులు ఈ కాలనీకి సంబంధించిన వారంతా ఎలాంటి మాంసాహారం తినకుండా నవరాత్రులు నిష్టగా నిర్వహిస్తారు. ఊరు చిన్నదైనా భగవంతునిపై భక్తులకు ఆరాధ్యం ఎక్కువ. మొలకల మధు అధ్యక్షతన గ్రామంలో యువకులు మొలకల రమేష్, మన్నె వెంకన్న ( శాంతి) నీల యాకయ్య,నీల వెంకటేశ్వర్లు, మొలకల వెంకటేశ్వర్లు, మన్నె నాగార్జున, మన్నె సత్యనారాయణ,మన్నె వెంకటేశ్వర్లు, మొలకల మహేష్, నీల కర్ణాకర్, మన్నె భాను ప్రకాష్, మన్నె చిన్న నాగార్జున, మొలకల అఖిలు, మొలకల అశోక్, మన్నె నవీను, తదితరులు కార్యక్రమానికి ముందుండి నడిపిస్తుంటారు. ఇలాంటి ఆడంబరాలకు పోకుండా సాంప్రదాయబద్ధంగా భక్తి పాటలతో ప్రాంగణమంతా నిత్యం వెలసిల్లుతుంది.

## వినాయక మండపంలో ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ప్రత్యేక పూజలు



గుండాల, ఆగస్టు 30 ప్రభాతవార్త

: మండల కేంద్రంలోని టెంపుల్ సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శ్రద్ధాభక్తులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఏసీపీ శ్రీనివాస్ నాయుడు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏసీపీ శ్రీనివాస్ నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై తేజం రెడ్డి, ఏఎస్ఐ కే. ప్రకాష్, నిర్వాణ కమిటీ సభ్యులు ఆవుల శ్రీను, బొల్లం శ్రీహరి, ఆవుల శివకుమార్, సుధగానిబాలకృష్ణ, సుధగాని యాదగిరి, కొండపర్తి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథుడి ఆశీస్సులు పొందారు.

## ఉపకరణాలతో బోధన సులభతరం

అడ్డగూడూరు, ఆగస్టు 30 ప్రభాత వార్త:

బోధనోపకరణాలతో బోధన సులభతరమవుతుందని ఎంఈవో నర్ర సబిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అన్ని గ్రామాల మండల పరిషత్ ఉపాధ్యాయులకు బోధన ఉపకరణాలను తయారుచేసి ప్రదర్శించారు. వినూత్న, సులభతరమైన పద్ధతిలో సృజనాత్మకతతో పిల్లలకు ఎలా బోధించాలి అనే అంశంపై ఉపకరణాల అవగాహన కల్పించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు, ఎస్సై వెంకట్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, రమేష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రాజగోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి రవీందర్, వెంకటేశ్వర్లు యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం రామ్ దయాకర్ రెడ్డి కి సన్మానం

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 30 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ దయాకర్ రెడ్డి దంపతులకు రిటైర్మెంట్ సందర్భంగా శనివారం స్థానిక పాఠశాలలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మజ్జిగ లక్ష్మణ్ ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మా నించారు.

## పిహెచ్ డి పట్టాను పొందిన వారికి సన్మానం:

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 30 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మజ్జిగ లక్ష్మణ్ ప్రభుత్వ పాలనా శాస్త్రం, జెట్ట రవీందర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో పిహెచ్ డి పట్టాను పొందిన సందర్భంగా శనివారం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు దొంతర బోయిన మురళి కృష్ణ, యాస మహేందర్ రెడ్డి, చిత్తర్ల అనిల్ గౌడ్, గుండె గాని కిరణ్ గౌడ్, బూడిది శేఖర్, మాద నరేష్, గడ్డం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం) ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 30 ప్రభాతవార్త:

ఆత్మకూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకుల నుంచి అధికారులు అభ్యంతరాలు స్వీకరించారు. శనివారం ఎంపీడీఓ జె రాములు నాయక్, ఎంపీఓ పద్మావతి మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల ముసాయిదాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్, సీపీఎం నుండి రచ్చ గోవర్ధన్, బిజెపి నుండి గజరాజు కాశీనాథ్, నాయకులు కోరె బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, ముద్దసాని సిద్దులు గౌడ్, బొబ్బల ఇంద్రారెడ్డి, దొంతరబోయిన భాస్కర్, మజ్జిగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలతో సమావేశం

అడ్డగూడూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రూపొందించిన సర్పంచ్, వార్డు సభ్యుల, పోలింగ్ స్టేషన్ల ఓటర్ జాబితా పై శనివారం ఎంపీడీవో అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ తుది ఓటర్ జాబితా రూపొందించుటకు సహకరించాలని కోరారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆయన సూచించారు.

## కిసాన్ సంఘ ఆధ్వర్యంలో జయంతి

*రాజాపేట ఆగస్టు 30 ప్రభాతవా*

భారతీయ కిసాన్ సంఘ్ రాజాపేట మండలంలో కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో భగవాన్ బలరాం జయంతి కార్యక్రమం శనివారం



నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి రైతులు ఎదుర్కొన్న సమస్యల గురించి చర్చించి ప్రజలను ప్రకృతి ( ఆర్గానిక్) వ్యవసాయం ప్రోత్స హించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించారు. రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ వారి సమస్యలను భారతీయ కిసాన్ సంఘ్ ఎప్పటికప్పుడు పరిష్కార చేయుటకు సైట్ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సంజీవరెడ్డి భారతీయ కిసాన్ సంగ్ రాజాపేట మండల అధ్యక్షులు బూరుగు భాస్కర్ రెడ్డి కిసాన్ సంగ్ మండల కార్యదర్శి సాధినేని రవీందర్ రాష్ట్ర కార్యదర్శి వంగేటి అంజిరెడ్డి జిల్లా కోశాధికారి కాకల్ల నవీన్ మెండు భవన్ రెడ్డి దాస్పల్లి శ్రీనివాస్ వెంకటేష్ పాల్గొన్నారు.

## గణనాధునికి సహస్ర మోదక నైవేద్య సమర్పణ

*రాజాపేట, ఆగస్టు 30 ప్రభాతవా*

రాజపేట మండలంలో నాల్గవ రోజు నవరాత్రి ఉత్స వాల గణనాధునికి ప్రత్యేక పూజలు జరిగాయి. సహస్ర మోదకాలతో నైవేద్యాన్ని సమర్పించారు.



ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా మార్త జగదీశ్వర్ జయశ్రీ బుడమ సత్యనారాయణ పద్మ బుడమ నిశాంత్ మానస పుణ్య దంపతులు పాల్గొన్నారు. ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## రేణికుంట వాగు సమీపంలో అక్రమ ఇసుక డంపు సీజ్, జెసిబి, ట్రాక్టర్ స్వాధీనం

*రాజాపేట ఆగస్టు 30 ప్రభాతవా*

రాజపేట మండలం రేణిగుంట గ్రామ సమీపంలోని వాగు నుండి అక్రమంగా ఇసుక తరలించి చేసిన డంపు రెవెన్యూ పోలీసు అధికారులు సీజ్ చేసి జెసిబి, ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్నారు. శనివారం వేకువ



జామున సుమారు మూడు గంటల సమయంలో నీరు ప్రవహిస్తున్న వాగు నుండి జెసిబి ద్వారా ఇసుకను డప్పు చేసి ట్రాక్టర్లలో తరలించే ప్రయత్నం చేస్తున్న విషయాన్ని ప్రక్క సమాచారంతో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. తహసిల్దార్ ఇందిరాకర్ అనిత ఆర్ఐ రమేష్ ఇతర రెవెన్యూ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి ఇసుకను సీజ్ చేసి జెసిబి ట్రాక్టర్ను స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన వద్దు

*రాజాపేట, ఆగస్టు 30 ప్రభాతవా*

దశలవారీగా రైతులందరికీ అవసరమైన యూరియా తప్పక పంపిణీ చేయడం జరుగుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయాధికారిని పద్మజ అన్నారు. రెండు రోజులకోసారి రాజపేటకు యూరియా బస్తాలు వస్తాయని, రైతులు ఒకటి లేక రెండు బస్తాలు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తీసుకోవాలన్నారు. అవసరమైతే రైతులు మరో మారు వచ్చి యూరియా బస్తాలు తీసుకెళ్లాలని ఏవో కోరారు

## కేబినెట్ నిర్ణయం చారిత్రాత్మకం:..

### బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

*రాజాపేట, ఆగస్టు 30 ప్రభాతవా*

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ 42 శాతం రిజర్వేషన్లతో



స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని శనివారం రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రత్యేక జీవోతో అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల కు సహకరించని పార్టీలు బిసిల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. న్యాయపరమైన అవరోధాలను ఎదుర్కోవడానికి ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా సవరణల పై అఖిలపక్ష సమావేశం

*మోటకొండూర్ ఆగస్టు 30 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల



ఎన్నికల నిర్వహణపై ముసాయిదా ఓటర్ లిస్టులలో చేర్పులు మార్పుల పై అన్ని పార్టీల నాయకులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇందిర అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎం పి ఓ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ యశోద, వివిధ పార్టీల నాయకులు, గ్రామపంచా యతీ కార్యదర్శులు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ బలరాం జయంతి వేడుకలు

*తుర్కపల్లి, ఆగస్టు 30 ప్రభాతవా*

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో భారతీయ కిసాన్ సాంగ్ గ్రామ శాఖ అధ్యక్షుడు గొప్ప రాంరెడ్డి ఆధ్వర్యంలో భగవాన్ బలరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతుల హక్కుల కోసం రైతుల సమస్యలపై పోరాడిన వ్యక్తి రైతులు అందరూ ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు. గ్రామంలో ఇనుప స్తంభాలు ఏవైనా ఉంటే వాటిని వెంటనే తొలగించి సిమెంట్ స్తంభాలు వేయాలని, లూజ్ వైర్లు ఉంటే వెంటనే వాటిని సరిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాధినేని రవీందర్ ,జిల్లా కోశాధికారి వంగేటి అంజిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ధ్యాన బోయిన వెంకటేష్, పాపిరెడ్డి ,రైతులు బాలయ్య ఎరుకల స్వామి గౌడ్ రమేష్ నరసింహులు, నాగరాజు యాదవ్, సత్తయ్య, బాలయ్య, బాల నరసయ్య, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు



## రాఘవాపురంలో పౌర హక్కుల దినోత్సవం..

*ఆలేరు ఆగస్టు 30 ప్రభాతవా*

ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలో శనివారం రోజు పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకోవడంతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని సూచించారు.గ్రామ ప్రజలకు సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. పౌర హక్కులు ప్రతి ఒక్కరికి రక్షణ కవచంలా ఉంటాయని, వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో డూప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, ఆర్ ఐ పూర్ణ చందర్,మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్ గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## తప్పులను సవరించాలని వినతి

*నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

ఓటర్ లిస్టు తప్పుల తడకగా ఉందని, తప్పులను సవరించిన తర్వాతనే



స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల పార్టీ ఆధ్వర్య లో పార్టీ కార్యకర్తలతో కలిసి ఎంపీడీవో మల్సూర్ నాయక్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్టులో అన్ని తప్పులు ఉన్నట్లు , భార్యాభర్తల ఓట్లు వేరు వేరు వార్డుల్లో ఉన్నాయని వెంటనే సవరించాలని అన్నారు. వార్డుల ప్రకారం గతంలో ఉన్న ఓటర్ లిస్టు మేరకు లేవని, ఒక వార్డులో ఉండవలసిన ఓట్లు వేరే వార్డులోకి మారాయని అన్నారు. వార్డుల వారిగా కాకుండా ఒక వార్డు సంబందించిన ఓట్లు వేర్వేరు వార్డులలో ఉన్నాయని ఆ తప్పులన్నింటినీ సవరించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుల దేవరంగుల వీరన్న, జహీర్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి

*నడిగూడెం, ఆగస్టు 30 , ప్రభాతవార్త:*

నాటిన ప్రతి మొక్కను సంరక్షి ంచినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని జిల్లా డిఆర్డిఏ పిడి అప్పారావు అన్నారు.శనివారం మండలంలోని కేశవాపురంలో నిమ్మ మొక్కలు,వేణు గోపాలపురంలో చెరువు కట్టపై ఈత మొక్కలు, బృందావనపురంలో రహదారిపై నాటిన మొక్కల ప్లాంటేషన్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంచే బాధ్యతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. మొక్కలకు చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి దెబ్బ తినకుండా చూడాలన్నారు. వన మహోత్స వంలో నాటిన మొక్కల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రవి నాయక్, ఈసీ శ్రీనివాస్, టిఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

*తుర్కపల్లి, ఆగస్టు 30 ప్రభాత వా*

తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాహుల్



గాంధీ నిర్వహించిన బహిరంగ సభలో ఆర్జెడి నాయకులు మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసినట్టు తెలిపారు. ఆయన వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీ నారా యణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్ నాయక్ ,ఉపాధ్యక్షుడు బానోతు శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బినారం కనకయ్య, గోర్ల రామచంద్రం, పెండెం నరసింహులు, గుండెబోయిన మల్లేశం, ఆకుల భాస్కర్, ఆకుల శ్రీను, కందుకూరి వేణు, నాగరాజు, ప్రసాద్, భాను ప్రసాద్ ,బోగీకర్ శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షునికి సన్మానం

*తుర్కపల్లి, ఆగస్టు 30 ప్రభాతవా*

త్తుర్కపల్లి మండలం బిల్య నాయక్ తండాకు చెందిన మాలోతు రమేష్ నాయక్ ను లంబడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా ఏకగ్రీ



వంగా ఎన్నిక అయినందున మండల గిరిజన నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి లంబడి హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు మండల గిరిజన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. గిరిజన సమస్యల పోరాటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రుణావత్ లచ్చు నాయక్, గుగులోతు భాస్కర్ నాయక్, మాలోతు సుధాకర్ నాయక్, గుగులోతు నరేందర్ నాయక్, గుగులోతు బన్సీ నాయక్, శ్రీను నాయక్, ఇస్మాయిల్ నాయక్ పాల్గొన్నారు

## మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

*తుర్కపల్లి, ఆగస్టు 30 ప్రభాతవా*

తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. సర్పంచ్, వార్డు సభ్యుల పోలింగ్ స్టేషన్లో, ఓటర్ జాబితా పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, ఎరుకల వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు పరమేష్ యాదవ్, గిద్దె కరుణాకర్, బిజెపి పార్టీ ప్రతినిధులు మేకల శ్రీనివాస్ యాదవ్ ,కనకయ్య, సిపిఎం పార్టీ ప్రతినిధి పోతరాజు జహంగీర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ,పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*తుర్కపల్లి, ఆగస్టు 30 ప్రభాతవా*

త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బెజ్జనమైన కిష్టయ్య



అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జనమైన నరసింహులు, ఆంజనేయులు, తూము ముత్యాలు, రాజు పాల్గొన్నారు

## స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

*తుర్కపల్లి ,ఆగస్టు 30 ప్రభాతవా*

విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పు సాయికిరణ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థ పూర్తిగా నాశ నం అయిందని అన్నారు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభు త్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. స్కాలర్షిప్లు అందని కారణంగా కళా శాల యజమాన్యాలు విద్యార్థులకు టీసీలు, మెమోలు ఇవ్వడం లేదని అన్నా రు. దీంతో పై చదువులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయని అన్నారు.



రాష్ట్ర ంలో ప్రభుత్వం మారుతున్న విద్యావ్యవస్థ తీరు మాత్రం మారడం లేదని అన్నారు. పేద విద్యార్థులకు విద్య దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు

## రాజపేటలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి

*రాజాపేట ఆగస్టు 30 ప్రభాతవా*



రాజాపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బిజెపి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను బిజెపి పార్టీ నాయకులు దగ్ధం చేశారు.. ప్రధాని మోదీ తల్లి పై అన్జిత వ్యాఖ్యలు చేశారంటూ వారు ఈ సందర్భంగా నినాదాలు చేసి మాట్లాడారు

## మృతి చెందిన రైతు కుటుంబానికి మంత్రాల సుమన్ సాయం

రాజాపేట ఆగస్టు 30 ప్రభాతవా పాలకేంద్రం రాజపేట మండలం బేగంపేట హెరిటేజ్ పాలకేంద్రం ఆధ్వర్యంలో చైర్మన్ మంత్రాల సుమన్ శనివారం గుర్రై మృతి చెందిన రైతు జామ చెట్టు భాస్కర్ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం , గౌడెల్లి రాజేష్ కుమార్, గౌర సతయ్య, పోతరమైన ఐలయ్య, గడ్డమిడి మహేష్, తులిసే భాస్కర్, తదితరులు పాల్గొన్నారు



## భవిత కేంద్రం పక్కా భవనానికి శంకుస్థాపన...

*రాజాపేట, ఆగస్టు 30 ప్రభాతవా*

రాజాపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎంఆర్సి



భవనము పక్కన 9 లక్షల వ్యయం తో నిర్మించ తలపెట్టిన భవిత కేంద్రం పక్కా భవనం నిర్మాణానికి శనివారం మండల విద్యాధికారి చందా రమేష్ శంకుస్థాపన చేశారు. భవిత కేంద్రం భవనం, దివ్యాంగ పిల్లల టాయిలెట్ నిర్మాణానికి సమగ్ర శిక్షా ద్వార 9 లక్షల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పూర్ ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్, రాజాపేట ప్రధానోపాధ్యాయులు టి. రాజు, ఇంజనీర్ సహదేవ్, నేమిల మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రత్యేక సమావేశం

*రాజాపేట ఆగస్టు 30 ప్రభాతవా*

ర్తాజపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎన్నికల సంఘం



ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల నాయకులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో కే నాగవేణి గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్ట్ పై సంబంధిత ఎన్నికల ఏర్పాట్లపై పార్టీ నేతలతో చర్చించినట్లు తెలిపారు. సమావేశంలో మహేందర్ గౌడ్,ఎస్ తిరుమలేష్, ఎం రమేష్ పాల్గొన్నారు.

## వచ్చిన నిధులతో వైద్య విద్య ప్రసాద వితరణకు వినియోగం......

*యాదగిరిగుట్ట, ఆగస్టు 30 ప్రభాతవా*

తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగానే యాదగిరిగుట్ట శ్రీ లక్షీ నరసింహస్వామి వారి దేవస్థానం లో శ్రీ గరుడ ట్రస్టు ఏర్పాటు చేయబడిందని ఆలయ ఈవో వెంకటరావు తెలిపారు. శనివారం అందుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. గరుడ ట్రస్టు ద్వారా వచ్చిన డబ్బును విద్యా వైద్యం ప్రసాద వితరణకు వెచ్చించనున్నట్లు చెప్పారు. శ్రీ గరుడ ట్రస్ట్ విధివిధానాలు వివరించారు. 50వేల రూపాయలు చెల్లించిన వారు సంవత్సరంలో రెండుసార్లు ఆరుగురు చొప్పున బ్రేక్ దర్శనం ఆరుగురు చొప్పున ప్రత్యేక దర్శనం జీవితకాలం ఏర్పాటు ఉంటుందని, వారికి మొదటిసారిగా అభిషేక లడ్డు ప్రసాదం శేష వస్త్రం అందించబడుతుందన్నారు. లక్ష రూపాయలు విరాళం చెల్లించిన వారికి సంవత్సరంలో నాలుగు సార్లు బ్రేక్ దర్శనం ఆరుగురు చొప్పున నాలుగు సార్లు ప్రత్యేక దర్శనం ఆరుగురు చొప్పున జీవితకాలం ఉంటుందని, మొదటిసారిగా వారికి అభిషేక లడ్డు ప్రసాదంతో పాటు స్వామివారి శేష వస్త్రాన్ని అందించనున్నట్లు వివరించారు. 2 లక్షలు చెల్లించిన భక్తులకు సంవత్సరంలో 8సార్లు ఆరుగురు చొప్పున బ్రేక్ దర్శనం సంవత్సరంలో 8సార్లు ఆరుగురు చొప్పున ప్రత్యేక దర్శనం కల్పించబడుతుందని కొండకింద వసతి గది ఇవ్వనున్నట్లు, అభిషేక లడ్డు ప్రసాదం స్వామివారి శేష వస్త్రంతో సత్కరించనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

*మిర్యాలగూడ. ఆగస్టు 30 ప్రభాతవార్త.*

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనసభ్యులతో కలిసి శనివారం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ అభివృద్ధితోపాటు వాణిజ్య, వ్యాపార, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ నియోజకవర్గం గత పాలకుల ముందు చూపులేని కారణంగా ఆశించిన అభివృద్ధి సాధించలేదన్నారు. శ్రామికులు



కార్మికులు గిరిజనులు అధికంగా ఉన్న నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

## యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ గా ఎంపిక

*మాడుగులపల్లి, ఆగస్టు 30ప్రభాతవార్త*



ఇండియన్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ గా పాములపాడు గ్రామానికి చెందిన కునుకుంట్ల సైదులు యాదవ్ ఎంపిక, నేషనల్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలో మండలం నుంచి నన్ను ఎంపికచేసినందుకు, సహకరించిన స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి కి, డిసీసీ, ఎంఎల్సీ కేతావత్ శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి కి, మండల యూత్ ప్రెసిడెంట్ చింత కాయల సురేష్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వేములపల్లి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్వేములపల్లి,ఆగస్టు 30ప్రభాత వార్తానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదర్శాల మేరకు వేములపల్లి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సజావుగా జరుపుకోవాలని ఆయన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సూచించడం జరిగింది. పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు పరిధిలో ఉండేలా, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సమతుల్యంగా ఉండేలా అన్నారు. అంతేకాకుండా కుటుంబ సభ్యుల ఓట్లు అందరివి ఒకే వార్డు పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులకు ఆన్ ద జాబ్ ట్రైనింగ్ కార్యక్రమం

*ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ ఆగస్టు 30:*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)కామర్స్ మరియు వ్యాపార నిర్వహణ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శని వారం నాడు ఆన్ ద జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమోళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్రిస్ప్ కంపెనీ ప్రాజెక్ట్ లీడర్ ఏ. నగేష్ మరియు మానిటరింగ్ మేనేజర్ భాస్కర్ తివారి పాల్గొన్నారు. ముఖ్యంగా వీరు ఓజేటీ మరియు కరికులం కు సంబంధించిన అంశాలలో వచ్చే మార్పులకు అనుగుణంగా పరిశ్రమలో జరుగుతున్న పరిణామాలను విపులంగా విశదీకరించారు కళాశాల ప్రిన్సిపల్ బి చంద్రమోళి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా కష్టపడి ఓజేటి కార్యక్రమాలు అన్నిటిని సద్విని యోగ పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ సారంగపాణి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో కార్పోరేట్ రంగంలో స్థిరపడాలని ఆకాంక్షి ్చారు. బీబీఏ కోఆర్డినేటర్ డాక్టర్ వి సుమలత , డాక్టర్ రాజి రెడ్డి, శ్రీమతి సమత ,డాక్టర్ పి సురేష్ , వివిధ విభాగాల అధిపతులు,భోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధ్యాపక కళాశాలలో నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన సదస్సు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 30*

:స్థానిక ప్రభుత్వ అధ్యాపక (బి ఎడ్) కళాశాల హన్మకొండలో, 40వ జాతీయ నేత్రదాన పక్షోత్స వాలను పురస్కరించు కుని, సదాశయ ఫౌండేషన్ వారిచే నేత్ర, అవయవ, శరీరదానాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ్మ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ,మనకు ఉపయోగపడే అవయవాలు మట్టిలో వృధా పోనీయకుండా చైతన్యవంతులైన తెలంగాణ రాష్ట్ర అవయవ దాతల కుటుంబాలు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల దాతలకంటే ఎక్కువ సంఖ్యలో అవయవాలు దానం చేయడం మూలంగా, అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రం ప్రధమ స్థానం సాధించడం మనందరికి గర్వకారణమని తెలిపారు.ఇదే స్ఫూర్తితో కాబోయే అధ్యాపకు లయిన మీరంతా కృషి చేసి అవయవ దానంలో వచ్చే సంవత్సరం కూడా రాష్ట్రం ప్రధమ స్థానం సాధించడానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు

## సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రదర్శన

ఎంపీడీవో శేషగిరి శర్మ



*మిర్యాలగూడ. ఆగస్టు 30 ప్రభాతవార్త*

త్వరలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2న మిర్యాలగూడ మండల పరిధిలోని గ్రామాల వారీగా తుది ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్నట్లు ఎంపిడివో శేషగిరి శర్మ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరిశర్మ మాట్లాడుతూ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో ని 394 వార్డులకు 55180 మంది ఓటర్ల జాబితాతో కూడిన ఫోటో ఓటర్ జాబితా ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల ఓటర్ జాబితా ప్రాతిపదికన ఒక ఇంట్లో ని ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో వచ్చేలా జాబితా తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఓటు జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబందించిన అభ్యంతరాలు గుర్తిస్తే రాతపూర్వకమైన ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. వాటిని క్షేత్ర స్థాయిలో పునర్విచారణ జరిపి, సెప్టెంబర్ 2న తుది జాబితా ప్రకటించనున్నట్లు ఎంపిడివో పేర్కొన్నారు. జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కార్యాలయ సూపరింటెంట్ పి కరుణాకర్ రావు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కాకునూరి బసవయ్య గౌడ్. మట్టపల్లి సైదులు యాదవ్, గుండు నరేందర్ గౌడ్, అమరావతి సైదులు, జిందా, లింగయ్య, ఆంజనేయులు, జంగిలి రవికుమార్ యాదవ్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు వాగులో గల్లంతైన యువకుడు లభ్యం

*అనంతగిరి ప్రభాత వార్త*

: మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన కిన్నెర ఉపేందర్ పాలేరు వాగులో పడి గల్లంతైన విషయం తెలిసిందే రెండు రోజుల ఎరుకులాట కొనసాగగా ఎట్టకేలకు ఆచూకీ దొరికింది.వరద ఉధృతి తగ్గుతూ ఉండడంతో వాగులో దూకిన కొద్ది దూరంలోనే మృతదేహం పైకి తేలింది.తుంగలో మృతదేహం ఇరుక్కుపోయిందని అందుకే రెండు రోజుల సమయం పట్టిందని స్థానికులు చెబుతున్నారు.ఉపేందర్ ఆచూకీ కోసం అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రెస్క్యూ టీం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టింది.గత రాత్రి వరకు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో శనివారం కూడా చర్యలు కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలోనే గొండ్రియాల గ్రామ శివారులోని మృతదేహం దొరకడంతో పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. ఉపేందర్ మృతదేహం చూసి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడలోనీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.పాలేరు వాగులో గల్లంతైన యువకుడు ఆచూకీ కోసం రెండు రోజుల పాటు ఎస్సై నవీన్ కుమార్ చేసిన ధైర్య సాహసాలను,ఎప్పటికప్పుడు అధికారులను,ప్రజలను అప్రమత్తం చేస్తూ యువకుడి ఆచూకీ కోసం రెస్క్యూ టీం తో పాటు వాగులో గంటల తరబడి శ్రమించిన తీరును పలువురు అభినందించారు.విదుల పట్ల నిబద్ధత కలిగిన ఆఫీసర్ మండలంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నట్లు పలువు కొనియాడారు.

## పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలి

*మాడుగులపల్లి, ఆగస్టు 30ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు చేపట్టిన షెడ్యూల్లో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల సవరణ తదితరము లపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపీడీవో సంగీత మాట్లాడుతూ గ్రామపంచాయతీ 2 వ సాధారణ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 28 గ్రామపంచాయతీలలోని 238 వార్డులకు ముద్రించిన ఫోటో ఓటర్ జాబితా ప్రదర్శించారని, వాటితోపాటు పోలింగ్ కేంద్రాల సవరణపై అభ్యంతరాలుంటె వ్రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఒకే కుటుంబం ఒకే వార్డులో ఉండే విధంగా సాధారణ ఎన్నికల ఓటర్ జాబితా ప్రాతిపదికన వార్డుల వారిగా రూపొందించిన ఓటర్ల జాబితాను బూత్ స్థాయి అధికారుల సహకారంతో స్థానిక పంచాయతీ కార్యదర్శులు జాబితాలు ప్రదర్శించారన్నారు. అదేవిధంగా స్థానిక( ఎంపీటీసీ ) ఎన్నికల నిర్వహణ కొరకు గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో పాటు మండలంలోని ఇతర ప్రాంతాల్లో నిర్దిష్టమైన సమాచారంతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రాతపూర్వకమైన ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. మండల చిరుమర్తి, కల్వల పాలెం, గజలా పురం గ్రామాలలో కొన్ని వార్డుల జాబితాలో తప్పులు ఉన్నాయని, కొన్ని గ్రామాలలో గ్రామానికి సంబంధం లేని దొంగ ఓట్లను,ఓటర్ల జాభితాలో చేర్చారని ,వాటిని సవరించాలంటూ, గ్రామపంచాయతీలో ఆవాసాల వారీగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సమావేశంలో ఎంపిడిఓ దృష్టికి తీసుకు పోయినట్లు తెలిపారు. కార్యక్రమం లో రాజకీయ పార్టీల నాయకులు, బొమ్మకంటి నర్సింహా, పాలుట్ల బాబయ్య, పుల్లెం ల నర్సింహా, పోకల రాజు, ఏపూరి సత్యనారాయణ, నాంపల్లి శ్రీశైలం, చింత కాయల సతీష్, వెంకటా చారి, నాగచారి, చిట్యాల యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్లు

*నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

మండలంలోని కరివిరా ల మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సాయిశ్వరి తెలిపారు. సెప్టెంబర్ 1న పాఠశాలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్ కు విద్యార్థులు తమ సర్టిఫికెట్లను తీసుకొని హాజరు కావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రూ. 10 వేలు ఆర్థిక సహాయం

*నడిగూడెం, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసయ్య ఇటీవల కరెంట్ షాక్ తో మృతి చెందడంతో గ్రామ మాజీ సర్పంచ్ రామిని విజయవర్ధన్ రెడ్డి 10000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. పిల్లల చదువులకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. గ్రామానికి ఆయన చేసిన సేవలు ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నందిగామ రామారావు, కాంపాటి ఉపేందర్, దాట్ల నాగేశ్వరరావు, కలకొండ వీరయ్య, గజ గంటి శ్యాం కుమార్, కాంపాటి ప్రతాప్, దున్న మీనయ్య,మోలుగురి సైదులు, మొలుగూరి కోటయ్య ఆదిమల్ల తిరపయ్య, మొలుగూరి సైదులు మొలుగూరి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*ఆగస్టు 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:31 08 2025 ఆదివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్నే, ఖిలా వరంగల్, హనుమకొండ, హస న్పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనుమకొండ, కాజీపేట ఎ గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నల్గొండ జిల్లాలో బత్తాయి పంటను కాపాడేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తాము

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త ఆగస్టు 30** కమిషన్ రెండు రోజుల నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో బత్తాయి రైతులు ,ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్ర వేత్తలతో బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ,సూచనలు, సలహాలపై ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కమిషన్ పర్యటనలో భాగంగా నల్గొండ జిల్లాలో నిడమనూరు మండలంలోని కొన్ని గ్రామాలలో బత్తాయి తోటలను పరిశీలించడమే కాకుండా, రైతులతో మాట్లాడడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న బత్తాయి మార్కెట్ ను సందర్శించి రైతులు, సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకొన్నట్లు చెప్పారు. బత్తాయి రైతుల సమస్యలను , అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్రమైన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. భవిష్యత్తులో బత్తాయి పంటను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ముఖ్యంగా మార్కెట్లో మధ్య దళారీలు వ్యవస్థ, సౌకర్యాలు లేకపోవడం ,నిర్వహణ లోపం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. బత్తాయి మార్కెట్లో అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖపై ఉందని ,రైతులు మార్కెట్ కు పంటను తీసుకొచ్చే విధంగా చూడాల్సిన అవసరం ఉందని ,పక్కనే ప్రైవేట్ మార్కెట్ నిర్వహించడం జరుగుతున్నదని, ప్రయివేట్ మార్కెట్ ను ప్రభుత్వ మార్కెట్ తో అనుసంధానం చేయాలని, నల్గొండలో బత్తాయి మార్కెట్ రైతులకు దగ్గరగా ఉండడమే కాకుండా, నమ్మకంగా ఉంటుందని ,ఈ మార్కెట్ ను ఇలాగే కొనసాగించాలని అన్నారు. హైదరాబాదు లాంటి దూర ప్రాంతానికి బత్తాయిని తీసుకువెళ్లడం రవాణా ఖర్చులతో పాటు, రైతులకు ఇబ్బంది కరంగా ఉంటుందని అన్నారు. సాంప్రదాయ పంటగా ఉన్న బత్తాయి పంటను నిరక్ష్యం చేస్తే రాబోయే కాలంలో నల్గొండ జిల్లాలో బత్తాయి పంట కనబడకుండా పోతుందని, అందువల్ల రైతులు సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతు ఉత్పత్తి సంఘాలుగా ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని



చెప్పారు.జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏ రకంగా బత్తాయి మార్కెట్ ను కాపాడవచ్చో ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని , బత్తాయి పండించే క్షేత్రాలకు వెళ్లి పరిశీలించి ఒక నివేదిక సమర్పించాలని సూచించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని ప్రభుత్వం వీరికి సహకరించి ధ్రువీకరణ వ్యవస్థ ఏర్పాటు చేస్తే అటు వినియోగదారునికి, ఇటు రైతులకు బాగుంటుందని సూచించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఆదేశాల మేరకు బత్తాయి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఒక నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని, బత్తాయి రైతులకు లాభం చేకూర్చే విధంగా శాస్త్రీయమైన పద్ధతిలో ఒక ప్రణాళికను రూపొందిస్తామని, బత్తాయి రైతుల సూచన మేరకు బత్తాయిని పాఠశాలలు, హాస్టల్స్ కు పంపిణీ చేసే విషయమై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటలకు సంబంధించి ప్రత్యేకంగా క్లస్టర్ ఏర్పాటు చేయాలని, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లను నియమించాలని జిల్లా కలెక్టర్ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. భూవిధాల పరిష్కారంలో భాగంగా సాదా బైనామాల సమస్యలపై స్థానిక సమస్యలపై పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. కొండమల్లేపల్లి లో ఉన్న ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కమిషన్ సభ్యులు భూమి సునీల్ మాట్లాడుతూ బత్తాయి రైతులను కాపాడేందుకు రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు, ఆర్థిక చేయూతను అందిస్ బాగుంటుందని అన్నారు మరో సభ్యులు వెంకన్న యాదవ్ మాట్లాడుతూ బత్తాయి నర్సరీలను ప్రభుత్వ ఆధ్వర్యంలో బలోపేతం



చేయాలని, కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన క్షేత్రంలో సిబ్బందిని పెంచి పటిష్ఠం చేయాలని, చీడపీడలపై నిష్ణాతులను పిలిపించి అధ్యయనం చేయించాలని అన్నారు.మరో సభ్యుడు కేవీయన్ రెడ్డి మాట్లాడుతూ మల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని పటిష్టం చేసే విధంగా ప్రభుత్వానికి సూచనలు చేస్తామని , బత్తాయి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు. డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ బత్తాయి మొక్కల లోపం వల్ల ఎక్కువ మంది రైతులు నష్టపోతున్నట్టు తాము గుర్తించామని, అలాగే చీడ పీడలు, వారి విపరీతంగా పెరిగిపోవడం వంటి కారణాలను గుర్తించామన్నారు. కొండమల్లేపల్లి లోని ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, రైతులు ఎదుర్కొంటున్న చీడపీడల సమస్యను దూరం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన బత్తాయి రైతులు ,రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు నంద్యాల నరసింహారెడ్డి, రాంరెడ్డి, కర్నాటి లింగారెడ్డి ,నూకల వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, అంజిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, జంగం రాజు ,సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ నల్గొండలో బత్తాయి మార్కెట్ ను కాపాడాలని,మధ్య దళారి వ్యవస్థను నిర్మూలించాలని,సిప్రెస్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ,బత్తాయి పంటను స్థానికంగానే అమ్మేలా చూడాలనే,ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు, ఆసుపత్రులకు బత్తాయిని ప్రభుత్వపరంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, బత్తాయి పండించే రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ సౌకర్యాలు కల్పించాలని, బత్తాయికి మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని ,ప్రభుత్వ ఆధ్వర్యంలో మంచి నర్సరీల ఏర్పాటుచేసి నాణ్యమైన మొక్కలు సరఫరా చేయాలని,





ఇప్పటి వరకు బత్తాయి పంటలు వేసిన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, బత్తాయి రైతులను ఉపాధి హామీకిఅనుసంధానం చేయాలని,బట్టయిలో రసాయన ఎరువులు వాడకుండా బయో మందులు వాడే విధంగా చేయాలని, ఉద్యాన శాఖ ద్వారా బత్తాయి పంటలు పండించే రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇచ్చే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, బత్తాయి పంటకు మద్దతు ధర కల్పించాలని, నల్గొండలో బత్తాయి ఫెస్టివల్ నిర్వహించాలని, ఇతర ప్రాంతాల మార్కెట్ లతో అనుసంధానం చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ జె డి బాబు మాట్లాడారు. అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్ ,రాష్ట్ర జిల్లా ఉద్యాన శాఖ ఉపసంచాలకులు సుభాషిని, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, వ్యవసాయ కమిషన్ ఓ ఎస్ డి గోపాల్ ,ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కు అందజేత

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 30 :*



గత సంవత్సరం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ గుండె పోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ మోహన్ సతీమణి స్వాతికి చేయూత ద్వారా రూ.2 లక్షల చెక్కును అందజేసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈకేవైసీ టిహెచ్ఆర్ నూరు శాతం పూర్తి చేయాలి

**శిధిలావస్థలో ఉన్న అంగన్వాడీ అద్దె భవనాలను వెంటనే మార్చాలి..**
**జిల్లా సంక్షేమ అధికారి కెవి కృష్ణవేణి**

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 30 :** అంగన్వాడి కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలు ఈకేవైసీ టిహెచ్ఆర్ లలో నూరు శాతం పూర్తి చేయాలని, దానికి అనుగుణంగానే వచ్చే నెల పౌష్టికార ఇండెంట్ వస్తుందని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.వి కృష్ణవేణి అన్నారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి అద్దె భవనాలను వెంటనే మార్చారని ఆదేశించారు. శనివారం నల్గొండ ప్రాజెక్ట్ పరిధిలోని చర్లపల్లి సెక్టార్ అంగన్వాడి టీచర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. భారత ప్రభుత్వం ఈకేవైసీ టిహెచ్ఆర్ ప్రకారంగానే నిధులు విడుదల చేస్తామని ప్రకటించిందని లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం ఈకేవైసీలు 96!! ఉందని దాన్ని రేపటిలోగా నూరు శాతం టిహెచ్ఆర్ లు 66శాతం మాత్రమే ఉందని దాన్ని రేపటిలోగా 90 శాతానికి పెంచితేనే వచ్చే నెలకు సంబంధించిన ఇండెంట్ వస్తుందని తెలిపారు. ఆన్లైన్ పూర్తి చేసిన వారికి మాత్రమే పౌష్టికాహారం అందించేందుకు వీలుంటుందని, పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి



చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున అద్దె భవనాలు ఏమైనా శిథిలావస్థలో ఉంటే వెంటనే వాటిని మార్చాలని, కరెంటు ఇతర ప్రమాదం కలిగే సెంటర్లు ఉంటే వాటిని యజమాలతో చెప్పి మరమ్మతులు చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో సిడిపిఓ తూముల నిర్మల, సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్లు కుర్షిదాబేగం, సుశీల, విజయ, రజిత, మంగ, సావిత్రమ్మ, పకృతాంబ, సునంద, పుష్పమ్మ, శంకరమ్మ, లావణ్య, లక్ష్మమ్మ, శిరిష, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమార్చన .. వినాయకునికి ప్రత్యేక పూజలు

**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 30 :**

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రామగిరి లోని చందమామ టవర్స్ లో నెలకొల్పిన గణేష్ మండపం ముందు శుక్రవారం రాత్రి ఘనంగా భక్తి శ్రద్ధలతో స్వామివారికి కీర్తనలతో వేదమంత్రాల నడుమ మహిళలు కుంకుమ పూజను



ఘనంగా నిర్వహించారు. అనంతరం గణనాథునికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు .గణనాథునికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి గణనాథుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అపార్ట్మెంట్ కు చెందిన మహిళలు పాల్గొన్నారు

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 30:** ప్రభుత్వ ఉద్యోగంలో ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీసు శాఖలో దాదాపు 37 సంవత్సరాల పాటు పని చేస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ యం.డి జాఫర్, హెడ్ కానిస్టేబుల్ ఎస్. బక్కయ్యలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు. మీ సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజం అని, పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలన్నారు. పదవి విరమణ పొందిన అనంతరం కూడా పోలీసు కుటుంబ సభ్యులేనని, ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. అనంతరం వారికి అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు

### - ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొనండి

డి.ఎస్.పి శివరామిరెడ్డి పిలుపు



**నల్గొండ టౌన్ ఆగస్టు 30, ప్రభాతవార్త:** సమాజంలో ప్రతి పౌరుడు శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం కొరకు ఆటలలో పాల్గొనాలని నల్గొండ డిఎస్పి శివరాంరెడ్డి పిలుపునిచ్చారు. నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన రన్నింగ్ పోటీల విజేతలకు ఆయన తన కార్యాలయంలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరామిరెడ్డి మాట్లాడుతూ:శారీరక శ్రమనే ఆరోగ్యానికి మూలం. ఆరోగ్యమే మహాభాగ్యం కావున ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి" అని అన్నారు. జిల్లా క్రీడలు !! యువజన శాఖ ద్వారా జరుగుతున్న పోటీలు అభినందనీయమని తెలిపారు. జిల్లా కేంద్రంలోని అవుట్‌డోర్, ఇండోర్ స్టేడియాలు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండటంతో అందరూ వాటిని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా క్రీడల అధికారి ఎం.డి. యాకూబ్ అలీ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు సిద్ధం చేస్తామని తెలిపారు. మొదటి బహుమతినాగరాజు మంగత నాయక్, రెండవ బహుమతి శ్రీను, మూడవ బహుమతి కృష్ణ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాలడుగు నాగార్జున, ప్రభాకర్ రెడ్డి, హనుమంతరావు, ప్రభాకర శర్మ, హరి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుల మండపాలలో ప్రత్యేక పూజలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 30** శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నార్కట్పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ కూడళ్లలో స్థాపించిన వినాయకుల మండపాలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాల వద్ద, చౌటబావి గ్రామంలో, ఎస్సీ కాలనీలో, మంద సుధాకర్ ఇంటి ముందు, హోలియ దాసరి బజార్లో ప్రతిష్టించిన వినాయకుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు నార్కట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మేడబోయిన రాంబాబు, ముక్కెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల ముసాయిదా పై అఖిలపక్ష సమావేశం

**చిట్యాల, ఆగస్టు 30, ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు, గ్రామపంచాయతీ వారీగా రూపొందించిన ఓటర్ల ముసాయిదా జాబితాపై చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సిపిఐ, సిపిఎం, బీఎస్పీ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మండల అభివృద్ధి అధికారి ఎస్.పీ. జయలక్ష్మీ ్మ ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ వివరాలను వివరించారు. అలాగే గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గణేష్ విగ్రహం వద్ద అన్నదానం

డిజె బాక్స్ లు అందజేసిన మాజీ సర్పంచి వద్దే సైదిరెడ్డి



**కట్టంగూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త,** మండలం పామనగుండ్లలోని అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామనగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి మాధవి లు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే సైదిరెడ్డి మాట్లాడుతూ దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల ప్రతాపరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చెరుకు నర్సింహ, మాజీ వార్డు సభ్యులు ఆచారి, సునీత, మహేష్, బండారు ఆనంద్, కనుకుల శంకర్ రెడ్డి, కారంపూడి సాయికుమార్, దేశపాక పరమేశ, బండారు మారయ్య, బండారు యాదయ్య, మంద సంజీవ, మంద శ్రీను, బండారు విజయ్ కుమార్, బండారు గణేష్, దొంతం సాయి కుమార్ రెడ్డి, దొంతం రవి కుమార్ రెడ్డి, బండారు చంద్రు, మంద సిద్దు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జై భీమ్ యూత్ సభ్యులకు సౌండ్ సిస్టం డీజే బాక్సులనుమాజీ సర్పంచి వడ్డె సైదిరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా కమిటీ వారు సైదిరెడ్డిని ఘనంగా సన్మానించారు.

## గణనాధులను దర్శించుకుని ప్రత్యేక పూజలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 30** మండలంలోని షేర్బాయి గూడెంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నెలకొల్పిన వివిధ వినాయక మండపాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులంతా ఐక్యతతో మెలగాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శేరుబాయిగూడెం మాజీ ఉపసర్పంచ్ బత్తుల జలంధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బతిరెడ్డి సంతోష్ రెడ్డి, బొల్లేదు నాగయ్య, బొల్లేద్దు రమేష్, మర్రి శంకర్, మర్రి నాగయ్య, అలుగుబెల్లి రవీందరరెడ్డి, చిక్కుల శివ, రేగట్టే సతీష్, నంద్యాల మధుసూదన్ రెడ్డి, మర్రి నరేష్, అలుగుబెల్లి కృష్ణారెడ్డి, అలుగుబెల్లి బుచ్చిరెడ్డి, దేవ అంజిరెడ్డి, కటికం అంజిరెడ్డి, దేవ వెంకటరెడ్డి, చెరకు యాదగిరి, చెరకు బోసు, చెరకు వెంకయ్య, పులిపెల్లి నర్సింహ రెడ్డి, మేడి శ్రీను, వీఆర్ఏ లింగస్వామి, మర్రి శివ బొల్లేద్దు శంకర్, బొల్లేద్దు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## వెలిమినేడులో ప్రజా సమస్యల అధ్యయన యాత్ర

**చిట్యాల రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్ర జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ సభ్యులు ఆరూరి శ్రీను, పంది నరేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో సమస్యలు అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు పక్కన నిర్మించిన డ్రైనేజీ వర్షం వస్తే నీటితో నిండిపోయి రోడ్డు మీద ప్రవహించడంతో పాటు, అండర్‌పాస్ వంతెనలో నీరు నిలిచి పోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కృష్ణా వాటర్ లీకేజీలు, సబ్ స్టేషన్ పక్కనున్న విద్యుత్ నియంత్రిక వద్ద రక్షణ లేకపోవడం ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. వీధి దీపాల సమస్య కూడా కొనసాగుతోందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 1న తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతి వెంకట రామయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, ఆడెపు రమేష్, డి.లింగస్వామి, అరూరి నరసింహ, ఆరూరి శంభయ్య, మామిడి రాములు, సుర్కంటి పాపరెడ్డి, యంపల్ల లచ్చిరెడ్డి, పి.లింగస్వామి, రాంరెడ్డి పాల్గొన్నారు.

## గణనాథుడి మండపం వద్ద అన్నదానానికి బియ్యం అందజేత

**చిట్యాల రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని ఒకటో వార్డులో ప్రతిష్ఠించిన గణనాథుడి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి బియ్యమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆఫౌండేషన్ చైర్మన్ మహమ్మద్ జహంగీర్ ఫాతిమా శనివారం నిర్వాహకులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ఫౌండేషన్ ఎల్లప్పుడూ తోడ్పాటు అంది స్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మహమ్మద్ జాహెద్, మహమ్మద్ ఆసీఫ్, నిర్వాహకులు పాకాల చంద్రయ్య, పాకాల నర్సింహ, కొత్త స్వామి, బొమ్మగోని వెంకన్న, లోడే రామకృష్ణ, మామిడి స్వామి, బొమ్మగోని హరికృష్ణ, మణికంఠ, కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో కుంకుమార్చనలు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 30**

పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో బీసీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం కాలనీ మహిళలు కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించే ఘనంగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ దంపతులు, తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు మేడబోయిన అలివేలు, మమత, ప్రసన్న, ఇట్టబోయిన నిరోషా, ముప్పిడి సంధ్య, నక్షత్ర, పోషణబోయిన వనజాత, పద్మ, మర్రి మనీషా, ముక్కముల పార్వతమ్మ, రాధా, శైలజ, గవ్వల పద్మ, రాగి పని జ్యోతి, పల్ల హేమలత, ఏశబోయిన శిరీష తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.